ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 327, పేజీలు : 10+4 వెల : 6.50

బిసి కులాలకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పెద్ది రెడ్డి 3లో

'అయోధ్య' వేడుకలకు వామపక్షాలు దూరం 5లో

# ఆటలతోనే అందరికి ఆరోగ్యం

అందుకే క్రీడలు, వ్యాయామాన్ని ప్రోత్సహిస్తున్నాం

'ఆడుదాం ఆంధ్ర' మెగా ఈవెంట్‌ను ప్రారంభించిన సిఎం జగన్

గుంటూరు జిల్లా నల్లపాడులో ఉత్సాహాభరితంగా సాగిన క్రీడలు

దశలవారీగా అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం: సిఎం


మంగళవారం క్రీడాజ్యోతిని ప్రదర్శిస్తున్న సిఎం జగన్, మంత్రి రోజ



**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం క్రీడలు, వ్యాయమాన్ని ప్రోత్సహిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. 'ఆడుదాం ఆంధ్రా' పేరిట దేశంలో అతి పెద్ద ఆటలు,క్రీడల పోటీ( మెగా టోర్నమెంట్)నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమం ద్వారా రెండు ప్రధాన ఉద్దేశాలను అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ప్రతి ఊర్లోను వ్యాయమం, క్రీడలు ప్రతి మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడల అవసరం ఎంతో ఉందన్నారు.క్రమం తప్పకుండా వ్యాయమం చేస్తే రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంటాయన్నారు.మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు. క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడాప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు ≫2


విజయవాడలో మంగళవారం ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం 2లో

ఆందోళన కొనసాగించాలని నిర్ణయం, సంక్రాంతి తరువాత మళ్లీ చర్చలు!, నేడు ఎమ్మెల్యే ఇళ్లు ముట్టడి



# పిసిసి చీఫ్‌గా షర్మిల?

జనవరి 1న ప్రకటించే అవకాశం

వైఎస్సార్‌టిపి విలీనంపై కూడా అదే రోజు ప్రకటన

నేడు సోనియా, రాహుల్, ఖర్గేతో రాష్ట్ర కాంగ్రెస్ నేతల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణలో పాగావేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఏపిపై దృష్టిసారించింది. అందులో భాగంగానే ఏపిలో పరిస్థితులపై దృష్టిసారించింది. తన ఉనికిని కాపాడుకోవడంతో పాటు సత్తాచాటాలని ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అంతేకాకుండా వచ్చే లోకసభ ఎన్నికల్లో సత్తాచాటడమే లక్ష్యంగా వ్యూహరచన చేస్తుంది. దక్షిణ భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మినహాయించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఉంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. కేరళ, తమిళనాడులో ఇండియా కూటమికి సంబంధించి పార్టీలు ఉన్నాయి. ఏపిలోనే పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. రాష్ట్ర విభజన ముందు హస్తం హవా కొనసాగగ, ప్రస్తుతం దారుణంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత మేరకు మార్పు తీసుకుని వచ్చేందుకు, వైఎస్ వారసురాలిగా షర్మిలకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు సంస్థాగతంగా మార్పు తీసుకుని రాగా, ఇటీవల ఇంచార్జ్‌లను మార్చారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇంచార్జ్‌గా మణికంఠాకూర్‌ను నియమించారు. తాజాగా షర్మిలను ఏపి అధ్యక్షురాలుగా నియమించి ఏపిలో అధికారం హస్తగతం చేసుకోవాలని చూస్తుంది. కాగా బుధవారం ఏపి కాంగ్రెస్ నేతలతో ఏఐసిసి సమావేశం నిర్వహించనుంది. సోనియాగాంధీ, ఏఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో పాటు రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్, ఏపికి సంబంధించి పిసిసి చీఫ్ రుద్రరాజు, కొత్త ఇంచార్జ్ మణికం ఠాకూర్‌తో పాటు పలువురు నేతలో సమావేశం కానున్నారు. వచ్చే ఎన్నికలపై చర్చించనున్నారు. అయితే ఏపిలో నేతలతో చర్చించి, ఆ తరువాత షర్మిల విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. వైఎస్ వారసురాలిగా షర్మిలను వాడుకోవాలని కాంగ్రెస్ భావిస్తుంది. అయితే షర్మిల మాత్రమే తెలంగాణవైపు మొగ్గ చూపుతుంది. అంతేకాకుండా వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీన ప్రకటన వెలువడనుంది. కొత్త సంవత్సరం రోజునే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంపై ఇప్పటికే షర్మిలతో చర్చించినట్లు తెలిసింది. విలీన, అధికారికంగా ప్రకటనలు వెలువడటమే మిగిలి ఉంది.

**షర్మిల ఏపి కాంగ్రెస్‌లోకి వస్తే స్వాగతిస్తాం: అధ్యక్షులు రుద్రరాజు**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించబోతున్నారన్న వార్త ఏపిలో హాల్‌చల్ సృష్టిస్తుంది. ఈ నేపథ్యంలో ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పందించారు. షర్మిల ఏపి కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు. పార్టీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము శిరసావహిస్తామన్నారు.

# టిటిడి ఉద్యోగులకు రేపు ఇళ్ల స్థలాలు

జార్ఖండ్ దేవఘర్‌లో వెంకన్న ఆలయం

ఫిబ్రవరిలో మఠాధిపతులు, పీఠాధిపతులతో సదస్సు

జీయంగార్ల మఠాలకు ఆర్థిక సహకారం పెంపుదల

కళ్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులకు రూ.20వేలు వేతనం


మంగళవారం అన్నమయ్య భవన్‌లో టిటిడి బోర్డు సభ్యుల సమావేశ దృశ్యం

**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలను, దర్శనభాగ్యాన్ని జార్ఖండ్ రాష్ట్ర ప్రజలకు చేరువచేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఆధ్యాత్మిక క్షేత్రం జార్ఖండ్‌రాష్ట్ర ప్రభుత్వం దేశఘర్‌లో ఆ ప్రభుత్వం కేటాయించిన వంద ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు టిటిడి ఆమోదించింది. మొదటిదఫాగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న 3,518మంది ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు 28వతేదీ గురువారం పంపిణీ చేయడానికి పాలకమండలి నిర్ణయించింది. శ్రీవారి దర్శనం కోసం సుదూరప్రాంతాలనుండి తిరుపతికి చేరుకునే యాత్రికులు బస్సులు, తమ వాహనాలను అలిపిరిలో పార్కుచేసి తిరుమలకు రావడానికి వీలుగా 7.31కోట్ల రూపాయలతో వంటషెడ్లు, మరుగుదొడ్ల బ్లాక్‌లు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, శాశ్వత క్యూలైన్ల ఏర్పాటుకు టెండర్లు ఖరారుచేయడానికి ఆమోదించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్ధవటం యానాదయ్య, ఆర్,వెంకటసుబ్బారెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాంలు పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించారు. ఈ నిర్ణయాలను ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మధ్యాహ్నం మీడియాప్రతినిధులకు వివరించారు. టిటిడిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. మొదటిదఫాగా 28వతేదీ 3,518మందికి పంపిణీ చేస్తున్నామన్నారు. రెండవదఫాగా 2024 జనవరి మొదటివారంలో 1,500మందికి ఇళ్ళస్థలాలు పంపిణీ చేయనున్నామన్నారు. మూడవదఫాలో తిరుపతి జిల్లా ఏర్పేడు పాగాలి వద్ద 350 ఎకరాల భూమికోసం కలెక్టర్‌ను కోరామన్నారు. సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా రానున్న ఫిబ్రవరిలో దివ్యక్షేత్రం తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతుల సదస్సు నిర్వహించ నున్నామన్నారు. వందల సంవత్సరాలుగా తిరుమలేశుని ఆలయంలో స్వామివారి అర్చక కైంకర్యాలను పర్యవేక్షిస్తున్న పెద్ద జీయర్‌మఠంకు 60లక్షలు రూపాయలు, చిన్నజీయర్ మఠంకు 40లక్షల రూపాయలు ఆర్థిక సహకారం పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. పోటు కార్మికుల కష్టాన్ని గుర్తించిన ధర్మకర్తల మండలి 10వేల రూపాయలు వేతనం పెంచాలని స్వామివారి వాహనాలను భుజాలపై మోస్తున్న వాహనమోతదారులు, ఉగ్రాణం కార్మికులను స్కిల్డ్‌కేటగిరిగా గుర్తించి తగిన వేతనం పెంచడానికి తీర్మానించారు. కల్యాణకట్టలో పనిచేస్తున్న పీస్‌రేట్‌క్షురకులకు 2023 మార్చి 13వతేదీ జిఒ 110 మేరకు నెలకు 20వేల రూపాయలు కనీస వేతనంగా చెల్లించేందుకు ఆమోదం తెలిపారు.

**పలు అభివృద్ధి పనులకు బోర్డు ఆమోదం**

తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఔటర్‌రింగురోడ్డులో గోగర్భ మ్‌డ్యామ్ కూడలివరకు శాశ్వతంగా క్యూలైన్లు నిర్మాణానికి 14.47కోట్లరూపాయలతో టెండరు ఖరారుకు టిటిడి బోర్డు ఆమోదించింది. తిరుపతిలో గోవిందరాజస్వామి రెండవ సత్రం స్థానంలో జిఎస్‌టిగాకుండా 209.65కోట్లతో అచ్యుతం వసతి సముదాయం, కోదండరామస్వామిసత్రం మూడవసత్రం స్థానంలోశ్రీపథం 209.65కోట్ల రూపాయలుతో వసతిసముదాయాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు.

# ఎన్నికల బదలీలపై ఇసి ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది.ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో పర్యటించి, స్థానిక అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ అధికారులతో,జిల్లా కలెక్టర్లు,ఇతర సంబంధిత ఉన్నతాధికారులతో కీలక చర్చలు జరిపింది. ఎన్నికల నిర్వహణ సన్నద్ధం కావాలని సూచించింది.ఇదే క్రమంలో అధికారుల బదిలీలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగానే మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది. సొంతజిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. పోలీసు అధికారులతో సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందిన సీఈసీ పేర్కొంది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ఆ దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయండి 2లో


మంగళవారం సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

# పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మె

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు,ఇంజినీరింగ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సిబ్బంది మంగళవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు.వారు విధులను బహిష్కరించి ఆయా పుర,నగరపాలక సంస్థల పరిధిలో జాతీయరహదారులపై బైఠాయింపులు, కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలుపును ఇచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా 50వేలమంది సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేసారు.మంగళగిరిలో బలవంతంగా చెత్తను తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండగా కార్మికులు అడుకున్నారు.ట్రాక్టర్‌లోని చెత్తనురోడ్డుపై పడేసి నిరసన తెలిపారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ తమకు ఉద్యోగ భద్రత, పనికి తగిన వేతనం ఇస్తామని ఆయనకు ఓట్లు వేసి గెలిపించినట్లు పారిశుద్ధ్య కార్మికసంఘం(సిఐటియు) నేతలు వ్యాఖ్యానించారు. సీఎం జగన్ తమకిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని వారు వ్యాఖ్యానించారు.పురపాలక,నగరపాలక సంస్థల్లో సమీప గ్రామాలను విలీనం చేసారు.అయితే అందుకు తగినట్లు కార్మికుల సంఖ్యను పెంచాలన్న తమ డిమాండ్‌ను ప్రభుత్వం ≫2

# అగ్రస్థాయిలో విశాఖ డెయిరీ

కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా ప్రశంస

ఆడారి తులసిరావుకు పద్మశ్రీ ఇవ్వాలని కేంద్ర మంత్రికి సూచించిన డిప్యూటీ సిఎం




**విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త:** డైరీరంగంలో విశాఖ డైరీకి మించిందిలేదని కేంద్ర సంవర్ధక పాడీ పరిశ్రమల , మత్స్య శాఖ కేంద్ర సహాయ మంత్రి పర్షోత్తమ్ రూపాల అభిప్రాయపడ్డారు. మంగళవారం విశాఖడైరీ కిమ్స్ హాస్పిటల్ నందు క్యాన్సర్ విభాగానికి ముఖ్యఅతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో డైరీ రంగం అభివృద్ధి చెందనప్పటికీ విశాఖ డైరీ మాత్రం రైతుల అభ్యున్నత కోసం వారి పిల్లల విద్యకోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. డైరీ రంగాన్ని ఆడారి తులసిరావు ఎంతో ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళారని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మనుషులకే కాకుండా పశువులకు కూడా మొబైల్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా 350 అంబులెన్స్‌లను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల రైతుల ఆరాధ్య దైవం ఆడారి తులసిరావు ని కొనియాడారు. ఆడారి తులసిరావు పద్మశ్రీ ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కోరారు. తండ్రి బాటలోనే ఆడారి ఆనంద్‌కుమార్ కూడా ప్రయాణం సాగిస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్‌సీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నత కోసం విశాఖ డైరీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వసలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి, ఎంపీ సత్యవతి, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ పిల్లరమాకుమారి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డైరీ ఎండీ ఎస్.వి.రమణ, కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు, డైరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విశాఖలో తొలి కోవిడ్ మరణం

మాస్క్‌లు విధిగా వాడాలంటున్న వైద్యశాఖ

**జ్ఞానాపురం , డిసెంబరు 26, ప్రభాతవార్త:** విశాఖలో తొలి కరోనా మరణం నమోదైంది. కెజిహెచ్ ఆసుపత్రిలో కోవిడ్‌కు చికిత్స తీసుకుంటూ మరణించిన సమాచారం నగరమంతా పాకడంతో భయందోళనలు ఏర్పడుతున్నాయి. రెండు రోజుల క్రితం కరోనా పాజిటివ్‌తో కెజిహెచ్ ఆసుపత్రిలో చేరిన మహిళా రోగి మృత్యువాత పడినట్టు వైద్యవర్గాలు వెల్లడించాయి. కోవిడ్ పాజిటివ్‌తో ఈ నెల 24వ తేదీన ఆసుపత్రిలో చేరినట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అయితే ఈ రోగికి అత్యుత్తమ చికిత్స అందించినప్పటికీ ఆశించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మంగళవారం తెల్లవారు జామున 3.09 గంటలకు రోగి ఆరోగ్యం క్షీణించడంతో రోగి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కెజిహెచ్‌లో మరో రెండు కేసులు చికిత్స తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఊపిరితిత్తుల ఆసుపత్రిలో మరో రోగి కోవిడ్‌తో చికిత్స తీసుకుంటున్నట్టు వైద్యులు పేర్కొన్నారు.కెజిహెచ్ ఆసుపత్రిలో నిత్యం అనేక మంది జ్వరాలు, గొంతు నొప్పి, జలుబు వ్యాదులతో వస్తున్నారని, అనుమానితులకు కోవిడ్-19 ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆర్ఎంఒ డాక్టర్ అరుణ తెలిపారు. రోగులు, వారి బందువులు కూడా ఆసుపత్రిలో మాస్క్‌లు ధరించి ఉండటం శ్రేయస్కరం అని డాక్టర్ అరుణ తెలిపారు. కోవిడ్ లక్షణాలతో భాదపడుతున్న వారుబయట మందులు వాడి రోగం ముదరకుండా వైద్యులను సంప్రదించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు.

## ఒడిశాలో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం 2లో



క్రీడాకారిణిలతో ముచ్చటిస్తున్న సిఎం జగన్

# ఆటలతోనే అందరికి ఆరోగ్యం

≫ చేసామని మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉం టుంది.ఉ్ౕ ఆడుదాం ఆంధ్రా " పేరిట ప్రభుత్వం ఒక మెగా స్పోర్ట్స్, గేమ్స్ ప్రోగామ్‌ను గ్రామ సచివాలయ స్ధాయి నుంచి నగర ప్రాంతాల వరకు దశలవారిగా తొలిసారిగా నిర్వహిస్తుంది.క్రికెట్,వాలీబాల్,కబడ్డీ,ఖోఖో, బాడ్మిం టన్ సింగిల్స్,డబుల్స్‌లను నిర్వహిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల స్ధాయిలో జరుగుతున్న ఈ క్రీడా సంబరాలు "ఆడుదాం,ఆంధ్రా-2023" గుంటూరు జిల్లా నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్‌లో సీఎం జగన్ లాంఛనంగా కంప్యూటర్ మీట నొక్కి ప్రారంభించారు.పోటీల ప్రారంభసూచనగా ఆయన గాలిలోకి బెలూన్లు ఎగరవేసారు.క్రీడాకారులతో ప్రమాణం చేయించారు.క్రీడా జ్యోతిని వెలిగించారు.క్రీడాకారులకు ఆయన క్రికెట్,బ్యాడ్మింటిన్, వాలీబాల్ బెసిక్ కిట్లును అందించారు.ఆయన క్రీడా సాంస్కృతిక శాఖా మంత్రి కలిసి, బాడ్మింటన్,క్రికెట్ ఆటలను ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపేం దుకు ప్రతి క్రీడాకారుడికి స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ప్రధానమైందన్నారు. ఇది ఎంతో అత్యంత అవసరమన్నారు.ఆ దిశలో క్రీడాకారులు చేసిన ప్రమాణానికి కట్టుబడి ఉండాలన్నారు.రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మన యువత జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు.మన దేశపు తదుపరి క్రీడా చాంఫియన్‌లుగా మన యువత మారాలన్నారు.ఇందుకు ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్,వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామ,మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్రస్ధాయిల్లో ఇవి ఉంటాయి,యోగా, టెన్ని కాయిట్,మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మా ్యచ్‌లు,175 నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్ధాయిలో 26 చోట్ల 312,చివరిగా రాష్ట్ర స్ధాయిలో 250,మొత్తంగా అన్ని స్ధాయిల్లో 2.99లక్షల మా ్యచ్‌లు నిర్వహించనుంది.ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.మనం రాష్ట్రంలో ఆరోగ ్యసురక్ష, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలుగా మనం వీటిని చేస్తున్నామన్నారు.మంచి ఆరోగ్యం ఉండాలంటే వా ్యయమం అవసరమన్నారు.ఇది పిల్లలనుంచి పెద్దలకు ఉండాలన్నారు.అందుకు ఆటలు సహకరిస్తాయన్నారు. మనం ఈ కార్యక్రమ ద్వారా గ్రామ స్ధాయిలో వ్యాయమం,క్రీడలను ప్రమోట్ చేయగలమన్నారు,కీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు,మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయ న్నారు.మన క్రీడాకారులు బాడ్మింటిన్,హాకీ, అర్చరీ,క్రికెట్,కబడ్డీ.చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ,అంతరా ్జతీయ స్ధాయిలో గుర్తింపును పొందారన్నారు.వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని,దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపు అన్నారు.ఈ క్రీడలకు సంబంధించి స్ఫూర్తిదా యకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందనా ్నరు.ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్స హిస్తామన్నారు.ఈ మెగా టోర ్నమెంటులో ప్రఖ్యాత క్రీడా సంస్ధలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.క్రికెట్‌కు సంబంధించి చెన్నయి సూపర్ కింగ్స్ ముందుకొచ్చింది.ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ పూర్ణ సహకారం అందిస్తోందన్నారు.నియోజకవర్గ స్ధాయి నుంచి మనం ఆడే ఆటను చూసేందుకు వీళ్ళంతా ప్రోపెషనల లెవల్‌లో పాల్గొంటున్నారన్నారు. అంతరా ్జతీయ స్ధాయిలో తీసుకుని పోయేందుకు తోడుగా ఉంటూ అడుగులు వేయిస్తారన్నారు. బ్యాడ్మింటన్‌కు సంబంధించి తనతో పాటు కిడంబి శ్రీకాంత్ ఉన్నాడన్నారు.పీవీ సింధుకుడా అందులో భాగం కావడానికి ముందుకు వచ్చిందన్నారు.వీళ్ళకు మన రాష్ట్రంలో ఒకరికి విశాఖలో ల్యాండ్,ఇంకొకరి తిరుపతిలో ఇచ్చామన్నారు.బ్యాడ్మింటన్ అకాడమీస్ కుడా అక్కడ వీళ్ళు స్ధాపించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందన్నారు. ఇదే రీతిలో అన్ని ఆటలకు భాగస్వాములు ముందుకు వచ్చారన్నారు.ఈ మెగా ఈవెంట్‌కు 34.19 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు.అదే విధంగా 88.66లక్షల మంది ఈ పిల్లలకు తోడుగా నిలబడేందుకు,ప్రేక్షకులుగా ఎంకరేజ్ చేసేందుకు ముందుకొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.మొత్తంగా 1.22 కోట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమంలో సీఎం జగన్ చాలా హుషారుగా పాల్గొన్నారు.ఆయన క్రికెట్ బ్యాటింగ్ చేసారు.క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజాకు ఆయన క్రికెట్ బ్యాటింగ్ విధానం చూపించారు.సీఎం జగన్ బాడ్మింటిన్, వాలీబాల్ ఆటలను లాంఛనంగా ఆడిపిల్లలను ఉత్తేజ పరిచారు.

# ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనాలు పెంచాలని డిమాండ్ చేసు ్తన్న అంగన్‌వాడి సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సాయంత్రం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో సీఐటీయూ.ఐఎఫ్‌టీయూ అంగన్‌వాడీ సంఘాల ప్రతినిధులతో మంత్రులు బొత్స సత్యనారాయణ, సీఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి తదితరులు ఈ చర్చలో పాల్గొన్నా రు.గ్రాట్యూటీ అమలు చేయాలని,వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ సంఘాలు డిమాండ్ చేసాయి.ప్రస్తుతం వేతనాలు పెంచే పరిస్ధితి లేదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది.1.64లక్షల మందికి వేతనాలు పెంచేందుకు ప్రభుత్వ వద్ద నిధులు లేవని, సార్వత్రిక ఎన్నికల తరువాత ఆలోచిద్దామని మంత్రులు కమిటీ తెలిపింది. గ్రాట్యూటీ అమలు కోసం హైకోర్టు ఉత్తర్వులు తెచ్చుకోవాలని మంత్రుల కమిటీ సూచించింది. సంక్రాంతి పండుగ తరువాత ఈ అంశంపై మరో సారి చర్చిద్దామని, అప్పటి వరకు సమ్మె విరమించాలని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు గ్రాట్యుటీ అమలు చేసే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్‌వాడీ సంఘాలు తేల్చి చెప్పాయి.సమావేశం ముగిసిన తరువాత మంత్ర బొత్స సత్యానారాయణ మీడియాతో మాట్లాడారు.మాది మహిళా పక్షపాత ప్రభుత్వ వేతనాల పెంపునకు కొంత సమయం కావాలని చెప్పాం,పండుగ తరువాత మరోసారి చర్చిద్దామని సూచించామనా ్నరు. మా విజ్ఞప్తుల పట్ల అంగన్వాడీలు సానుకూల రీతిలో ఉన్నారు.ఆర్ధిక పరిస్ధితుల వల్ల సమయం కోరతున్నామన్నది సరికాదన్నారు.ప్రభుత్వంతో చర్చలు విఫలమవడంతో తమ ఆందోళనలు కొనసాగించాలనినిర్ణయించినట్లు సమావేశం ముగిసిన తరువాత అంగన్‌వాడీ సంఘాలు తెలిపాయి.15 రోజులుగా సమ్మె కొనసాగుతుందన్నారు. ఇప్పటికే నాలుగుసార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపాం, ఫలితంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి ఎమ్మెల్యేలు నివాసాలను ముట్టడిస్తామన్నారు. సీఎం చొరవ తీసుకుని మా డిమాండ్లు నెరవేర్చాలన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.



పోలీసులు వెలికి తీసిన డంప్‌లోని మందుపాతర్లు

# ఒడిశాలో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

## 17 మందుపాతరలు వెలికితీసిన పోలీసులు

**చింతూరు డిశంబర్ 26 ప్రభాతవార్త:** ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లా కలిమేలా పోలీసు స్టేషన్ పరిధిలోని కుర్మానూరు అటివి ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను సోమవారం పోలీసులు వెలికితీశారు.దాదాపు 17 మందుపాతర్లను డంప్‌లో భద్రపర్చిన మావోయిస్టులు దాదాపు 10సం॥లక్రితం ఈ డంప్‌ను పాతిపెట్టి ఉంచి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ డంప్‌లో మొత్తం 15కేజిల బరువున్న మందుపాతర 1,3 కేలోల బరువున్న టిఫిన్ బాంబులు 5,8కేజిల బరువున్న ఐఇడి 1,6కిలోల ఐఇడి1,జిలెటిన్ స్టిక్స్ కట్టలు,డిటోనేటర్లు,ఒక గ్యాస్ సిలేండర్,40 మీటర్ల వైరు,నాటు తుపాకి,తుపాకి తూటాలు,గ్రేనేడ్లు5,ఇతర సామాగ్రి మొత్తం భారీ ఎత్తున స్వాధినం చేసుకున్నారు.దాంతో జిల్లా యస్.పి.కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి డంప్ నుంచి వెలికితీసిన మందుపాతరలు,పేలుడు సామాగ్రిని ప్రదర్శించారు.

# ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయండి సిఐడికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయాలని సీఐడీని ఆంధ్రప్రదేశ్ ఏపీ హైకోర్టు ఆదేశించింది.సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని యశస్విపై సీఐడీ కేసు నమోదు చేసారు.ఇటీవల హైదారాబాద్‌లో ఆయనను అరెస్ట్ చేసి 41ఏ నోటీసులు ఇచ్చింది.ఈ క్రమంలో యశస్వి పాస్‌పోర్టు ను సీఐడీ స్వాధీనం చేసుకుంది.దీంతో తన పాస్‌పోర్టును ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టు యశస్వి పిటిషన్ దాఖలు చేసారు.తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్ధానం యశస్వి పాస్‌పోర్టు ఇవ్వాలని సీఐడీని ఆదేశించింది.పాస్ట్ పోర్టును స్వాధీనం చేసుకునే పరిధిలోను,నిందితుని వృత్తి కార్యకలపాలను అడ్డగించే రీతిలో ఆయనపై కేసులు లేనందున ఆయనకు విదేశీ ప్రయాణాల విషయంలో స్వేచ్ఛను ఇవ్వాలని యశస్వి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.యశస్వి సామాజికంశాల్లో సున్నిత పరిస్ధితులు కల్పించే దిశలో వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఇరు పక్షాల వాదనల విన్న తరువాత కోర్టు యశస్వికి పాస్‌పోర్టును తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది.విదేశాల్లో ఉంటున్న యశస్వి ఇటీవల తన అనారోగ్యం దృష్ట్యా ఇండియా వచ్చారు.ఆయనను సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారనే అభియోగంపై సిఐడి పోలీసు వర్గాలు అదుపులోకి తీసుకున్నాయి.బెయిల్‌పై విడుదలైన తరువాత ఆయన పాస్ట్‌పోర్టును రిలీజ్‌చేయకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు.

# పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె

≫ పట్టించుకోవడం లేదన్నారు.పెరిగిన పని ఒత్తిడి మేరకు వేతనమైనా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఆరోగ్యభత్యం పునరుద్దరిం చాలవారు కోరుతున్నారు.కార్మికుని కనీస వేతనం ఇవ్వాలన్నారు.విజయవాడలో పారిశుద్ద్యకార్మి కులు ధర్నా చౌక్‌లో వద్ద ఆందోళన చేసారు. నగరంలో భారీ ర్యాలీని వారు నిర్వహించారు. సమస్యలను పరిష్కరించేంత వరకు పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగుతుందని సీఐటీయు నాయకులు వెల్లడించారు. గుంటూరు, ఏలూరు. కాకినాడ, రాజమండ్రి, విశాఖ,కాకినాడల్లో పారి శుద్ద్యకార్మికులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/12/23

| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 221400 | 1st Prize Rs.100000/- 165316 |
| 2nd Prize Rs.7000/- 68034 | 2nd Prize Rs.7000/- 24828 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00998 10099 14413 16785 19581 | 01136 25106 40678 52049 53333 |
| 24431 24522 29458 61960 93129 | 59786 81266 84673 91206 96239 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0346 0565 0937 1949 2364 2758 2820 | 0011 1650 3851 3900 4967 5178 5461 |
| 3853 6264 6883 | 5598 7163 7876 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0021 3351 4015 4293 4299 5185 7572 | 1359 3747 5960 6000 6886 6910 6994 |
| 8316 9517 9618 | 8595 9159 9578 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0052 2079 3232 4891 6331 7731 9023 | 0007 1502 2999 4331 6207 7582 8590 |
| 0156 2192 3237 4899 6596 7766 9075 | 0129 1595 3035 4388 6222 7633 8804 |
| 0215 2211 3286 5043 6622 7826 9119 | 0153 1637 3061 4417 6435 7682 8903 |
| 0391 2270 3322 5060 6664 7956 9156 | 0235 1714 3094 4482 6496 7708 8979 |
| 0395 2282 3472 5151 6859 7996 9234 | 0320 1943 3154 4512 6501 7879 9342 |
| 0442 2626 3492 5177 7032 8147 9369 | 0383 2038 3256 4554 6533 7974 9504 |
| 0485 2670 3544 5199 7058 8386 9408 | 0434 2110 3293 4586 6573 8106 9641 |
| 0632 2712 3795 5541 7077 8469 9686 | 0684 2128 3308 4774 6694 8165 9742 |
| 0890 2724 3868 5797 7146 8478 9734 | 0698 2205 3656 4874 6748 8280 9771 |
| 0898 2928 3995 5809 7224 8588 9815 | 0750 2222 3816 5158 6811 8301 9787 |
| 0916 2990 4099 5946 7323 8630 | 0827 2400 3829 5197 6918 8352 |
| 1582 3002 4330 5949 7493 8828 | 0926 2463 3925 5247 6957 8418 |
| 1596 3040 4469 6015 7497 8900 | 0987 2670 4013 5584 7078 8487 |
| 1801 3145 4762 6056 7525 8909 | 1275 2703 4166 5875 7360 8536 |
| 1812 3161 4841 6203 7529 8928 | 1489 2854 4185 6130 7430 8545 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/12/23

| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 877238 | 1st Prize Rs.100000/- 775260 |
| 2nd Prize Rs.7000/- 32475 | 2nd Prize Rs.7000/- 12057 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01697 15091 29173 36742 37334 | 23108 35573 45526 58026 62114 |
| 46390 56731 60919 91803 98528 | 74849 78645 90447 91793 98993 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0570 0976 2884 3454 4058 4136 7538 | 0479 1703 2508 3165 3306 4222 4323 |
| 9395 9522 9991 | 5363 5732 7636 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0982 1594 2363 3912 4586 4632 4836 | 0009 0165 0953 1032 3274 3413 5810 |
| 6633 6641 7649 | 6414 7524 8810 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1729 3101 4915 6773 8417 9396 | 0027 1815 2854 4343 6112 7472 8948 |
| 0149 1775 3167 5023 7161 8497 9399 | 0112 1869 2912 4404 6141 7552 8972 |
| 0260 1838 3521 5147 7262 8502 9437 | 0390 1919 3143 4650 6146 7596 9017 |
| 0359 2246 3600 5288 7391 8578 9487 | 0432 2047 3216 4662 6311 7619 9044 |
| 0564 2282 3679 5302 7539 8586 9529 | 0491 2075 3264 4663 6326 7630 9201 |
| 0616 2305 3719 5308 7560 8607 9531 | 0773 2092 3402 4731 6366 7742 9223 |
| 0736 2479 3919 5579 7572 8665 9575 | 1020 2147 3441 4841 6557 7799 9243 |
| 0782 2608 4052 5624 7720 8753 9700 | 1065 2205 3495 5023 6563 7910 9318 |
| 0860 2639 4150 5847 7729 8978 9835 | 1210 2523 3673 5420 6680 7912 9693 |
| 0974 2658 4241 5881 7849 9012 9887 | 1285 2570 3799 5502 6739 7963 9943 |
| 1382 2719 4461 5909 8165 9021 | 1357 2587 3837 5582 6750 8182 |
| 1416 2915 4615 6033 8242 9036 | 1382 2595 3852 5633 6757 8480 |
| 1454 2931 4662 6192 8260 9060 | 1581 2644 3938 5692 6880 8491 |
| 1505 3022 4783 6239 8295 9207 | 1719 2673 4059 5812 7225 8664 |
| 1620 3080 4787 6417 8326 9352 | 1772 2697 4266 5821 7385 8869 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/12/23

| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.100000/- 417450 | 1st Prize Rs.50000/- 681196 |
| 2nd Prize Rs.7000/- 52761 | 2nd Prize Rs.7000/- 91318 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08881 26592 26645 31201 40282 | 03585 14073 19292 25944 32932 |
| 66660 66762 89671 93016 93110 | 37461 38999 44493 46925 79971 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0757 1904 2825 3326 4099 4758 5434 | 0544 2519 3317 3572 3782 4457 5756 |
| 6788 6893 7827 | 6584 7761 7869 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1465 3637 4121 4218 5411 5584 5779 | 2545 2731 4111 4661 5195 5306 5364 |
| 7924 8113 9967 | 9429 9658 9939 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0217 0985 2665 4055 6659 7921 9000 | 0041 1985 3292 4551 5890 7702 9203 |
| 0320 1036 2814 4144 6709 7980 9161 | 0076 2163 3305 4584 5923 7864 9247 |
| 0397 1190 2903 4516 6814 8125 9273 | 0083 2190 3444 4647 5983 7962 9469 |
| 0440 1283 3007 4570 6832 8144 9353 | 0162 2198 3471 4675 6138 7972 9501 |
| 0498 1292 3031 4576 6891 8197 9510 | 0188 2210 3623 4869 6424 8077 9652 |
| 0569 1328 3046 5016 6895 8306 9623 | 0202 2229 3696 4939 6446 8239 9737 |
| 0576 1737 3150 5075 6972 8354 9626 | 0521 2231 3720 5041 6457 8301 9790 |
| 0588 1834 3181 5468 7026 8668 9632 | 0555 2308 3823 5166 6558 8308 9829 |
| 0590 1887 3210 5677 7100 8779 9744 | 0704 2535 3831 5189 6839 8475 9878 |
| 0628 1902 3218 5829 7241 8811 9986 | 0866 2630 4006 5420 6927 8476 9930 |
| 0698 1943 3372 5857 7458 8858 | 1093 2634 4197 5425 6976 8603 |
| 0730 2106 3511 6057 7623 8901 | 1407 2711 4219 5526 7165 8644 |
| 0959 2327 3725 6142 7691 8902 | 1543 2945 4264 5617 7308 8672 |
| 0960 2332 3799 6233 7776 8914 | 1805 2948 4450 5661 7579 8781 |
| 0965 2509 3940 6409 7881 8971 | 1962 3144 4506 5806 7637 8923 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 132735 | 1st Prize Rs.50000/- 965261 |
| 2nd Prize Rs.7000/- 81388 | 2nd Prize Rs.7000/- 55901 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00715 08913 08925 25225 26893 | 05508 19998 20529 25674 48401 |
| 41372 55001 61734 80382 95622 | 64081 66784 75014 80002 93108 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4108 4284 4534 5003 5073 5298 6601 | 0661 2271 4194 4509 5984 7886 8020 |
| 9603 9746 9824 | 8796 9354 9825 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0093 0889 1866 2323 2910 3393 5505 | 0126 0238 1514 1731 2134 3350 5176 |
| 5679 6182 9583 | 6897 9674 9717 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1807 3479 4972 6602 7894 8821 | 0004 1836 3006 4793 6246 7857 9176 |
| 0357 1865 3545 5119 6789 7979 9004 | 0045 1847 3382 4880 6296 7915 9310 |
| 0400 1928 3610 5140 6797 8003 9234 | 0093 1932 3449 5171 6549 8167 9312 |
| 0621 2111 3943 5203 6798 8011 9334 | 0249 2053 3509 5250 6569 8203 9489 |
| 0628 2284 3952 5269 6826 8017 9419 | 0279 2119 3540 5257 6837 8349 9520 |
| 0684 2286 3958 5339 6889 8139 9510 | 0473 2140 3733 5326 7042 8357 9531 |
| 0823 2352 4079 5543 6997 8207 9523 | 0550 2167 3762 5431 7107 8390 9636 |
| 1013 2417 4181 5841 7021 8211 9533 | 0573 2168 3984 5534 7341 8441 9691 |
| 1052 2515 4380 5957 7087 8262 9649 | 1040 2255 4043 5561 7362 8525 9710 |
| 1056 2596 4485 5964 7175 8399 9735 | 1182 2329 4226 5614 7435 8592 9951 |
| 1089 2726 4490 5999 7519 8476 | 1212 2446 4260 5749 7441 8699 |
| 1101 2752 4567 6226 7577 8497 | 1240 2616 4602 5750 7574 8923 |
| 1121 2757 4676 6457 7698 8611 | 1296 2837 4608 5856 7655 8979 |
| 1287 3371 4925 6487 7794 8628 | 1714 2882 4742 6002 7734 9088 |
| 1405 3421 4957 6527 7875 8708 | 1776 2992 4781 6113 7836 9116 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/12/23

| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.50000/- 836494 | 1st Prize Rs.50000/- 935365 |
| 2nd Prize Rs.7000/- 29229 | 2nd Prize Rs.7000/- 47920 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02124 08677 16480 16801 19160 | 28570 29161 41915 51013 71241 |
| 39650 50773 56805 68026 88453 | 72128 72775 73146 85063 85740 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0348 2916 2950 3893 5108 5567 6983 | 0634 2321 3127 3293 4148 5126 5509 |
| 7238 7601 9805 | 6738 6920 9476 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0902 3814 5838 5896 6163 6359 8173 | 0779 1035 1579 1604 3248 4596 4654 |
| 8187 9073 9460 | 4942 6872 8808 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1384 2561 4718 5918 7761 9028 | 0012 1329 3081 4196 6077 7418 8883 |
| 0070 1447 3116 4737 6038 7986 9140 | 0114 1388 3112 4430 6112 7439 9069 |
| 0075 1478 3139 4920 6078 7992 9144 | 0139 1395 3180 4534 6167 7567 9124 |
| 0085 1598 3278 4960 6082 8059 9238 | 0145 1465 3208 4613 6244 7789 9180 |
| 0144 1601 3308 4970 6529 8222 9426 | 0156 1486 3220 5159 6255 7859 9213 |
| 0303 1626 3488 5012 6693 8272 9713 | 0189 1505 3435 5193 6317 8172 9290 |
| 0357 1657 3540 5167 6698 8311 9761 | 0232 1560 3651 5374 6423 8200 9291 |
| 0436 1663 3607 5249 6727 8356 9823 | 0389 1766 3695 5430 6459 8220 9385 |
| 0475 1766 3734 5263 7000 8533 9878 | 0423 1830 3793 5452 6804 8264 9478 |
| 0645 1829 3736 5306 7012 8576 9955 | 0584 1838 3816 5511 6825 8273 9934 |
| 0824 1935 3832 5348 7153 8709 | 0752 1946 3896 5564 6907 8329 |
| 0828 1947 3852 5541 7283 8924 | 0882 2397 3918 5609 6966 8488 |
| 0868 2162 3947 5621 7416 8939 | 1051 2579 3986 5666 7068 8649 |
| 0921 2215 3983 5741 7452 8959 | 1128 2582 3998 5897 7111 8855 |
| 1003 2477 4619 5774 7469 9007 | 1220 2875 3999 5982 7387 8863 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/12/23

| SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 347705 | 1st Prize Rs.50000/- 946257 |
| 2nd Prize Rs.7000/- 93621 | 2nd Prize Rs.7000/- 79955 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14639 25856 36703 47343 47986 | 13575 24532 35762 46607 57650 |
| 58180 69237 69657 71999 82626 | 68639 79161 81672 92245 92833 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1500 2800 3289 3367 6704 8086 8520 | 0268 1539 2001 3586 4029 7136 7348 |
| 8555 8816 9818 | 7932 8480 9182 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2533 2980 4493 5983 7175 7391 7908 | 0294 0296 1598 2075 2297 3393 6017 |
| 7984 8991 9432 | 6804 7017 9736 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1342 3166 4943 6513 7291 8504 | 0303 1750 3137 4761 6137 7891 9274 |
| 0275 1682 3530 4962 6689 7341 8845 | 0360 1768 3159 4913 6299 7945 9325 |
| 0418 1749 3549 5356 6750 7367 9204 | 0504 1773 3447 5003 6507 7958 9391 |
| 0426 1752 3569 5460 6794 7400 9212 | 0562 1784 3449 5144 6530 8011 9443 |
| 0612 1796 3620 5501 6826 7451 9327 | 0598 1844 3610 5197 6534 8173 9531 |
| 0715 1929 3760 5576 6899 7516 9443 | 0718 1871 3723 5236 6642 8179 9549 |
| 0912 2068 3798 5765 6965 7615 9459 | 0739 2059 3725 5293 6763 8316 9667 |
| 0938 2134 3825 5794 6982 7722 9531 | 0786 2257 3962 5400 6854 8367 9778 |
| 0977 2167 3863 5846 7003 7742 9620 | 1011 2606 4103 5501 6923 8556 9948 |
| 0992 2337 3990 5889 7060 7759 9986 | 1072 2610 4232 5566 6958 8786 9953 |
| 1151 2368 4019 6138 7112 7803 | 1178 2649 4282 5571 7101 8793 |
| 1166 2523 4119 6169 7132 7968 | 1200 2656 4386 5655 7310 8800 |
| 1173 2791 4225 6210 7135 8024 | 1287 2855 4457 5773 7320 9077 |
| 1293 2975 4270 6453 7253 8080 | 1384 3122 4470 5828 7471 9200 |
| 1302 3036 4806 6461 7260 8457 | 1749 3126 4710 6085 7682 9250 |

# ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారుతోంది: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** పోరాడితే పోయేదమీ లేదు. .బానిక సంకెళ్ల తప్ప.. ఆంధ్రప్రదేశ్ ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. పాదయాత్రలో నోటికొచ్చినట్టు హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే అందరినీ మోసం చేశారన్నారు.. అంగన్‌వాడీలు, మునిసిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, త్వరలో వలం టీర్లు.. తమ న్యాయమైన డిమాండర్ల పరిష్కారం కోసం రోడ్లెక్కి నిరసన తెలపాల్సి న దుస్థితి నెలకొందన్నారు.. మునిసిపల్ కార్మికుల సమ్మెకు కూడ టిడిపి పూర్తి మద్దతు తెలిపాయో అలాగే సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న మునిసిపల్, ఆశా వర్కర్లకు మద్దతు తెలపాలని పిలుపు ఇస్తున్నానని లోకేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పొగమంచు ప్రమాదాలు మధ్యప్రదేశ్‌లో ఒకే కుటుంబం మృతి

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో రెండు ఘోర రోడ్డుప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గుణాలోని జాతీయ రహదారిపై మంగళవారం పొగమంచు కమ్ముకోవడంతో స్పీడ్‌గా వచ్చిన ఒక ట్రక్కు ముందున్న కారును బలంగా ఢీకొట్టింది. దీనితో కారులోప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురుప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలవగా వారిని బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. దాదాపు 40 టన్నులతోకూడిన తుక్కుతో వెళుతున్న ట్రక్కు కారును ఓవర్‌టేక్‌చేసే ప్రయత్నంలో అదుపు తప్పి కారుపై దైసుకువెళ్లింది. మృతులు రాజ్‌గఢ్‌జిల్లాకు చెందిన దంపతులు, వారి ఇద్దరు కుమార్తెలుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలుచేపట్టారు.

# హిమాచల్‌లో బిజెపికి నమో టీస్టాల్స్ బూస్ట్!

**హారీర్‌పూర్(హెచ్‌పి), డిసెంబరు 26:** రాష్ట్రంలోని హమీర్‌పూర్‌జిల్లాలో భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తలు మొత్తం ఐదు నియోజకవర్గాల్లోకూడా నమో టీస్టాల్స్‌ను ఏర్పాటుచేసారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఇందుకోసం తమ స్టాల్స్‌కు వచ్చే ప్రజలకు వీటిని వివరించే లక్ష్యంతో వీటిని ఏర్పాటుచేసినట్లు చెపుతున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకోసం నమో టీస్టాల్స్ ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. నవీనభారతావని రూపశిల్పి ప్రధాని నరేంద్రమోడీ పేరిట ఈ టీస్టాల్స్ ఏర్పాటవుతున్నాయి. హమీర్‌పూర్‌లోని గాంధీచౌక్, ఇంద్రపాల్‌చౌక్, భోరంజ్‌లోని మెయిన్‌మారెకట్, బాద్సా రబజార్; సుజన్‌పూర్ బజార్‌లలో ఈ టీస్టాల్స్‌ను ఏర్పాటుచేసారు. గప్‌షుప్ ఔర్‌చాయ్ సందేశంతో ఈ టీస్టాల్స్ ఏర్పాటయ్యాయి. ప్రధాని మోడీ అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వెనుకబడిన తరగతులకు అందిస్తున్న ప్రయోజనాలను వివరిస్తున్నట్లు బిజెవైఎం నేతలు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నమో టీస్టాల్స్ కీలకపాత్రపోషిస్తాయని చెపుతున్నారు. ఈ టీస్టాల్స్‌లో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం,బిజెపి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ టీస్టాల్స్ ద్వారా విస్తృతప్రచారంచేయాలని నిర్ణయించినట్లు బిజెవైఎం నాయకులు చెపుతున్నారు. 2014లో కూడా బిజెపి చాయ్‌పే చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించి దేశవ్యాప్తంచేసింది. పార్టీ సీనియర్ నాయకులు, ప్రధాని అభనయర్ధి మోడీ కూడా కొన్ని వందలాదికేంద్రాల్లో చర్చాకార్యక్రమాలు నిర్వహించారు.

**వారం - వర్జ్యం**

తేది : 27-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి పూర్తి, ఆరుద్ర రా.11.25,
వ.ఉ.7.08-8.49,
దు.ఉ.11.46-12.30
శుభసమయం ఉ.5.30-6.10, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

**వార్తాఫలం**

**మేషం:** ఆశించిన ఋణాలు లభిస్తాయి. ముఖ్యమైన పనులలో జాప్యం చోటు చేసుకుంటుంది.

**వృషభం:** మధ్యవర్తిగా వ్యవహరించి ఒక శుభకార్యాన్ని సానుకూల పరుస్తారు.

**మిథునం:** ధనాదాయ మార్గాలు కలిసి వస్తాయి. మేలు కలిగించే ఉత్తర్వులను అందుకోగలుగుతారు.

**కర్కాటకం:** మీ సలహాలు, సూచనలు సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు తీసుకుంటారు.

**సింహం:** మీలోని ప్రతిభాపాటవాలకు తగిన విధంగా అవకాశాలు అందివస్తాయి.

**కన్య:** ప్రతిష్టాత్మకమైనటువంటి సంస్థలలో సభ్యత్వం లభిస్తుంది. సొంత నిర్ణయాలు లాభిస్తాయి.

**తుల:** జ్యోతిష్యం, వాస్తు వంటి సనాతన సాంప్రదాయ విద్యలపైన మక్కువ చూపుతారు.

**వృశ్చికం:** అలంకార సామాగ్రి, గృహోపకరణ సామాగ్రి వ్యాపారస్తులకు అనుకూలం.

**ధనుస్సు:** సర్దుకుపోయే వ్యక్తిత్వం వలన లబ్దిని పొందుతారు. పాత ఋణాలు తీరుస్తారు. వస్తు లాభం.

**మకరం:** ఆదాయ, వ్యయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. సమధర్మాన్ని పాటిస్తారు.

**కుంభం:** లక్కీడ్రాలు, స్పెక్యులేషన్స్ వంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. వాహన యోగ సూచన.

**మీనం:** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు. శక్తిని మించి వాగ్దానాలు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నైజీరియాలో బందిపోట్ల విధ్వంసం, దుర్ఘటనలో 160 మంది మృత్యువాత, 300మందికిపైగా తీవ్రగాయాలు

**అబుజ,డిసెంబర్ 26:** సెంట్రల్ నైజీరియాలో బందిపోట్లు రెచ్చిపోయారు. గ్రామాల్లో తుపాకులు పట్టుకుని విధ్వంసం సృష్టించారు. ఈ దుర్ఘటనలో 160 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మతం, జాతిపరమైన విభేదాలు, ఘర్షణలతో సెంట్రల్ నైజిరియా గత కొన్నేళ్లుగా అట్టుడికిపోతుంది. సెంట్రల్ నైజీరియాలో ఆయుధాలతో బంధిపోట్లు గ్రామాలపై విరుచుకుపడి కనిపించిన వారినల్లా కాల్చివేసి నరమేధం సృష్టించారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు 160 పైగా మంది మృత్యువాతపడినట్లు స్థానిక ప్రభుత్వం ఒక ప్రకటనలో విడుదల చేసింది. బండిట్స్‌గా పిలిచే సైనిక గుంపులు.. కొన్ని తెగలకు చెందిన ప్రజలను లక్ష్యంగా చేస్తూ దాడులు చేస్తున్నారు. ఇక మధ్య నైజీరియా, వాయువ్య నైజీరియాలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ఉంటాయి. ఇళ్లలోకి చొరబడి ప్రజలను తీవ్ర చిత్రహింసలు పెట్టాయి. ఈ క్రమంలోనే జరిగిన కాల్పుల్లో మొదట 16 మంది మృతి చెందినట్లు వార్తలొచ్చాయి. అయితే ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన బంధిపోట్లు.. మారణకాండను సృష్టించారు. నిన్నటి రోజు కూడా దాడులు కొనసాగడంతో మృతుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో మొత్తం 160మంది మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటనలో 300 మందికి గాయాలు కాగా, వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు.కొన్నేళ్లుగా ఈ ప్రాంతాల్లో మతపరమైన, సామాజిక పరమైన విభేదాల వల్ల ఘర్షణలు జరుగుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సాయుధ మూకలు కాల్పులకు తెగబడ్డాయి. వాయు, మధ్య నైజీరియాలోని అటవీప్రాంతాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుని సంచార జాతులకు చెందిన కొన్ని సాయుధ మూకలు గ్రామాలపై దాడులుచేసి దోపిడీలకు పాల్పడుతూ ఉంటాయి. స్థానికులను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ ఉంటాయి.2009 నుంచి ఇప్పటివరకు అనేకసార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకోగా వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.



# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

## దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం స్కంద షష్టి, కృత్తిక కావటంతో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.

**నాలుగు చెరుగులా ఆధ్మాత్మికత:** పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళ హస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమార స్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోప తండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# దివంగత వంగవీటి రంగాకు సిఎం జగన్మోహనరెడ్డి నివాళి

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ తూర్పు నియోజకవర్గ పూర్వ శాసనసభ్యుడు, దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి నివాళిని అర్పించారు. ఆ మేరకు ఆయన "ఎక్స్" సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసారు. వంగవీటి రంగా అసాధారణ వ్యక్తిత్వంగల మహానేత అన్నారు. ఆయన త్యాగం ఎన్నటికి మరువలేనిదన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం రంగా చేసిన సేవలు మరువలేనివన్నారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆయన అత్యంత సన్నిహితంగా ఉన్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆమరణ దీక్ష చేస్తున్న ఆయనను అరాచకవాదులు హత్య చేయడం దారుణమన్నారు. ఈ ఘాతుకాన్ని ప్రజలు మరవరన్నారు, రంగా ఆశించినట్లుగానే తమ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంఎల్‌సీ ఉమారెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పేర్నినాని, విజయవాడ నగర ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు.

# తిరుమల సమాచారం

## 20పేజీల భగవద్గీత పుస్తకాలు ఆవిష్కరణ



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మం పట్ల మానవీయ, నైతిక విలువలతో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు సరళమైన భాషలో సులభంగా అర్థమయ్యేలా 20పేజీలతో భగవద్గీత పుస్తకాలను టిటిడి ముద్రించింది. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఐదు భాషాల్లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, ఆంగ్ల భాషల్లో 20వేలు లెక్కల లక్షపుస్తకాలను ముద్రించి ఆయా రాష్ట్రాల్లో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ పుస్తకాలను మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు.

## ప్రజలకు శుభాలు కలగాలి: సినీనిర్మాత అంబికాకృష్ణ



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణా ఎమ్మెల్యే యశస్విని, సినీనిర్మాత అంబికాకృష్ణ వేర్వేరుగా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

# భక్తులకు అందుబాటులో 'గోవిందకోటి' పుస్తకాలు

- ఒక్కో పుస్తకం ధర రూ.111
- కోటినామాలు రాసిన వారికి విఐపి బ్రేక్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మవ్యాప్తికి యువత, చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత "గోవిందకోటి" రాయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక పుస్తకాలను ముద్రించింది. ఈ పుస్తకాలను మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు. రామకోటి తరహాలో గోవిందకోటి రాసిన వారికి వారి కుటుంబసభ్యులకు 6మందికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి సారధ్యంలోని బోర్డు నిర్ణయించింది. ఇందుకు అవసరమైన గోవిందకోటి పుస్తకాలను భక్తులకు టిటిడి ముద్రించింది. 200 పేజీలు ఉన్నఈ గోవిందకోటి పుస్తకం 111 రూపాయలుగా నిర్ణయించింది. ఒక్కో పుస్తకంలో 39,600 వంతున 26 పుస్తకాల్లో 10,01,116సార్లు గోవిందనామాలు రాయాల్సి ఉంది.

వీరికి విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. 253 గోవిందకోటి పుస్తకాలలో కోటిసార్లు రాసిన 25ఏళ్ళలోపు వారికి వారి కుటంబంతో కలసి ఒకసారి తిరుమలేశుని బ్రేక్ దర్శనం ,వసతి కల్పిస్తారు. అలాగే రాష్ట్రంలో ఎల్‌కెజి నుండి పిజి వరకు చదివే విద్యార్థులకు శ్రీవారి పుస్తకప్రసాదంగా 20పేజీల భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేయడానికి ఆవిష్కరించారు.

# వెంకన్న దర్శనంతో ఆనందం

- కార్గిల్ వీరుడు నాయక్‌దీప్‌చంద్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రక్షణలో కార్గిల్‌యుద్ధంలో రెండు కాళ్ళుకోల్పోయి, వీరుడుగా నిలిచిన నాయక్‌దీప్‌చంద్ మంగళవారం తిరుమలకు విచ్చేశారు. ఆయన తనకు రెండు కాళ్ళు లేకున్నా దేశరక్షణలో ప్రాణాలు ఒడ్డి చివరకు కాళ్ళుపోగొట్టుకున్నారు. అయినా అతనిలో దివ్యాంగత్వం కనిపించక సాహసంతో వున్నారు. 1889 మిస్సైల్ రిజెమెంట్ యూనిట్‌లో పనిచేసిన నాయక్‌చంద్ కృత్రిమకాళ్ళతో తిరుమలకు చేరుకుని దేవదేవుడిని దర్శించు కున్నాడు.

టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లుచేసి తనకు స్వామివారి దర్శనం కల్పించారని ఆనందం వ్యక్తం చేశాడు.

# ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2022లో పలు సెక్షన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2022లో పలు సెక్షన్లకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో కర్నూలు జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం పిటిషన్ దాఖాలు చేసింది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రాజ్యాంగంలో 300ఏ విరుద్ధమని పిటిషన్ దాఖలు చేశారు. రెవెన్యూ అధికారులకు సుమోటోగా ప్రజల ఆస్తులపై విచారణ జరిపే అధికారం ఇవ్వడం వల్ల ఆస్తి హక్కులు కోల్పోయే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. వారసత్వ హక్కులను నిర్ణయించే అర్హత రెవెన్యూ అధికారులకు ఇవ్వడం న్యాయం వ్యవస్థ అధికారాలను తీసుకోవడమేనని, ఇది ఇండియన్ సాక్సెషన్ యాక్టుకు విరుద్ధం అని పిటిషన్ పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2022కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారు. ఈ మేరకు హైకోర్టు సీనియర్ కౌన్సిల్ యలమంజుల బాలాజీ పిటిషన్ దాఖలు చేశారు.


# జాతి సమైక్యతను చాటిన సర్వధర్మ సమ్మేళనం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గజల్ శ్రీనివాస్
- జాతీయ సమైక్యతా పురస్కారం



గజల్ శ్రీనివాస్ కు జాతీయ సమైక్యతా పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పీఠాధిపతి తాజ్‌బాబా

**అనంతపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా పురస్కారాలు ప్రధానోత్సవంలో సర్వధర్మ సమ్మేళనం జాతి సమైక్యతను చాటింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీ నివాస్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెనుకొండ దర్గా వంశపారపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హాజరత్ బాబాఫక్రుద్దీన్ దర్గా 751వ ఉరుసు సందర్భంగా దర్గా సందల్ మహల్ సమీపంలో సర్వమత సమ్మేళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజల్ శ్రీనివాసుస్ పాల్గొన్నారు. తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటేనని కులం, మతం, జాతి వే రైనా మనం కొలిచే దేవుడొక్కడే అని ఆయన సందేశాన్ని ఇచ్చారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా మనందరికీ ఆదర్శమన్నారు. అనంత సాహిత్య అకాడమీ, యునైట్ టిప్పు సుల్తాన్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాస్‌కు జాతీయసమైక్యతా జీవన సాఫల్య పురస్కారాన్ని తాజ్‌బాబా అందించారు. ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్, డియస్‌పి హుస్సేన్ పీరా, శ్రీనివాసులు, తహశీల్దార్ నాగరాజు, ఉత్తమ సామాజిక కార్యకర్త జెఇ వెంకటస్వామి, విద్యాప్రధాత మోహిందర్ జీత్‌సింగ్, ఉత్తమ ఐక్య సిక్కు సామాజిక కార్యకర్త డాక్టర్ హేమలత, జనాబ్ హాజీ ఇబ్రహీం సాబ్, జనాబ్ ఎన్.ఆరిఫ్‌అలీ, మొహ్సిన్-ఇ-కయేనాథ్ ఫౌండేషన్, జనాబ్ మౌలానా సయిద్ బాఖావి, ఉత్తమ సామాజిక కార్యకర్త, ఇందాద్ తదితరులకు జాతీయ సమైక్యతా పురస్కారాలను అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలిచాంద్‌బాషా, ఆలిండియా టిప్పుసుల్తాన్ యునైటెడ్ అధ్యక్షులు ఉమర్ ఫరూక్, ఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి జై శంకర్ గురూజీ, మాజీ సర్పంచు శ్రీనివాసులు, తెలుగు, ఉర్దూ కవులు పాల్గొన్నారు.



ఈవో కెయస్‌రామారావు రూపొందించిన మహాకవి ధూర్జటి శ్రీకాళహస్తి మహత్మ్యవచనం

# ధూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యంకు వచన రూపం!

## కె.యస్ రామారావు కృషి సఫలీకృతం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి అంటే ధూర్జటి మహాకవి శతకం గుర్తుకు వస్తుంది. అలాంటి పద్యకావ్యాన్ని పండిత పామరులకు అర్థమయ్యే రీతిలో తీసుకురావాలని ఇక్కడ ఆర్‌డిఓగా పని చేసి ప్రస్తుతం విజయవాడ దుర్గామల్లేశ్వర ఆలయ ఇఓగా ఉంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.యస్.రామారావు యోచించారు. ఆయన ఆలోచనలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో పంచుకున్నారు. దాంతో ధార్మికత పై శ్రద్ధ ఉన్న శాసనసభ్యుడు వెంటనే స్పందించారు. దాంతో పురాతన కాలం నాటి ధూర్జటి శతకానికి' వచన రూపం లభించింది.

**ధూర్జటి పద్యకావాన్నికి వచన రూపం:** శ్రీకాళహస్తీరుని మహాత్మ్యానికి తొలి తెలుగు గ్రంథం మహాకవి ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్మ్యం. ఇది పద్యకావ్యం. అతులిత మాధురీమహిమను తన పద్యాలలో నిలిపి అక్షరార్చన గావించిన మహాకవి, ముక్తికవి ధూర్జటి. ఈ పద్యకావాన్ని వచన రూపంలో తీర్చి దిద్ది సామాన్యులకు అందుబాటులో తీసుకురావటానికి ఇఓ కె.యస్.రామారావు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృషి అభినందనీయం అన్నారు. ఈ వచన కావ్యం రూపకల్పనలో శ్రీకాళహస్తి క్షేత్ర పరిరక్షణ సమితికి చెందిన బ్రహ్మశ్రీ సింగరాజు ప్రకాశం శాస్త్రి, నాగరాజశెట్టి, రామకృష్ణ సహకారం తీసుకున్నారు. ఈ మహాకావ్యానికి వచన రూపం కల్పించుటకు బహుగ్రంథ కర్త విశ్రాంత తెలుగు అధ్యాపకులు పాలకోడేటి జగన్నాధరావును సంప్రదించారు. ఆయన అంగీకరించారు.

**భక్తులకు పుస్తక ప్రసాదం:** మహాకవి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్ట దిగ్గాజాలలో ఒకరైన ధూర్జటి విరచితమైన పద్యకావ్యం 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'ను తెలుగులో అనువదించుటకు పాలకోడేటి జగన్నాధరావు అంగీకరించగా దానికయ్యే ఖర్చును శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి భరించి శివభక్తులకు 'పుస్తక ప్రసాదం'గా అందించుటకు నిర్ణయించారు. 103 పేజీల తెలుగువచన గ్రంథంలో ఇష్ట దేవతా స్థుతి శ్రీకాళహస్తీశ్వర ప్రార్థన, జ్ఞాన ప్రసూనాంబ స్థుతి కాలభైరవ స్తుతి, దుర్గాస్తుతి, భక్తకన్నప్ప, మధురాపుర వర్ణన, శ్రీకాళహస్తిలో వేశ్యకన్యల వృత్తాంతాలను, సూర్యాస్తమయ వర్ణన, చంద్రోదయ వర్ణన చక్కగా పొందుపరచారు. ప్రతిఒక్కరికి అర్థమయ్యేరీతిలో వచన రూపంలో ధూర్జటి పద్యకావ్యానికి శ్రీకారం చుట్టారు. దీనిని శివభక్తులకు 'పుస్తక ప్రసాదంగా' అందిస్తున్నారు.

# ఆర్థిక బకాయిలు విడుదల చేయకుంటే దశల వారీ ఉద్యమం

- రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ

**చిత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను సత్వరం చెల్లించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఉద్యమానికి శ్రీకారం చుడ్తామని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ స్పష్టం చేశారు. జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం యుటిఎఫ్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్‌సి, డిఎ, మెడికల్ రీఎంబర్స్‌మెంట్, ఎపిజిఎల్‌ఐ, పిఎఫ్, సరెండర్ లీవు బకాయిలు 18 వేల కోట్ల రూపాయల చెల్లించాల్సివుందన్నారు. సెప్టెంబర్ నెలలో అన్ని బకాయిలు చెల్లిసామని హామీ ఇచ్చిందని, డిసెంబర్ నెల పూర్తవుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి విడుదల చేయాలని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా పోరాటానికి పిలువు ఇవ్వడం జరిగిందని ఈ మేరకు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాత తాలుకా కేంద్రాల్లో ఆరు గంటల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలువునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు ఎం. సోమశేఖం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్. మణిగండన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. రఘుపతిరెడ్డి, సహాధ్యక్షులు రెహానాబేగం, కోశాధికారి ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శులు రెడ్డప్ప నాయుడు, ఎ.కృష్ణమూర్తి, గాలి సురేష్, డి.ఏకాంబరం, బి.ఈశ్వర్ మహేంద్రా పాల్గొన్నారు.

# అవినీతిని వైఎస్సార్సీ వ్యవస్థీకృతం చేసింది: గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** వైసిపి అవినీతిని వ్యవస్థీకృతం చేసిందంటూ ఏపిసిసి ఛీఫ్ గిడుగు రుద్రరాజు ధ్వజమెత్తారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంలో దీర్ఘకాలం పనిచేసిన తహసీల్దార్‌స్థాయి వ్యక్తి వైసిపి ప్రభుత్వ అవినీతిని తెలియచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో ప్రశ్నిస్తోందన్నారు. ల్యాండ్, శ్యాండ్, లిక్కర్‌లతో కోట్లాది రూపాయల ముడుపులు వైసిపి పెద్దలకు అందుతున్నాయని రుద్రరాజు ఆరోపించారు. డిజిటల్ మనీ అంటూ ఆర్భాటం చేసే ప్రధాని మోడీకి వైసిపి ప్రభుత్వ అవినీతి, మోసాలు కనిపించడం లేదా అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. తహసీల్దార్ స్థాయి వ్యక్తి చెప్పినవన్నీ నిజాలేనని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు వచ్చినపుడు దిక్కులేని పరిస్థితుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం సుమారు 11 లక్షల కోట్లు అప్పుల్లో వున్నాయన్నారు. కానీ సిఎం జగన్‌తో పాటు మంత్రులు, కొందరు ఎమ్మెల్యేలు మాత్రం చాలా ధనవంతులని ఎద్దేవా చేశారు. వ్యవస్థలో వున్న లోపాలు సరిచేయకుండా దానిని బయటకు చెప్పిన వ్యక్తుల్ని శిక్షించడం వల్ల ఉపయోగం లేదన్నారు. సిఎం జగన్ వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమయ్యిందని, మెరుగైన పాలనకు అవినీతిని రూపుమాపాలంటే హస్తం గుర్తుకు అవకాశమిచ్చి ఓటేయాలన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యరావ్ ఠాకూర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27న బుధవారం ఢిల్లీలో సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని 30 మంది ముఖ్యులతో జరిగే ఈ సమావేశంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు ఎన్నికల్లో విజయం సాధించడానికి కావాల్సిన చర్చలు జరుగుతాయన్నారు. మంగళవారం జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ బూత్‌స్థాయిలో యూత్‌కాంగ్రెస్ పటిష్టంగా పనిచేయాలన్నారు. ఏఐసిసి యూత్‌కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అధ్యక్షుడు కృష్ణ ఆళ్వార్ మాట్లాడుతూ యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు, ప్రత్యేకహోదా ఏమయ్యింది, విద్యావ్యవస్థ బలోపేతానికి తీసుకున్న చర్యలను రాష్ట్రంలోని యువతకు వివరించి మళ్ళా వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని వైసిపికి సవాల్ విసిరారు. అనంతరం మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ, కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా వర్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ, రక్ష రామయ్య, మమత నాగిరెడ్డి, నగరాధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, శివాజీ, ఖుషీదాబేగం, ఇమ్రాన్ పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# బిసి కులాలకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పెద్దిరెడ్డి

**మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** బిసి కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం అన్నమయ్యజిల్లా మదనపల్లెకు సమీపంలోని రామ్‌తులసి కళ్యాణ మండపంలో శ్రీభక్త కనకదాస్ 536వ జయంతి వేడుకలు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు హాజరయ్యారు. తొలుత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లా అయిన కుప్పంలో ఇటీవలే కనకదాస్ విగ్రహావిష్కరణ చేయడం జరిగిందన్నారు. భక్త కనకదాస్ జయంతిని ప్రతి ఏటా జరుపుకోవాలన్నారు. తిమ్మప్పగా జన్మించి ఆయన భక్త కనకదాస్‌గా మారారన్నారు. కనకదాస్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కురబ కులంలో అంత గొప్ప వ్యక్తి పుట్టడం అదృష్టమన్నారు. భక్త కనకదాస్ విగ్రహ ఏర్పాటు, ఆవిష్కరణకు అన్ని విధాల తోడుగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. 14ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు బిసిలకు చేసిందేమీ లేదన్నారు. 45సంవత్సరాల నా రాజకీయ జీవితంలో పేదల కోసం ఈ స్థాయిలో పనిచేసిన ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ఐదేళ్ళ పాలనలో రెండు సంవత్సరాలు కరోనాతో కూరుకుపోయామని, మూడేళ్ళల్లో ఈ స్థాయిలో అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. మరో ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా జగనన్న ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతారన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య మాట్లాడుతూ కురబలు నీతి నిజాయితీకి మారుపేరన్నారు. వైకాపా ప్రభుత్వానికి కురబలు ఎల్లవేలలా అండగా ఉంటారన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ వైకాపాను ఆదరించాలన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కురబల సంక్షేమం కోసంఅనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాజకీయంగా కూడా కురబలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ జగనన్నను ఆశీర్వదించాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డికి, రాజ్యసభ సభ్యులకు కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మేళా తాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత కనకదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కురబ సంఘం ననాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సభ విజయవంతం కావడంతో కురబ సంఘం నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా హాజరైన అతిథులుగా కంబళ్ళు, మెమోంటోలతో జబ్బల కుటుంబీకులు ఘనంగా సత్కరంచారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలకు చెందిన నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ఉద్యోగాలు ఇవ్వక .. ఆడుదాం ఆంధ్ర నా!? - సిఎం జగన్‌పై తెలుగుయువత ఆగ్రహం

**తిరుపతి,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగఅవకాశం కల్పించక, ఉపాధి లేక అవస్థలు పడుతుంటే....ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో ఆనందంగా "ఆడుదాం ఆంధ్ర"అంటూ క్రీడలు నిర్వహించడం సిగ్గుచేటని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మండిపడ్డారు. పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అధికార దాహంతో అన్ని వర్గాల ప్రజలను ఆడుకున్నాడని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో వేలాదిమంది నిరుద్యోగయువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వందలపరిశ్రమలు రాష్ట్రాన్ని వదలిపోయాయని, రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉపాధిలేక వలసకూలీలుగా యువత మారారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. సాక్షాత్తు ఆ శాఖమంత్రి ఏ క్రీడలో ప్రావీణ్యం కలిగి ఉందో చెప్పాలని, ఆ శాఖను ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అన్ని వర్గాల వాళ్ళు న్యాయం కోసం, పనికి తగిన వేతనం కోసం ఆందోళన చేస్తుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సిఎం జగన్ ఆడుదాం ఆంధ్ర చేపట్టడం సిగ్గుచేటని విమర్శిస్తూ తెలుగుయువత నాయకులు రవినాయుడు, తోటవాసు, కరణం సందీప్, శ్రీనివాస్‌యాదవ్, రంజిత్, శ్రీరాంబేబి, లోకేశ్‌రాయల్ పోస్టర్లుఆవిష్కరించారు.



వార్త

లక్షలాది ప్రజల జీవితాలను దుర్భర దారిద్ర్యానికి గురిచేసి, నాశనం చేసే అస్తవ్యస్త రాజకీయాలు ప్రమాదకరం.

-గోథే

# రాక్షసక్రీడకు అంతంలేదా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంతగా కొనసాగుతున్నా పాలకులు ర్యాగింగ్ కారకులైన వారిపై నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు ఆందోళనకు దిగి ధర్నాలు, నిరసనలు చేయడంతో చర్యలు తీసుకున్నా ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ఉపసంహరించిన సంఘటనలు కోకొల్లలు. చాలా స్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం శిక్షలు వేయించడంలో అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ర్యాగింగ్ భూతాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1997లో తీసుకువచ్చిన చట్టం నేటికీ కాగితాల్లోనే పరిమితమవుతున్నదేమోనని పిస్తున్నది. ర్యాగింగ్ అనండి, వేధింపులు అనండి వీటి కారణంగా గతంలో నాగార్జున యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఒక విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఈసంఘటన బయటపడకుండా చేయగలిగినదంతా కొందరు అధికారులు చేయగలిగారు. కానీ తోటి విద్యార్థులు స్పందించి నోరు విప్పడంతో ఒక్కొక్కటి వెలుగుచూసింది. ఆలస్యంగానైనా ఆనాటి ప్రభుత్వం విచారణకు ఒక కమిటీని వేసింది. ఈ సందర్భంగా మృతి చెందిన విద్యార్థిని తాను ఏపరిస్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నదో తండ్రిని ఉద్దేశిస్తూ ఆమె రాసిన వ్యాఖ్యలు ఎంతటి పాషాణహృదయాలకైనా కన్నీళ్లు తెప్పిస్తాయి. ఆమె చివరిగా తన చావుకు కారణం ఎవరో వాళ్లకు తెలుసు. వాళ్లు తెలుసుకుంటే చాలు. ఇంకెవరిని నాలా బాధపెట్టకూడదు అని ఆ డైరీ రాసి కన్నుమూసింది. ఆ తర్వాత కూడా తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ వికృత క్రీడ ఏమాత్రం ఆగడంలేదు. మొన్నశనివారం వరంగల్‌లో ఒక ప్రొఫెషనల్ కాలేజీలో ర్యాగింగ్ బయటపడింది. సస్పెన్షన్ లాంటి చర్యలు తీసుకున్నట్లు చెప్తున్నారు. అంతకుముందు కూడా అక్కడే సీనియర్ వేధింపులు భరించలేక పిజి చేస్తున్న విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఇలా అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దంలోనే ఆరంభమైనట్లు చెప్తారు. రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఒర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించు కొని కాలేజీలో అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృత క్రీడగా మారి పోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కు కొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడు కావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరింది. ఇప్ప టికే ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థులు బలైపోయా రు. అకారణంగా ఉజ్వల భవిష్యత్ ఉన్న పిల్లలను కోల్పో యిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికి స్వస్తి చెప్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తర్జన భర్జనలు చాలా జరిగాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రమైన చట్టమే తీసుకువచ్చారు. ఆ చట్టప్రకారం వేధింపులకు గురి చేసినా ఆరునెలల జైలుశిక్షతో ప్రారంభమై అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. అన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేగాక వారిని ఎక్కడ చేర్చుకోరాదని పటిష్టమైన చట్టమే చేశారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే మనసు పాలకులకు లేకుండాపోతున్నది. అందుకే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ రాక్షసక్రీడ పెరిగిపోతున్నది. సంఘటనలు జరిగినప్పుడు నాలుగైదు రోజుల పాటు అధికారులు, నేతలు హడావుడి చేయడం, ఆతర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ఎన్ని ర్యాగింగ్ కేసులు జరిగాయి? ఎన్నింటిలో సమర్థవంతమైన దర్యాప్తు జరిపి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి శిక్షలు వేయించగలిగారు? రికార్డులు పరిశీలిస్తే డొల్లతనం బయటపడుతుంది. కమిటీలు, దర్యాప్తులతో కాలక్షేపం చేయకుండా రాజకీయాలకు అతీతంగా ర్యాగింగ్‌పై పాల్పడేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ఈ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, కమిటీలు దర్యాప్తులు అన్నీ నిష్ప్రయోజనమే.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపొక్రేట్స్

# ప్రజావాక్కు



## పేలుడు పదార్థాల నిల్వ

రాష్ట్రవ్యాప్తంగా పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. గ్రానైట్, క్రషర్లు, తదితర మైనింగ్ నిర్వహణకు ఉపయోగించే పేలుడు పదార్థాల నిల్వచేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాల్సిన అవసరంఉంది. ఇక వరంగల్‌జిల్లా నల్లబెల్లిమండల కేంద్రంలో పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ ఆ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో పేలుడు పదార్థాలను నిల్వ చేసేందుకు నియమనిబంధనలు పాటిస్తున్నారా?అనేది అధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

-కోగిల చంద్రమౌళి, వరంగల్‌జిల్లా

## సంక్షేమ పథకాలకు ధనమెక్కడిది?

సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులుకానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంతకన్నా కానే కాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది. రిచ్ పీపుల్ ఏమి అనుభవిస్తున్నారో, ఎలాంటి వస్తువులు వాడుతున్నారో పేదవారు కూడా అలాంటివే వాడుతున్నారు.

వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అందరికి విద్యనందించాలి

విద్యలేనివాడు వింత పశువు. కనుక విద్యను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి. విద్య ఒకేలాగ ఉండదు. అది మారుతుంది. సమాజంతోపాటు విద్య మారుతుంది. కనుక విద్యకు ప్రతిప్రభుత్వం మొదటి స్థానంఇవ్వాలి. సిలబస్ కఠినంతరం చేయాలి. సిలబస్ సులభంగా ఉంటే విద్యపై నిర్లక్ష్యం ఉంటుంది. పాస్‌మార్కులు నలభైశాతం నిర్ణయించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

## బాలికల చదువులపై ఆంక్షలు

అఫ్ఘానిస్థాన్ తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. రెండు దశాబ్దాలపోరాటం తర్వాతనాటో, అమెరికా సేనలు 2021సెప్టెంబర్‌లో అఫ్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలుపెట్టింది. 2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్యఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలకు గొడ్డలిపెట్టు. యూనిసెఫ్ ప్రపంచ దేశాలు స్పందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఆంధ్రకి గమ్యం ఆరోగ్య సమాజం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్ర. డిసెంబరు 26 నుండి ఫిబ్రవరి 10వరకూ వివిధ దశల్లో జరిగే ఈ ఆటల పండుగ దేశంలోనే వినూత్నం. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో ఆస క్తి ఉన్న పౌరులందరూ పాల్గొనే అవకాశం కల్పించిన ఆటల పోటీల ద్వారా లక్షలాదిమంది పాలు పంచుకోవడం బహుశా ఏ దేశంలోనూ జరిగి ఉండదు. ఆరోగ్య సమాజం ఏర్పాటు ధ్యేయం సాధనలో ఈ కార్యక్రమం కీలకం కానుంది. మనదేశంలో క్రీడా సంస్కృతి రానురాను తగ్గిపోతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల తారతమ్యం లేకుండా త్వరితంగా మాయమవుతుంది. ఫలితంగా ఎంతో క్రీడా శక్తి నిరుపయోగంగా మారుతోంది. నూరు కోట్ల ప్రజలున్నా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు వేళ్ల మీద లెక్కించే సంఖ్యలో ఉండడం దీనికి సాక్ష్యం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## రుణాలు మంజూరు చేయాలి

బడా వ్యాపారులను కాకుండా చిరువ్యాపారులను సముచిత రీతిలో ప్రభుత్వంఆదుకోవాలి. చాలామంది చిరు వ్యాపారులు, ఈ చిన్నవ్యాపారంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఇలాంటి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేస్తే, వారికి ఆర్థిక స్వావలంబన కలిగి ఆర్థికంగా బలపడతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'పత్రా'లలో ప్రజాభిమతం ప్రతిబింబించాలి

**ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం.**

**డాక్టర్ తిరునహరి శేషు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తూ రాష్ట్ర శాసనసభలో చర్చకు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి శ్వేత పత్రంలో బడ్జెట్‌లో కేటాయింపులు వాస్తవిక వ్యయం మధ్య అంతరం, రాష్ట్ర అప్పుల గురించి ప్రస్తావిస్తే రెండవ శ్వేత పత్రంలో మాత్రం విద్యుత్ రంగనష్టాల గురించి ప్రధానంగా ప్రస్తావించారు. అధికార పక్షం విడుదల చేసిన శ్వేతపత్రాలకు జవాబుగా ప్రతిపక్షం కూడా స్వేద పత్రం విడుదల చేసి తమ పాలనలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని ప్రభుత్వ శ్వేతపత్రాన్ని తిప్పి కొట్టే ప్రయత్నం చేసింది. గత ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలన కాలంలో వివిధ మార్గాల ద్వారా పెద్దఎత్తున రుణాలను సేకరించడం వలన రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయిందని ప్రభుత్వం శ్వేత పత్రంలో ప్రధానంగా చూపించే ప్రయత్నం చేసింది. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వ బడ్జెట్, బడ్జెటేతర రుణాలు కలిపి ఐదు లక్షల 99వేల కోట్ల రూపాయలను సేకరించడం వలన రాష్ట్ర మొత్తం అప్పు ఆరు లక్షల 71 వేల కోట్ల రూపాయలుగా ఉందని ప్రభుత్వం చెబుతుంది. ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రరుణాలు 24.5శాతం పెరిగినాయి. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోని మరొక కీలక అంశం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత ప్రభుత్వం పది బడ్జెట్‌లను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లలో కేటాయింపులకి వాస్తవిక వ్యయానికి 20 శాతం అంతరం ఉందని ప్రస్తుతం చెబుతుంది. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినా వాస్తవిక వ్యయంలో మాత్రం తేడాలు ఉన్నాయి. పేద ప్రజలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినా ఖర్చు చేయలేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు కీలకమైన విద్య వైద్యరంగాలపై బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేతపత్రంలో పేర్కొంది. 13వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌కి దిగజారిపోయిందని ప్రస్తుత ప్రభుత్వం చెప్తుంది. 10 సంవత్సరాలలో 14 లక్షల 80వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదనలు చేస్తే వాస్తవంగా ఖర్చు చేసింది మాత్రం 12లక్షల 24వేల కోట్లరూపాయలే ప్రభుత్వం విడుదల చేసిన రెండో శ్వేతపత్రంలో తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకి 1.14 లక్షల కోట్ల రూపాయల భారం ఉందని ప్రస్తుత ప్రభుత్వం చెప్తుంది. డిస్కముల నష్టాలు 62వేల కోట్ల రూపాయలు, విద్యుత్ సంస్థల అప్పులు 78వేల కోట్ల రూపాయలు, 28వేల కోట్ల రూపాయల బకాయిలతో విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీసిందని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేత పత్రంలో పేర్కొంది. గత ప్రభుత్వం బడ్జెట్ నిర్వహణలో విద్యుత్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అప్పుల విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదని కొత్తగా




అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చెప్తుంది. ప్రభుత్వ శ్వేత పత్రాల ద్వారా గత ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకి శాసనసభలో సమాధానాలు చెప్పిన గత ప్రభుత్వం ప్రస్తుత ప్రతిపక్షం నష్ట నివారణ చర్యలలో భాగంగా తమ పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో స్వేదపత్రం ద్వారా ప్రభుత్వ శ్వేతపత్రంలో వాస్తవాలఉ వక్రీకరించిందని మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని చెప్పే ప్రయత్నం చేసింది. మా పాలన పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో విధ్వంసం నుండి వికాసం, సంక్షోభం నుండి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని నడిపించామని చెప్పే ప్రయత్నం ప్రతిపక్షం చేసింది. మాపై కోపంతో రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా చిత్రీకరించి రాష్ట్ర ప్రతిష్ట దిగజార్చటం వలన పెట్టుబడులు ఎలా వస్తాయి? అంతర్జాతీయ సంస్థలు ఎలా పెట్టుబడులు పెడతాయని ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టే ప్రయత్నం చేస్తుంది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం తక్కువగానే అప్పులు చేసిందని ఆఅప్పులతో, దరిదాపు 50 లక్షల కోట్ల రూపాయల సంపదను సృష్టించామని చెప్పుకునే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తుంది. విద్యుత్ కేంద్రాలు, మెడికల్ కాలేజీలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ నూతన హాస్పిటల్స్, కలెక్టరేట్ భవనాల నిర్మాణం, సచివాలయం గురుకులాలు, మౌలిక వసతుల కల్పన ఆధ్యాత్మిక సంపద పెట్టుబడులతో రాష్ట్రంలో సంపద సృష్టించామని రాష్ట్రాన్ని విధ్వంసం నుండి వికాసంవైపు నడిపించామని గత ప్రభుత్వం తన స్వేదపత్రంలో చెపుతుంది. మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రం ఆదాయం 14 లక్షల కోట్ల రూపాయలకు పెరగటమే కాదు. మూడు లక్షల 17వేల రూపాయల తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణని మొదటిస్థానంలో నిలబెట్టామని స్వేద పత్రంలో చెప్పారు. తెలంగాణ నిర్మాణంలో మీరు చూపించిన స్వేదం కంటే మీ అప్రజాస్వామిక రాజరికపాలన పోవాలని ప్రజలు భావించారు. కాబట్టే మీకు ప్రతికూల ఫలితం ఎదురైంది. గత ప్రభుత్వం రూపొందించిన టి.ఎస్.ఐపాస్, ఐటి పాలసీ కొంతమేరకు తెలంగాణలో సంపద సృష్టికి దోహదపడిందేమో కానీ మెజార్టీ ప్రజల సంక్షేమం పట్ల మీ ప్రభుత్వవైఖరి ప్రజలలో వ్యతిరేకతను మూటకట్టిందనే చెప్పాలి. పెన్షన్, బీమా, బందులతోటే ప్రజాసంక్షేమం అనే మీ భావనను ఆత్మగౌరవం మెండుగా ఉన్న తెలంగాణ ప్రజలు తిరస్కరించారని ఇప్పటికైనా గత ప్రభుత్వం గుర్తించాలి. అదే మొండి వాదనతో భవిష్యత్తు రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మరు అనే విషయాన్ని కూడా గ్రహించాలి. అయితే అధికారపక్షం శ్వేతపత్రంలో ప్రతిపక్షం స్వేదపత్రంలో చెబుతున్న విషయాలను తెలంగాణ శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో ప్రచారాస్త్రాలుగా చెప్పినవే. వాటిపైన ప్రజలు తమ స్పష్టమైన తీర్పుని ఇచ్చారు అనే విషయాన్ని రెండు పక్షాలు గుర్తించాలి. గత ప్రభుత్వం భౌతిక సంపదను సృష్టించడానికి ఆరాటపడినంతగా మానవ సంపద, దాని మనుగడపై దృష్టి పెట్టలేదు అనేది వాస్తవం. సచివాలయం కూలగొట్టి కట్టడానికి చూపిన శ్రద్ధ పేదల ఇళ్లపథకం పట్ల చూపలేదు. యువతఉపాధి, ఉద్యోగాల పట్ల చూపలేదు. కాబట్టే గత ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి మార్పు కోరుకున్నారు. ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం. ●

# ఆన్‌లైన్ ఉన్నా..'లైన్ల'లో నిల్చోవాల్సిందేనా?

**ఫిరోజ్ ఖాన్**

ప్రజాపాలన పేరుతో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల వద్దకు వెళ్తామని తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వం చెప్పింది. ప్రతిరోజు ఉదయం ఒక గ్రామంలో 8-12 గంటల వరకు, మధ్యాహ్నం మరో గ్రామంలో 2-6 గంటల వరకు గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నది. అక్కడే ఆరు గ్యారంటీల అమలుకు దారఖస్తులను స్వీకరించి, అర్హులను ఎంపిక చేస్తామని వెల్లడించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీళ్లు, నీడ సౌకర్యాలు కల్పిస్తామని, రద్దీని కంట్రోల్ చేయడానికి, తొక్కిసలాట జరగకుండా ఉండడానికి పోలీసులు ఉంటారని చెప్పింది. ప్రపంచమంతా ఆన్‌లైన్ మయం అయ్యాక ప్రజలను గంటల తరబడి లైన్లలో నిల్చోబెట్టి దరఖాస్తులను స్వీకరించాల్సిన అవసరం ఎందుకొస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. ఆధార్ అప్‌డేట్‌ను అనధికారికంగా తప్పనిసరి చేయడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకరోజు టోకెన్ తీసుకోవడానికి, వారిచ్చిన తేదీ ప్రకారం వాటిని అప్‌డేట్ చేసుకోవడానికి రెండు రోజుల పాటు గంటల తరబడి లైన్లలో నిల్చుంటున్నారు. రేషన్ కార్డును కూడా అప్‌డేట్ చేసుకోవాలని చెప్పడంతో అక్కడకూడా అదే సమస్య ఎదురవుతున్నది. ప్రజలు రోజుల తరబడి పనులన్నీ విడిచిపెట్టి వీటి వెనుకాలే తిరగాల్సి వస్తున్నది. ఇప్పుడు సిక్స్ గ్యారంటీస్‌కు అర్హుల ఎంపిక పేరుతో ప్రభుత్వం మళ్లీ గ్రామసభలంటూ తేదీలు ఫిక్స్ చేయడం, గంటల తరబడి నిల్చునేలా చేయడం ప్రజలకు ఇబ్బందే. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదని ఓవైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా 'కాంగ్రెస్' మార్క్ కనిపించేందుకే ప్రజాపాలన నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతున్నది. అర్హులను ఎంపిక చేసేటప్పుడు గ్రామ, మండల, జిల్లా పార్టీ నాయకులు అక్కడే ఉండేలా ఇప్పటికే గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. దీంతో పార్టీకి మైలేజ్ వస్తుందని ప్రభుత్వ పెద్దలు భావించినా, ఇక్కడే ప్రజలకు అసలు సమస్య ఎదురయ్యే అవకాశమున్నది. సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్‌ను ఆహ్వానించాలని చెప్పినా' పార్టీ మార్క్' కోసం వారి సూచనలు పరిగణనలోకి తీసుకోకపోయే ప్రమాదమున్నది. దీంతో కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు అధికారులపై పెత్తనం చెలాయించే అవకాశమూ కనిపిస్తున్నది. తద్వారా అర్హుల ఎంపికలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. 64 స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ అదే సమయంలో 39 స్థానాలతో బిఆర్ఎస్, 8స్థానాలతో బిజెపి, 7స్థానాల్లో ఎంఐఎం గెలుపొందాయి. దీంతో సభలో ప్రతిపక్షం కూడా బలంగానే కనిపిస్తున్నది. ఇలాంటి సమయంలో పార్టీకి మైలేజీ తీసుకు రావడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర జరుగుతున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ఓడిపోయిన అభ్యర్థులకు, పార్టీ నేతలకు ప్రాధాన్యత ఇస్తామని ఇప్పటికే పార్టీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కాకుండా పార్టీకి పెత్తనం ఇచ్చినట్లవుతుంది. దీంతో ప్రజల నిర్ణయాన్ని ప్రభుత్వమే ప్రశ్నించినట్లవుతుంది. ప్రభుత్వ ఉద్దేశ్యాలు మంచివైతే పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి డెడ్‌లైన్ లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలి. పార్టీలతో సంబంధం లేకుండా, పక్షపాతంగా వ్యవహరించకుండా అర్హులను ఎంపిక చేయాలి. పార్టీనేతలకు ప్రాధాన్యతనివ్వడం తప్పుకాకపోయినా ప్రతిపక్షం పేరుతో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేల సూచనలను పట్టించుకోకపోతే ప్రజల ఎంపికను ప్రభుత్వం ప్రశ్నించినట్లే. ●

# కాశ్మీర్‌లో సహజ న్యాయానికి కత్తెర?

**నాదెండ్ల శ్రీనివాస్**

జమ్మూ-కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హామీ ఇచ్చిన ఆర్టికల్ 370ను రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి, కేంద్ర పాలిత ప్రాంతం స్థాయికి కుదించిన మోడీ ప్రభుత్వం చర్యలు సబబేనంటూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అయితే సుప్రీం కోర్టు తీసుకున్న ఈ చర్యలు జాతీయ సమైక్యతకు తీరని హానిని కల్గిస్తాయి. సుప్రీం కోర్టు తీర్పుతో అందరూ సృజనాత్మకంగా, కలిసికట్టుగా ఎదగడానికి వీలు కల్పించే సమాఖ్య చట్రానికి తూట్లు పడ్డాయి. ఒకే దేశం, ఒకే జాతి, ఒకే చట్టం పేరుతో జాతీయ స్థాయిలో భావోద్వేగాలు ప్రేరిపించి, భారతీయ సమాజాన్ని మొత్తంగా అతి తీవ్ర జాతీయవాదం వైపు, సైనికీకరణ మనస్తత్వం వైపు నడిపించడానికి ఆర్ఎస్ఎస్ సాగిస్తున్న ప్రయత్నానికి ఈ తీర్పు అండగా నిలబడుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన సుప్రీం కోర్టు జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని నిరాకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించిన కార్యనిర్వాహకులను బాధ్యులను చేయడంలో సుప్రీం కోర్టు వైఫల్యాన్ని తేటతెల్లం చేసింది. అంతేకాక రాజ్యాంగం పట్ల ప్రజల విశ్వాసాన్ని కూడా సుప్రీంకోర్టు దిగజార్చింది. ఆర్టికల్ 370 జమ్మూ-కశ్మీర్‌కు సార్వభౌమాధికారాన్ని ఇవ్వలేదు, కానీ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంలో ఇది కీలకమైనది. ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగ రక్షణకల్పించడం అనేది సుప్రీంకోర్టు పేర్కొన్నట్లు కేవలం 'అసమాన సమాఖ్య' అంశం మాత్రమే కాదు, భారత దేశంతో కశ్మీర్ విలీన చరిత్రలో దాని మూలాలు ఉన్నాయి. ఆర్టికల్ 370 వంటి కొన్ని ప్రత్యేక హక్కులను కలిగి ఉన్న అనేక ఇతర రాష్ట్రాలు భారతదేశంలో ఉన్నాయి. కానీ దురదృష్టవశాత్తు సుప్రీం కోర్టు జమ్మూ, కశ్మీర్‌ను మాత్రమే అసమానత సమాఖ్య కేసుగా ప్రకటించింది. ఆపై అసమానతలను సరిదిద్దే పేరుతో, జమూకశ్మీర్ రాష్ట్ర హోదాను రద్దుచేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించి కేంద్ర ప్రభుత్వ చర్యలను విస్మరించింది. జమ్మూ -కశ్మీర్‌ను రాష్ట్రంగా ఏర్పాటు చేసి నాలుగేళ్లు గడిచినా శాసనసభ ఎన్నికలు జరగకపోవడం మౌఖిక హామీ ఆధారంగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దోషిగా ప్రకటించడం దుర్భష్టకరం. ఈచర్య రాజ్యాంగ ఔచిత్యాన్ని విస్మరించింది. రాజకీయ ప్రతిపక్షాన్ని, ప్రాథమిక హక్కులను అణచివేసే కశ్మీర్ లోయ నమూనా ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని తోసిపుచ్చేందుకు ఉపయోగించబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ముందుముందు మరింత పేట్రేగిపోతుంది. ఈ ఆర్టికల్ కశ్మీర్‌కు స్వతంత్ర హోదా కలిపిస్తుంది. రక్షణ, విదేశాంగ వ్యవహారాల్లో మినహా ఈరాష్ట్రానికి సంబంధించి ఏ చట్టం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఆరాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే చేయాల్సి వుంటుంది. కానీ అలాంటి ప్రక్రియ యేదీ లేకుండా కేంద్రం ఏకపక్షంగా ఈ ఆర్టికల్‌ను రద్దుచేసింది. పైగా అక్కడ ప్రజా ప్రభుత్వమేదీ లేని సమయాన్ని, రాష్ట్రపతి పాలన ద్వారా తమనియంత్రణ కొనసాగుతున్న సమయాన్నీ ఒక అవకాశంగా తీసుకుని ఈ చర్యకు తెగబడింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా చేయడానికి సన్నాహంగానే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి ఈ దుర్మా




ర్గానికి ఒడిగట్టింది. కానీ సుప్రీంకోర్టు ఇవేవీ పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ప్రభుత్వమే లేనప్పుడు ఇక అనుమతులకూ, అభిప్రాయలకూ ఆస్కారమే లేదన్నట్లుగా వ్యవహరించడం న్యాయమేనా? ఈ ఆర్టికల్ ద్వారా కశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. అయితే ఇవన్నీ సుప్రీం ధర్మాసనం గమనంలో ఉన్నాయో లేవో తెలియదు గానీ ఇకపై దేశంలోని అన్ని రాష్ట్రాల వలనే జమ్మూ కశ్మీర్ కూడా అతి తన తీర్పులో వ్యాఖ్యానించింది. దీంతో 371 అధికరణం ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో పాటు దాఖలు పడిన హక్కులు కూడా కశ్మీర్‌లకు లేకుండాపోతాయా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. బ్రిటిష్ ఇండియా రూపుదిద్దుకున్న జాతీయ ఆకాంక్షలతో గానీ జాతీయోద్యమ ఆదర్శాలతోగానీ, రాజ్యాంగ రూపుకల్పనా ప్రక్రియతోగానీ ఏమాత్రం సంబంధం లేనిశక్తులు నేడు దేశాన్ని పాలిస్తున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం భావనకు విరుద్ధంగా హిందూ రాష్ట్ర భావనను ప్రాచుర్యంలోకి తెచ్చిన సావర్కర్, హెగ్డేవార్ గోల్వాల్కర్ వంటి వారు అప్పట్లో తమ ప్రజల మద్దతును కూడగట్టుకోలేకపోయారు. గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మౌలానా అబుల్ కలామ్ అజాద్, భగత్ సింగ్, కమ్యూనిస్టులు అనేక అంశాలలో భిన్నాభిప్రాయాలు కలిగి ఉన్నప్పటికీ స్వాతంత్ర్యానంతరం భారత దేశం ఒక ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద దేశంగా, ఆధునిక, నాగరిక శాస్త్రీయ వివేచనగల సమాజంగా వుండాలని గట్టిగా భావించారు. మహమ్మదాలీ జిన్నా, సావర్కర్ ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతాన్ని వారు గట్టిగా ఎదుర్కొన్నారు. బ్రిటీష్ పాలకుల విభజించి పాలించే కుటీల నీతిని ప్రతిఘటించారు. దేశ విభజన తప్పని పరిస్థితుల్లో జాతీయ నాయకత్వం విభజన గాయాలను త్వరితగతిన మాన్పే ప్రయత్నం చేసింది. స్వదేశీ సంస్థానాలలోని ప్రజా పోరాటాలను జాతీయోద్యమం గట్టిగా బలపర్చింది. సంస్థాన పాలకుల అభిప్రాయాల కంటే స్థానిక ప్రజల అభిప్రాయాలకే విలువ ఇవ్వాలని ఒక మౌలిక సూత్రానికి నాయకత్వం ప్రాధాన్యం ఇచ్చింది. 1935భారత చట్టం, 1947భారత స్వాతంత్ర్యచట్టం, రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలు, రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణలు నాటి పరిస్థితులను తేటతెల్లంచేస్తాయి. జాతీయోద్యమ నాయకత్వపు ఆలోచనలను, అవగాహనలను ఆ నేపథ్యంలో పరిశీలించాల్సి వుంటుంది. అయితే అప్పట్లో సమాజాన్ని ఒప్పించడంలో విఫలమైన హిందూ రాష్ట్రవాదులు అనంతర కాలంలో నిర్వహిస్తూ వచ్చారు. ముఖ్యంగా జమ్మూ-కశ్మీర్ విషయంలో జాతీయోద్యమ నేతల వైఖరులను వక్రీకరించారు. నేతలమధ్య లేనిపోని వైరుధ్యాలను సృష్టించారు. వారిని నేరస్థులుగా చూపించారు. 370 అధికరణాన్ని బూచిగా చిత్రీకరించారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా వుండటానికి 370అవకాశం కల్పించిన వాస్తవాన్ని తల్లకిందులుగా ప్రచారం చేస్తూ వచ్చారు. ఇప్పటికే 370ను రద్దు చేసిన కేంద్రం నేడు వేలాది మంది రాజకీయ నేతలను నిర్బంధించి, వార్తా, ప్రసారాల సాధనాలను చివరకు న్యాయస్థానాల్ని కూడా నియంత్రించి, కమ్యూనికేషన్ వ్యవస్థలను బంద్‌చేసి, కశ్మీర్‌లో నేడు అంతా సవ్యంగానే వుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వచర్యలు సమస్యను మరింత సంక్లిష్టం చేసింది. ప్రజల మనోగతాన్ని గౌరవించాలన్న జాతీయోద్యమ ఆదర్శాన్ని నేటిపాలకులు తుంగలో తొక్కారు. ప్రజాభిప్రాయాన్ని సైనిక బలం ద్వారా అణచడానికి చూస్తున్నారు. ఇటువంటి చర్యల ద్వారాసమస్య పరిష్కారంకాదు. ఆపేరుతో మరిన్ని భావోద్వేగాలను సృష్టించడం, నియంతృత్వాధికారాలను కేంద్రీకృతం చేసుకోవడం, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చడం లక్ష్యంగా పాలకులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పాలకుల కుట్రలను, తప్పుడు ప్రచారాలను ఎదిరించి, భారత రాజ్యాంగ మౌలిక భావనలను రక్షించుకోవడం మనముందున్న తక్షణ కర్తవ్యం. ●

# రామమందిర ప్రారంభోత్సవానికి వామపక్షాలు దూరం

## స్పష్టత లేని కాంగ్రెస్ ధోరణి అద్వానీ, జోషిల హాజరుపై సందేహాలు




**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** అయోధ్యలోప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు నేతలు వెళ్లకూడదన్న నిర్ణయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా వామపక్షాలకు చెందిన నాయకులు అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం అధికార బిజెపి వాడుకుంటున్నదని మతాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం వీలుకాదని అన్నారు. వీరంతా కూడా రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలను తిరసనకరించారు. సిపిఎం నాయకురాలు బృందాకారత్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాను సారం ఈ కార్యక్రమానికి వెళ్లకూడదని నిర్ణయిం చినట్లు తెలిపారు. మతపరమైన విశ్వాసాలు ఎవరికైనా ఉంటాయని అయితే రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె పేరొనకన్నారురు. మతా న్ని రాజకీయాఆలకు ఆయుధంగా వాడుకోవడాన్ని తమ పార్టీ వనయతిరేకిస్తుందని కారత్ తెలిపారు. ఈవిమర్శలపై కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మాట్లాడుతూ ఆహ్వానాలు అందరికీ పంపిం చామని, అయితే రాముడి నుంచి పిలుపు వచ్చిన వారంతా వస్తారని అన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కపిల్‌సిబాల్‌మాట్లాడుతూ రాముడు తన గుండెల్లో ఉన్నాడని, అందువల్ల తాను ఈ వేడుకకు అత్యవసరంగా వెళ్లాలని భావించడంలేదని, ఎన్నికలకు ముందు బిజెపి తన బలప్రదర్శనకోసమే ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిందన్నారు. రాముడు ప్రవచించిన సత్యాన్వేషణ, సర్వమత సహనం, త్యాగం, పరస్పర గౌరవం బోధించాడని, అయితే ఆచరణలో ప్రస్తుతం వాటికి విరుద్ధంగా నడుస్తున్నారని ఎద్దేవాచేసారు. సిపిఐ పార్టీ కూడా రామమందిర కార్యక్రమానికి హాజరుకావడంలేదని ప్రకటించింది. మతపరమైన కార్యక్రమాలను రాజకీయాలకు ముడిపెట్టడం, ఎన్నికలకోసం బలప్రదర్శనగా ఉందని అందుకే తమ పార్టీ హాజరుకావడంలేదని ప్రకటించారు. దీనిపై మహారాష్ట్ర డిపూనయటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ మీకు ధైర్యం ఉంటే అయోధ్యకు రావాలని వస్తే మేం మందిర ప్రాశస్త్యాన్ని స్వయంగా చూపిస్తామని అన్నారు. అయితే ఈకార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, ఆధిర్‌రంజన్‌చౌదరి వంటిసీనియర్లు వస్తారా లేదా అన్నదే ఇపుడు చర్చ నడుస్తోంది. రామమందిర ట్రస్టు మాత్రం అందరికీ ఆహ్వానాలు పంపించింది. ఆధిర్‌రంజన్ చౌదరి, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌లకు ఆహ్వా నాలు వెళ్లాయి. అయితే రాహుల్ గాంధీకి ఆహ్వా నం ఉందా అన్నది తెలియరాలేదు. ఒకవేళ పార్టీ కనుక హాజరయితే పార్టీకి పట్టుకొమ్మలుగా ఉన్న మైనార్టీలు దూరం అవుతారన్న భయం కూడా ఉంది. ప్రత్యేకంచి ముస్లిం ఓటుబ్యాంకు దెబ్బతిం టుందని, 80 ఎంపిస్థానాలున్న రాష్ట్రంలో తీవ్రప్ర భావం చూపిస్తుందని భావిస్తున్నారు. దేశ జనాభాలో 20శాతం వరకూ వారే ఉన్నారు. ఆహ్వానాలు అయితే వచ్చాయని అయితే పార్టీ వైఖరి ఏమిటన్నది జనవరి 22వ తేదీనే స్పష్టం అవుతుందని సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ అన్నారు. సీనియర్‌నాయకుడు దిగ్విజయ్‌సింగ్ మాట్లాడుతూ అభ్యంతరం ఏముం టుందని, సోనియా వెళతారు లేదా ఒక ప్రతినిధి బృందం వెళుతుందనిఅన్నారు. ఆనాడు అయోధ్య రామమందిర నిరానమణంకోసం అవిరళంగా కృషిచేసిన ఎల్‌కె అద్వానీ, మురళీమనోహార్ జోషి లకు ఆహ్వానాలు వెళ్లాయా లేదా అన్నది ట్రస్టు కూడా ధృవీకరించడంలేదు. ఈ ఇద్దరు వృద్ధనే తలను బిజెపి తీవ్రస్థాయిలో అవమానిస్తోందన్న వాదన కూడా లేవనెత్తారు. అయితే విశ్వహిందూ పరిషత్ నేతలు మాత్రం స్పందించారు. ఆహ్వా నాలు పంపించామని వారు వస్తారా లేదా అన్నది స్పష్టత లేదని వెల్లడించింది. విహెచ్‌పి తన ప్రకటనలో ఇద్దరు సీనియర్లు తప్పక వచ్చేందుకు కృషిచేస్తామని చెప్పారని వెల్లడించింది. మొత్తంగా చూస్తే అయోధ్యరామమందిర ప్రారంబోత్సవం వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఓటుబ్యాంకు మైలేజి కోసమేనన్నది ప్రతిపక్షాల విమర్శగా ఉంది.

## ఒకదానితో ఒకటి ఢీ కొని ఆరు వాహనాలు దగ్ధం ముగ్గురు సజీవ దహనం

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. ఓ ట్రక్కు అదుపు తప్పి ముందున్న వాహనాల పైకి దూసు కెళ్లింది. దీంతో ఒకదానితో ఒకటి ఢీకొన్ని వాహనాల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ట్రక్కుతోపాటు మరో ఐదు వాహనాలు దగ్ధమ య్యాయి. ముగ్గురు సజీవ దహనమయ్యారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, థార్ జిల్లాలోని ఆగ్రా-ముంబై జాతీయ రహదారిపై ఓ ట్రక్కు బ్రేక్ ఫెయిలై అదుపు తప్పింది. ముందున్న ఐదు వాహనాలపైకి దూసు కెళ్లింది. వెంటనే మంటలు వ్యాపించడంతో ఆరు వాహ నాలు కాలి బూడిదయ్యాయి. మంటల్లో చిక్కుకుని ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచా రం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షత గాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నెతన్యాహుకు చేదు అనుభవం



**టెల్అవీవ్, డిసెంబరు 26:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలై 80 రోజులు దాటింది. ఇప్పటికీ హమాస్ చెరలో ఉన్న బందీలు ఇంకా విడుదల కాలేదు. మరోపక్క ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రత్యేక పార్లమెంటరీ సెషన్‌లో మాట్లాడారు. అయితే బందీల కుటుంబాల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొన్నారు. నెతన్యాహు మాట్లాడుతున్న సమయంలో పార్లమెంట్ గ్యాలరీలో ఉన్న బందీల బంధువులు ఆందోళనకు దిగారు. బందీల ఫోటోలు, పేర్లు ఉన్న పోస్టర్లు, ప్లకార్డులను ప్రదర్శించారు. బందీలను విడిపించేందుకు మరింత సమయం కావాలని నెతన్యాహు చెప్పగా, వారంతా సమయం లేదని కేకలు వేశారు. ఇప్పుడే! ఇప్పుడే! అంటూ నినాదాలు చేశారు. 'మీరు వారిని తిరిగి తీసుకువస్తారని మేం నమ్ముతున్నాం', 'అక్కడ మీ బిడ్డలే ఉంటే ఏం చేసేవారు?' 'ఇప్పటికే 80 రోజులు గడిచాయి. ఒక్కో నిమిషం నరకంలా అనిపిస్తుంది' అని ప్లకార్డుల ద్వారా ఆ కుటుంబాలు తమ ఆవేదనను వెళ్లగక్కాయి. వారిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపడుతూనే ఉందని ఈ సందర్భంగా నెతన్యాహు వెల్లడించారు. 'నేను ఇప్పటికే బందీల కుటుంబాలతో సమావేశం అయ్యాను. వారి బాధలు విన్నాను. ఈ పవిత్ర మిషన్ మనల్ని ఏకం చేసింది' అని అన్నారు. మధ్యలో యుద్ధానికి స్వలనవ విరామాలు ఇవ్వడంతో కొంతమంది బందీలు విడుదలైన విషయం విదితమే. ఇప్పటికే 129 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఈ ప్రసంగానికి ముందునెతన్యాహు గాజాలో పర్యటించారు. యుద్ధానికి విరామం ఇస్తారంటూ మీడియాలో వస్తోన్న ఊహాగానాలను కొట్టిపా రేశారు. తాము యుద్ధాన్ని ముగించడం లేదని స్పష్టం చేశారు. సైనికపరంగా ఒత్తిడి ఉంటేనే, బందీల విడుదల సాధ్యమవుతుందన్నారు. హమాస్ అంతంకాకుండా శాంతి ఉండదని వ్యాఖ్యానించారు.

# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ





**ఇస్లామాబాద్, డిసెంబరు 26:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నిక లకు సిద్ధమవుతోంది. వచ్చే యేడాది ఫిబ్రవరిలో అక్కడ జాతీయ అసెంబ్లీతో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ పోటీ చేస్తుండడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బునేర్ జిల్లా నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె-25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలుచేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్య ర్థులు ఉండాలంటూ పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లాలోని జనరల్ స్థానం నుంచి డాక్టర్ సవీరా పరానకశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె-25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్యర్థులు ఉండాలంటూ పాకి స్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లా లోని జనరల్ స్థానం నుంచి పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టిక్కెట్‌పై సవీరా పోటీ చేస్తున్నారు. బునేర్ నుంచి సార్వత్రిక ఎన్నికలకు పోటీ చేస్తున్న తొలి మహిళ కూడా ఈమే కావడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీ నుంచి సవీరా పర్కాశ్ 2022లో ఎంబిబిఎస్ పూర్తిచేశారు. ఆమె తండ్రి ఓం పర్కాశ్ రిటైర్డ్ డాక్టర్. గత 35 యేళ్లుగా ఓం పర్కాశ్, బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సభ్యుడిగా వ్యవ హరిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సవీరా కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె, బునేర్‌లో పిపిపి మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 28,600 మంది పోటీ చేస్తుండగా, ఇందులో దాదాపు 3వేల మంది మహిళలున్నారు. అయితే హిందూ కమ్యూనిటీకి చెందిన ఏకైక మహిళ సవీరానే. ముస్లిం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న బునేర్ నుంచి ఆమె పోటీ చేస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఆమెకు పలువురు హక్కుల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మద్దతు ప్రకటిస్తున్నారు.

## ఉత్తరాఖండ్‌లో కూలిన ఇటుకబట్టీ గోడ ఆరుగురు కూలీలు దుర్మరణం మరికొందరికి గాయాలు

**రూర్కీ, డిసెంబరు 26:** ఉత్తరాఖండ్ లోని రూర్కీలో మంగళవారం ఘోర విషాదం జరిగింది. లహబోలి గ్రామంలో ఇటు కబట్టీ గోడ కూలి బట్టీ కార్మికులు ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. గోడ శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం బట్టీలో ఇటుకలు నింపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానిక యంత్రాంగం, పోలీసులు రంగంలోకి దిగారు. జెసిబి సాయంతో శిథిలాలను తొలగిస్తున్నట్లు అధికారులు తెలి పారు. వైద్య సహాయక బృందం కూడా ఘట నాస్థలికి చేరుకుంది.



## జెడియులో కీలక పరిణామం

# అధ్యక్షపదవికి లలన్‌సింగ్ గుడ్‌బై!

**పాట్నా,డిసెంబర్ 26:** బీహార్‌లోని అధికార పార్టీ జనతాదళ్-యునైటెడ్ కీలక రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. పార్టీ అధ్యక్షపదవికి లలన్ సింగ్ మంగళవారం రాజీనామా చేశారు. జేడీయూలో కీలక వ్యక్తిగా పేరున్న లలన్‌సింగ్ తన రాజీనామా పత్రాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు పంపినట్టు పార్టీ వర్గాల సమాచారం. పార్టీ కార్యాచరణపై రాజకీయ చర్చలు జరగనున్నట్టు ఊహాగాలు వినిపిస్తున్న నేపథ్యంలో పార్టీ పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రాజీనామాను నితీశ్ వెంటనే ఆమోదించలేదని తెలుస్తోంది. దీనివెనక ఇతమిత్థమైన కారణం ఏమిటనేది కూడా ఇంకా తెలియలేదు. పార్టీలో అంతర్గతంగా చిక్కులు తలెత్తి ఉండవచ్చని, ఈ పరిణామంతో బీహార్ రాజకీయ ముఖచిత్రంలో అస్థిరత తలెత్తే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనావేస్తున్నారు. ఈ నెల 29న జేడియూ కీలక సమావేశం జరుగనున్నందున లలన్‌సింగ్ ఆమోదంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్‌ను పార్టీ చీఫ్ పదవినుంచి తప్పించే అవకాశం ఉందని వినిపించింది. అతని స్థానంలో స్వయంగా ఆ బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. పార్టీలో అంతర్గత వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు లలన్‌ను తప్పించాలని నితీష్ సన్నిహితులు ఆయనకు సూచించారని కూడా చెబుతున్నారు. కాగా, లలన్ ప్రవర్తనపై నితీష్‌కుమార్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్, ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు లలన్ సింగ్ దగ్గరవుతుండటం నితీష్ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్జేడీ టికెట్‌పై ముంగెర్ నుంచి పోటీ చేసే విషయాన్ని ఆయన పరిశీలిస్తున్నారనే సంకేతాలువెలువడటం మరోకారణమని అంటున్నారు. పార్టీ జాతీయ స్థాయి ఆకాంక్షలకు అనుగుణంగా 'ఇండియా'కూటమి సభ్యులను సమన్వయ పరచడంలో లలన్ సింగ్ విఫలమ య్యారనే ఆరోపణలపై నితీష్ అసంతృప్తితో ఉన్నారు. కాగా, నాయకత్వంలో మార్పులు జరుగనున్నాయనే ఊహాగానాలే నిజమైన పక్షంలో లలన్ సింగ్ ఇతర పార్టీల నేతలతో చేతులు కలిపే అవకాశం లేకపోలేదని అంటున్నారు. జార్జి ఫెర్నాండెజ్, శరత్‌యాదవ్, ఆర్సీపీ సింగ్, ఉపేంద్ర కుష్వాహా, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వంటి నేతలతో ఆయన చేతులు కలిపే అవకాశం ఉంది. అదే జరిగితే బీహార్ రాజకీయ ముఖచిత్రంలో కీలకమార్పులు జరిగే అవకాశాలున్నాయని రాజకీయ పండితులు చెబుతున్నారు.

# రూ. 200 కోట్లు దాటిన శబరిమల ఆదాయం

## 39 రోజుల్లో 31 లక్షల మంది అయ్యప్ప దర్శనం



**తిరువనంతపురం, డిసెంబరు 26:** కేరళలో అయ్య ప్పనెలవైన శబరిమలకు భక్తులు పోటెత్తు తు న్నారు. గత కొన్ని రోజుల నుంచి శబరిగిరులు మొత్తం అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. అంచనాలకు మించి వస్తున్న భక్తులతో అక్కడి పోలీసులు, దేవస్థానం అధికారులు కూడా వారిని నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. అయితే ఈ యేడాది అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన వారితో శబరిమల ఆదాయం రూ. 200 కోట్లు దాటింది. 39 రోజుల క్రితం ప్రారంభమైన అయ్యప్ప దర్శ నాల్లో భాగంగా ఇప్పటివరకు 31 లక్షల మంది శబరిమల అయ్యప్పను దర్శించు కున్నట్లు ఆలయ బోర్డు వెల్లడించింది. ఈసారి మండల విరక్కు సందర్భంగా అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శబరిమల ఆలయ ఆదాయం రూ. 200 కోట్లు దాటినట్లు ఆలయ వ్యవహారాలు చూసుకునే ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు తాజాగా వెల్లడించారు. గత 39 రోజుల్లో రూ. 204.30 కోట్ల ఆదాయం వచ్చి నట్లు తెలిపింది. ఇందులో కానుకల రూపంలో రూ. 63.89 కోట్లు రాగా.. అరవన ప్రసాదం ద్వారా రూ. 96.32 కోట్ల ఆదాయం ఆలయానికి వచ్చిందని తెలిపింది. అయితే కానుకల రూపంలో వచ్చిన ఆదాయం లెక్కింపు ఇంకా పూర్తి కాలేదని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పిఎస్ ప్రశాంత్ వెల్లడించారు. అయితే లెక్కింపు ఇంకా కొనసాగుతోందని.. అది పూర్తయితే ఆదాయం మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇక అప్పం ప్రసాదం ద్వారా రూ. 12.38 కోట్లు వచ్చినట్లు ప్రశాంత్ తెలిపారు.

ఇక ఈ మండల విరక్కు పూజ కాలంలో డిసెం బరు 25వ తేదీనాటికి 39 రోజుల్లో 31,43,163 మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు వెల్లడించింది. ఆదివారం ఒక్కరోజే 1.12 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించు కున్నారని తెలిపింది. ఇక ఇప్పటివరకు 7,25,049 మందికి ఉచిత భోజనం పెట్టినట్లు తెలిపారు. ఇక బుధవారం రాత్రి 11 గంటలకు ఆలయాన్ని మూసివేయనున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు తెలిపింది. ఆ తర్వాత మరకవిలక్కు పండుగ కోసం మళ్లీ ఈ నెల 30న శబరిమల ఆలయాన్ని తెరవనున్నట్లు స్పష్టం చేసింది. ఇక జనవరి 15వ తేదీ మకర జ్యోతి పూర్తయ్యే వరకు ఆలయాన్ని తెరిచి ఉంచనున్నట్లు పేర్కొన్నారు. మరో వైపు రోజురోజుకూ శబరి మలలో భక్తుల రద్దీ పెరుగు తుండటంతో కేరళ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్పను దర్శిం చుకు నేందుకు వచ్చే భక్తులకు తాగునీరు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని కేరళ డిజిపిని ఆదేశించింది.

## పుల్వామా సెక్టార్‌లో భారీ ఎత్తున పేలుడు సామగ్రి స్వాధీనం

### ముగ్గురు ఉగ్ర సానుభూతిపరుల అరెస్టు

**శ్రీనగర్, డిసెంబరు 26:** జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా సెక్టార్‌లో ఆర్మీ జమ్ము పోలీస్‌ల సంయుక్త ఆపరేషన్‌లో భారీ ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టుచేసారు. పంజు, గామిరాజ్ ప్రాంతాల్లో జరిపిన సోదాలు, తనిఖీల్లో పెద్ద ఎత్తున బుల్లెట్లు ఇతర పేలుడు సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. నిర్దిష్టమైన సమాచారం రావడంతో కాసో ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆర్మీ ట్వీట్‌చేసింది. పంజు, గామిరాజ్‌లలో ఈ సామగ్రి లభించిందని అన్నారు. శ్రీనగర్ కేంద్రంగా ఉన్న చినార్ కార్ప్సు ఈ దాడుల్లో పాల్గొన్నాయి. ఆర్మీ, పోలీసులు ఇద్దరూ కూడా అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు తేలింది.

## అరేబియా సముద్రంలో దాడికి గురై భారత్ చేరుకున్న నౌక



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** అరేబియా సముద్రంలో దాడికి గురైన ఇండియన్ షిప్ భారత్‌కు చేరుకుంది. దాడికి గురైన వ్యాపార నౌక ఎంవిలో విచారణ చేపట్టారు. భారత నౌకాదళానికి చెందిన పేలుడు పదార్థాలపై విస్తృత విచారణ చేపట్టిన అధికారులు తాజాగా మరింత సమాచారం కోసం ఫోరెన్సిక్, సాంకేతిక విశ్లేషణ చేపట్టామని నౌకాదళా ధికారులు వివరించారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐసిజిఎస్ విక్రమ్ రక్షణలో, ఎంవి కెమ్ ప్లూటో ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. ఓడపై దాడి ఎలా జరిగిందనే దానిపై భారత కోస్టుగార్డ్, ఇండియన్ నేవీ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. నౌకపై దాడి చేసేందుకు ఉపయోగించిన క్షిపణినా లేక డ్రోనా అనే విషయాన్ని గుర్తించేందుకు ఏజెన్సీలు ప్రయత్నిస్తాయి. నౌకలో లభ్యమైన పేలుడు పదార్థాలు, శకలాలను బట్టి ఇది ఖచ్చితంగా డ్రోన్ దాడేనని భావిస్తున్నారు. నౌకాదళానికి చెందిన నేవల్ ఎక్స్‌ప్లోజివ్ ఆర్డినెన్స్ డిస్పోజల్ స్పెషలిస్ట్ నౌకను క్షుణ్ణంగా పరిశీలించారని, తదుపరి విచారణ కొనసాగుతోందని నౌకాదళం తెలిపింది. డిసెంబర్ 24న పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైళ్ల దూరంలో ఈ నౌకపై దాడి జరిగింది. ఈ దాడి కారణంగా నౌకలో పేలుడు, మంటలు సంభవించాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ సమయంలో ఓడలో 21 మంది ఇండియన్ స్టాఫ్ ఉన్నారని తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన సమాచారమందుకున్న భారత నౌకాదళం, యుద్ధనౌకలు ఆ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టి నౌకను ఇండియాకు తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఈ ప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచిందని రక్షణ అధికారులు తెలిపారు. నావికాదళం మూడు యుద్ధనౌకలు ఐఎన్ఎస్ మోర్ముగావ్, ఐఎన్ఎస్ కొచ్చి, ఐఎన్ఎస్ కోల్‌కతాను కూడా మోహరించింది. పి 81 లాంగ్ రేంజ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా సేవలో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## ప్రధానిగా ఖర్గే పేరుతో ఇండియా కూటమిలో చీలిక!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఇండియా కూటమి తరఫున పిఎం అభ్యర్థిపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1977 నాటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిపై పేరు ఖరారు చేయకుండానే ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనే అంశంపై శరద్ పవార్ స్పం దించారు. 1977 ఎన్నికల్లో విజయం సాధిం చిన తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధానిగా అయ్యారు. ప్రధాని అభ్యర్థి పేరును ముందే ప్రకటిం చకున్నా ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ప్రజలు మార్పును కోరుకున్నారు. కొత్త వ్యక్తులు ప్రధానిగా అయ్యారు అని పవార్ తెలిపారు. అయితే ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా కొన్ని పార్టీలు ఇప్పటికే సూచించాయి. శరద్ పవార్ వ్యాఖ్యలపై బిజెపి అధికార ప్రతి నిధి షెహాబాద్ పూనావాల స్పందించారు. దీదీ పేర్కొన్న ప్రధాని అభ్యర్థిపై కాంగ్రెస్ కూడా సం తోషంగా లేదని అన్నారు. ఇండియా కూటమిలో చీలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.

# కర్ణాటకలో 5.30లక్షల మంది నిరుద్యోగులకు యువనిధి

## పథకాన్ని ప్రారంభించిన సిఎం సిద్దరామయ్య





బెంగళూరు విధానసౌధలో యువనిధి పథకాన్ని ప్రారంభిస్తున్న సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు,డిసెంబర్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో యువ పట్టభద్రులకు నిరుద్యోగ భృతిని ఇచ్చే యువనిధి పథకాన్ని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రారంభించారు. బెంగళూరు విధానసౌధ బ్యాంక్వెట్ హాల్లో రాష్ట్ర కౌశల్యఅభివృద్ధి, జీవనోపాయ శాఖ ఏర్పాటుచేసిన సభలో సిఎం మాట్లాడారు. ఏటా 5లక్షల37వేలమందికి నిరుద్యోగ భృతిని ఇచ్చేందుకు ప్రభుత్వం యువనిధి పథకాన్ని జారీచేస్తోందని తెలిపారు. 2023మార్చిలో వివిధ కాలేజీలనుంచి బయటకు వచ్చిన 3లక్షల 20వేలమంది పట్టభద్రులు 1.17లక్షలమంది డిప్లమోదార్లకు ఈ పథకం అన్వయిస్తుంది. వీరికి తలా 3వేలరూపాయలు, 1500 రూపాయలు భృతిగా వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తామని సిఎం చెప్పారు. కళాశాలల నుంచి బయటకు వచ్చి ఆరునెలలు గడిపి నిరుద్యో గులుగా ఉన్న యువతీ యువకులు రెండు సంవత్సరాల పాటు భృతిని పొందుతారని చెప్పారు. ఈమధ్యలో సదరు రిజిస్టర్ చేసిన యువతీ యువకులకు ప్రభుత్వం వివిధ ట్రేడ్లలో ట్రయనింగ్ ఇప్పించి ఉద్యోగాలు కూడా కల్పించనుందని సిఎం ప్రకటించారు. యువనిధి పథకం ద్వారా ప్రభుత్వం నెలకు 356కోట్ల రూపాయలను యువకుల బ్యాంకు ఖాతాల్లో వేస్తుందని చెప్పారు. రెండు సంవత్సరాల్లో దీనిద్వారా 10లక్షలమంది లబ్ధి పొందనున్నారని చెప్పారు. యువనిధి పథకం జారీతో తమ ప్రభుత్వం 5గ్యారంటీ స్కీంలను విజయవంతంగా అమల్లోకి తెచ్చిందన్నారు. కర్ణాటక సర్కారు వివిధ గ్యారంటీ పథకాలను ప్రకటించి అమలుచేస్తే రాజ్య ఖజనా దివాలా తీస్తుందని ప్రధాని మోడీ ఇటీవల ఛత్తీస్‌ఘడ్, రాజస్తాన్ ఎన్నికల సభలో ఆరోపించారు. మా ప్రభుత్వం వీటికి 39వేలకోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించి అమలుచేసింది. ఎక్కడ మా ప్రభుత్వం దివాలా తీసిందో ప్రధాని చెప్పాలని నిలదీశారు. మీరు గత పది సంవత్సరాల్లో ఏటా 2కోట్ల ఉద్యోగాలు అన్నారు. ఏదీ ఎక్కడా జారీ కాలేదని సిఎం విమర్శించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డికె. శివకుమార్, కౌశల్యఅభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్, మంత్రులు ప్రియాంక్ ఖర్గే, డాక్టర్ ఎంసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌నేతలతో కాంగ్రెస్ హైకమాండ్ సమీక్షలు

### ఖర్గే, రాహుల్‌ను కలిసిన పార్టీ నాయకులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** జమ్ముకాశ్మీర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసి చర్చలుజరిపారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం చేసే కార్యాచరణతోపాటు జమ్ము కాశ్మీర్‌లో పార్టీ పరిస్థితి అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చలుజరిపారు. రాహుల్, ఖర్గేలతోపాటు సంస్థాగత వ్యవహారాల కారనయదర్శి కెసి వేణుగోపాల్‌కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారని సమాచారం. 370వ అధికరణం రద్దు తీరును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నేతలు స్పష్టంచేసారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన ప్రత్యేక పరిస్థితులే అక్కడ ఉన్నాయన్నారు.

జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపా లితప్రాంతాలుగా విభజించి వాటికి వచ్చే ఏడాది సెప్టెం బరులో ఎన్నికలునిర్వహించాలని చూస్తోంది. ఈలోపు ఎన్నికల వ్యూహాలు, నియోజకవర్గాల పునర్విభజన, రిజ ర్వేషన్లు వంటివాటిపైనా కాంగ్రెస్ హైకమాండ్ జమ్ము కాశ్మీర్ నేతలతో చర్చలు జరిపింది.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## గ్రామీణ క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసమే క్రీడలు : మంత్రి కారుమూరి



అత్తిలి – డిసెంబర్ 26( ప్రభాత వార్త ):గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ఉజ్వల భవిత కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' మహా క్రీడాయజ్ఞాన్ని తలపెట్టారని రాష్ట్ర పౌర సరఫరాల , వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు తెలిపారు. తణుకు చిట్టూరు ఇంద్రయ్య ప్రభుత్వ కళాశాల నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు మారథాన్ 2కె రన్ మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మంత్రి ప్రమాణం చేయించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం అంతా 'ఆడుదాం ఆంధ్రా' తో క్రీడోత్సాహం ఉప్పొంగుతుందన్నారు. సీఎం ఇంతటి మహా క్రీడాయజ్ఞాన్ని తలపెట్టడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. మన పిల్లలను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడించేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా'ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47రోజుల పాటు ఊరూరా పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. ఇది అందరూ పాల్గొనే గొప్ప పండుగగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. గ్రామస్థాయిలోని ఆణిముత్యాలను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయడం ఒకటైతే, వ్యాయామం, క్రీడల వల్ల ఆరోగ్య సమస్యలు దూరమైపోతాయనేది రెండో ఉద్దేశమని తెలిపారు. ఈ రెండు ప్రధానమైన ఉద్దేశాలను సాధించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ వంక రవీంద్ర, తణుకు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులుగబ్బల తమ్మయ్య, మంగెన సూర్య , చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు , ఇండుగపల్లి బలరామకృష్ణ,నత్తా కృష్ణవేణి , నూకల కనక దుర్గ జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రజలు స్థిరాస్తులను కోల్పోయే భూహక్కుల చట్టం రద్దు చేయాలి - పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల



ప్రభాతవార్త, పాలకొల్లు : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ హక్కుల చట్టం వలన ప్రజలు తమ స్థిరాస్తులను కోల్పోతారని, అటువంటి చట్టం ను వెంటనే ఉపసంహరించుకోవాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో మంగళవారం భూ హక్కుల చట్టం రద్దు కోరుతూ పాలకొల్లు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిమ్మలకు సంఘ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ చట్టం అమలులోకి వస్తే ప్రజలు కష్టార్జితంతో, క్రమతో సంపాదించుకున్న, తరతరాల నుంచి, ముత్తాతల నుంచి ఉన్న ఆస్తులపై హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రధానంగా ఆస్తులను అమ్ముకోవాలన్నా, తాకట్టు పెట్టుకోవాలన్నా, కొనుగోలు చేయాలన్నా రెవెన్యూ అధికారుల ధృవీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు. ప్రజల ఆస్తులను ప్రభుత్వం తన చేతిలోకి లాక్కొని అమ్ముకొనేందుకు, తాకట్టుకు పెడుతుందని ఆరోపించారు. ఈ చట్టంతో ప్రజల ఆస్తులు పట్టాదారు పాస్ పుస్తకం, దస్తావేజులు,టైటిల్ డీడ్, అడంగళ్లు, ఇలా 20 రకాలు రికార్డుల్లో మన పేరు ఉన్నప్పటికీ ఆస్తిపై హక్కు ఉండదన్నారు. ఆస్తిని నిరూపించుకోవాలంటే రెండు సంవత్సరాల లోపు మండల స్థాయి, జిల్లా స్థాయిలో ట్రిబునల్ కోర్టు, రాష్ట్రస్థాయిలో ట్రిబ్యునల్ కోర్టు, చివరగా హైకోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ట్రిబ్యునల్ కోర్టుల్లో రెవిన్యూ అధికారులే ఉంటారని, అందువల్ల అధికార పార్టీ మంత్రులు, నాయకులు చెప్పినట్లుగానే ఆస్తి మీద కాదని చెబుతారన్నారు. మన ఆస్తి ఉంటే రేపో ఆస్తిపై ఫిర్యాదు చేసుకోవాలన్నా పరిస్థితి ఏర్పడుతుందని, రెండేళ్లు గడువు దాటితే కోర్టుకెళ్లే పరిస్థితి ఉండదన్నారు. ప్రజా సమస్యపై పాలకొల్లు న్యాయవాదుల సంఘం ముందుకు రావడం అభినందనీయమన్నారు. భూ హక్కుల చట్టం వలన న్యాయవాదులు, ప్రభుత్వానికి సంబంధించిన సమస్య కాదని ప్రజలకు ప్రభుత్వానికి సంబంధించిన సమస్యగా ప్రజలు పోరాటం చేయాలన్నారు. ఈ సమస్యను టిడిపి, జనసేన అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తలుపుల శ్రీనివాస్, : ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తలుపుల శ్రీనివాస్, కార్యదర్శి వేదాల నాగరాజు, ఉపాధ్యక్షుడు ఎస్ రామలింగేశ్వర రావు, న్యాయవాదులు పామర్తి నగేష్, టివికార్, పాముల చిట్టిబాబు, బండి సుందర రామమూర్తి, చెల్లెం యేసురత్నం, హరగోపాల్, కలవల సత్యనారాయణ, పూర్ణ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు చట్టం పై రాజీ లేని పోరాటం చేయాలి న్యాయవాదులు



నరసాపురం, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని (యాక్ట్27/2023) ను రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదులు మంగళవారం కూడా కోర్టు విధులను బహిష్కరించారు.. అనంతరం ధర్నా ను నిర్వహించారు.. ఈసందర్భంగా సీనియర్ న్యాయవాదులు చేగొండి బాలాజీ, కె.అమరేశ్వర రావు, గోడి సత్యనారాయణ, దొంగ నరసింహారావు, కె.రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త భూ హక్కు చట్టం వల్ల చిన్న సన్నకారు రైతుల భూములు కబ్జా కు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉన్న భూ చట్టాల పరిధిలో ప్రజలు తమ భూములను న్యాయస్థానాల ద్వారా కాపాడుకుంటున్నారని తెలిపారు.. ఈ చట్టం అమలు లోకి వచ్చినట్లయితే ఇప్పటి వరకూ భూమి హక్కు రక్షణ కోసం అమలు లో ఉన్న 30 రకాల భూ చట్టాలు రద్దు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ చట్టం వల్ల భూ హక్కుల నిర్ధారణ కోసం ప్రభుత్వం నియమించే అధికారులను ఆశ్రయించ వలసి వస్తుందన్నారు. దానివల్ల రాజకీయ ప్రాబల్యం పెరిగి సామాన్య రైతాంగం, చిన్న చిన్న కమతాలు కలిగిన భూ యజమానులు కొత్త సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు.. ఈ చట్టాన్ని అమలు చేసినట్లయితే రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు భంగపరచడమే అవుతుందని తెలిపారు. అందువల్ల ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు... ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీమంత్, చెన్నంశెట్టి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి వెంకన్న నాయుడు, చేగొండి గణేశ్వరరావు, గంధం వెంకట సుబ్బారావు, బోడపాటి నారాయణ స్వామి, పోలిశెట్టి బాబ్జీ, పోలిశెట్టి సూరిబాబు, వల్లె దానయ్య నాయుడు, పోలిశెట్టి రఘురామారావు, కొప్పినీడి చిట్టి పద్మజ, కురెళ్ళ సోమశేఖర్, దొంగ సుభాని బాబు, గన్నాబత్తుల వల్లభరావు, బసవా నమశివాయ,కోటిపల్లి శ్రీనివాస మూర్తి, కొమ్మల నారాయణ మూర్తి, పులపర్తి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువ ఉత్తేజంతో ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా : గుడాల గోపి

పోదూరు, డిసెంబర్ 26, ప్రభాత వార్త : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ఉజ్వల భవిత కోసమే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల గోపాలరావు (గోపి )అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సోమవారం పెనుమదం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గ్రామ సర్పంచ్ తానేటి బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ యువతి కోసం తలపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యువత గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పాల్గొనేందుకు ఇంతటి మహా క్రీడాయజ్ఞాన్ని తలపెట్టారు. ఇది క్రీడా చరిత్రలో అతిపెద్ద మైలురాయి. ఒకే తేదీనుండి 34 లక్షల మంది క్రీడాకారులు పోటీపడటం ఎప్పుడూ జరగలేదు. 'ఆడుదాం ఆంధ్రా' ద్వారా మెరుగైన క్రీడాకారులను ప్రోత్సహించి వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నారని అన్నారు.



## మద్దతు ధరలకే పంటను కొనుగోలు చేయాలి -వ్యాపారస్తులతో ప్రజాపంథా భేటీ !



వేల్పూరు,డిసెంబర్ 26 ప్రభాత వార్త ::సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వేల్పూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యాపార సోదరుల సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుల మధ్య చర్చలు జరిపి వరి,పత్తి, మినుము,పెసర,పంటలకు గతం కంటే అదనంగా రేట్లు పెంచి ఈరోజు నుండి కొనుగోలు చేయుటకు వేల్పూరు మండల వ్యాపారస్తులు అంగీకరించారు.( వరి)–1900రూ(పత్తి)–6200/ రూ (పెసర్లు)–7500రూ,(మినుములు)–8000/రూపాయలకి కొనుగోలు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ పెరిగిన మార్కెట్ రేట్ల పెంపు ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ. రామారావు,డివిజన్ నాయకులు సోయం. చంద్రరావు,కట్టం. ముత్యాలరావు, కట్టం. వీరకృష్ణ, పూజేరవి, వ్యాపారస్తులు పాల్గొన్నారు

## రూ 12 కోట్ల ఖర్చుతో క్రీడలకు ప్రోత్సాహం ప్రసాదరాజు



నరసాపురం ప్రభాతవార్త : విజేతీయస్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను మంగళవారం నరసాపురం వైఎన్ కాలేజీ ఆవరణలో ఆర్డీవో అచ్యుత అంబరీష్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, వార్డు ,మండలం, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఐదు విభాగాలుగా ఈ క్రీడా పోటీలు జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు గుంటూరు నుండి ఈ కార్యక్రమమును ప్రారంభించడం జరిగిందన్నారు. యువతకు క్రీడా స్ఫూర్తి నింపడం వారి లోని ప్రతిభను గుర్తించి వెలుగులోనికి తీయటానికి ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమములో పాల్గొని శరీర దారుఢ్యమును పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. క్రీడాకారులకు గ్రామం పట్టణాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన క్రీడలకు యువత దూరంగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, మున్సిపల్ వైస్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, వైఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ కనకారావు, కొప్పెర్తు బర్రె జయరాజు, సతీనిటీఎల్ సురేష్, షేక్ బుల్ మస్తాన్, వై కె ఎస్, మల్లాది బుజ్జి, పతివాడ పద్మ, సోమరాజు దుర్గ భవాని, సిరా కాంతమ్మ, పీ ఈ టీలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర





ప్రభాతవార్త–ఏలూరు / భీమవరం : ఏలూరు పశ్చిమ జిల్లాల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా మొదలైంది. జిల్లా కలెక్టర్లు మంత్రులు ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ ఆటల పోటీలు జరిపారు. ఏలూరు నగరంలోని అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, నగర డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేశీ శ్రీనివాస్, ఎయంసి చైర్మన్ నెరుసు చిరంజీవులు, స్థానిక కార్పొరేటర్ జుజ్జవరపు విజయనిర్మల, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ముందుగా జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, క్రీడా పతకాలను ఆవిష్కరించిన కలెక్టర్, నగర మేయర్, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ జాతీయ గీతాలాపన చేశారు. క్రీడ జ్యోతిని వెలిగించి ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను ప్రారంభించారు. బెలూన్ లు ఎగురవేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులచే ప్రతిజ్ఞ చేయించారు. అక్కడ ప్రదర్శించిన వివిధ క్రీడ వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 47 రోజుల పాటు 625 సచివాలయాల పరిధిలో 1,47,000 మంది ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రికెట్, వాలీ బాల్,ఖో ఖో,కబాడి,బ్యాడ్మింటన్ పోటీల్లో 14,354 టీమ్ లు 7,198 మాచ్ ల్లో పాల్గొంటారన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ యువతను క్రీడల పట్ల ప్రోత్సహించే దిశగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ముఖ్యమంత్రి వై.జగన్ మోహన్ రెడ్డి గొప్ప సంకల్పంతో ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నారన్నారు. ఏలూరు నగరంలో 79 సచివాలయాల పరిధిలో 14,914 మంది క్రీడా పోటీలలో పాల్గొంటున్నారని అన్నారు. విరివిగా తమ ప్రతిభను కనబరచి జిల్లా ప్రాష్టాయిని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారిలో ఉన్న ప్రతిభను చాటాలన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మొదటిసారిగా జరుగుతున్న ఈ స్పోర్ట్స్ టోర్నమెంట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం మొబైల్ గాడ్జెట్ లకు పరిమితమైన యువతను క్రీడామైదానానికి తీసుకువచ్చి క్రీడాస్ఫూర్తిని పెంచే ప్రభుత్వ ప్రయత్నం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడాస్ఫూర్తి కూడా ప్రతీ ఒక్కరిలో ఉండాలన్నారు. క్రీడలలో రాణించిన వారిలో ఎంతో మంది విద్య ఇతర రంగాలలో కూడా ఎంతో ఎత్తుకు ఎదిగారన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారిణి డి. మాధవి మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడాసామర్థ్యం ఇమిడి ఉందని అక్కడ ఎందరో ఆణిముత్యాలు దాగి ఉన్నారన్నారు. గ్రామస్థాయిలో పిల్లలలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు పిఇటిలు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ కృషి చేయాలని అన్నారు. తాను ప్రస్తుతం ఇండియన్ రైల్వేలో కోచ్ గా ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. రంజీ మాజీ క్రికెటర్ ఎఫ్.ఎమ్. రెహమాన్ మాట్లాడుతూ గత 30 ఏళ్లల్లో గ్రామస్థాయి నుంచి క్రీడా టోర్నమెంట్లు నిర్వహించడం చూడలేదని ప్రస్తుతం ఇటువంటి నిర్వహించడం గర్వించదగిన విషయమన్నారు.





**భీమవరంలో ....** క్రీడల పట్ల యువతకు మక్కువ పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ అన్నారు. మంగళవారం స్థానిక అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు ఏర్పాటుచేసిన "ఆడుదాం ఆంధ్రా" మారథాన్ ర్యాలీని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ మాట్లాడుతూ మొత్తం ఐదు క్రీడా పోటీలలో ఈనెల 26 నుండి 47 రోజులపాటు సచివాలయాల పరిధిలో, మండల పరిధిలో, నియోజకవర్గ పరిధిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున వినూత్న రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు.

# సంఘటిత భావానికి క్రీడలు ఉపయోగపడతాయి



ఆగిరిపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త : ఆగిరిపల్లి ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం వైసీపీ నాయకులు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల్లో మాణిక్యాలను వెలికితీయుడం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో ఆటలు నిర్వహించి క్రీడాకారులలో ఉన్న ప్రతిభను బయటకు తీయడం జరుగుతుందని ఈ కార్యక్రమం చేపట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ నరసింహారావు జిల్లా పార్టీ కార్యదర్శి మద్దా హరిబాబు, జెడ్పిటీసీ ఎన్ని భోయిన వీరబాబు ఎంపీపీ గొల్ల అనూష ఇస్సాకు సర్పంచ్ లక్ష్మి నాయకులు నాగిల్ మీరా వాకాసేశ్వర రావు హనుమంతరావు స్పెషల్ ఆఫీసర్ ఆర్ సత్యనారాయణ రాజు ఎంపీడీ శంకర్రావు ఎమ్మార్వో ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. క్రీడా ప్రాంగణంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు వైద్యాధికారి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలోమెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.



## విశ్వాసనీయత లేని సీఎం జగన్మోహన్ రెడ్డి - ముద్ర బోయిన



నూజివీడు, డిసెంబరు26 ప్రభాతవార్త: రాష్ట్రంలో విశ్వాసనీత లేని సీఎం జగన్మోహన్ రెడ్డి అని టిడిపి ఇంచార్జ్ వెంకటేశ్వరరావు అన్నారు. తన అవసరాల కోసం ఎవరినైనా మోసగించగల సమర్ధుడు జగన్ రెడ్డి అన్నారు. అమరావతిలోని ఇల్లు కట్టుకుంటున్నాను , అమరావతి రాజధాని బ్రహ్మాండంగా కడతాను అన్న జగన్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. అక్క చెల్లెమ్మలకు మద్య నిషేధాన్ని కానుకగా ఇస్తానన్న వాడు ఆ మద్యంపై వచ్చే ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టాడన్నారు. కల్తీ మద్యం ఇచ్చి అక్క చెల్లెమ్మల పుస్తెలను తెంచుతున్నాడని , మరోవైపు సిపిఎస్ రద్దు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగులను చివరకు తాను నియమించిన వాలంటీర్లను సైతం మోసగిస్తూ రాష్ట్ర ప్రజల విశ్వసనీయతను కోల్పోయాడన్నారు. అన్న వస్తున్నాడు అన్ని తగ్గించేస్తాడు అని చెప్పుకున్న జగన్ రెడ్డి తన పాలనలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ. 64 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపాడు అన్నారు.చివరకి బడుగు బలహీన వర్గాలను సైతం దోపిడీ చేసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. లక్ష 14 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించడమే కాక 120 సంక్షేమపథకాలను రద్దు చేశాడన్నారు .14 లక్షల ఎకరాల అసైన్డ్ భూమలను కబ్జా చేసి లక్ష 40 వేల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయకుండా సామాజిక న్యాయాన్ని గొంతు కోసిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు.ఇలా ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన నీకు విశ్వసనీయత లేదు . ప్రజలు జగన్ నమ్మకద్రోహి అంటున్నారు వచ్చే ఎన్నికల్లో జగన్ ఇంటికి పంపడం ఖాయమన్నారు. నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు బొద్దు వేణుగోపాలరావు , మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా , ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు , నూజివీడు పట్టణ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్ ,చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు , చాట్రాయి మండల క్లస్టర్ ఇంచార్జ్ లు మోరంపూడి శ్రీనివాసరావు , చీకటి వెంకట్రావు , ముసునూరు మండల క్లస్టర్ ఇంచార్జ్ తల్లిబోయిన సత్యనారాయణ , ఆగిరిపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ జన్నావుల రాజశేఖర్ , నూజివీడు పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మండ శ్రీనివాసరావు ,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి తప్పిదానికి ఆస్కారం ఉండకూడదు:కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబరు 26,2023.: రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేని విధంగా అత్యంత పగడ్బందీగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికార్లను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ నెల 29 వ తేదీ శుక్రవారంరాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక బైపాస్ రోడ్ లోని గ్రంధి వెంకటేశ్వర రావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేఔట్ లో సభావేదిక, పార్కింగ్ ప్లేస్, లాభదిన్ హైస్కూలు హెలిప్యాడ్ ను జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి కలసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించారు. సభాస్థలి, ముఖ్యమంత్రి బస్, కాన్వాయ్, మంత్రులు, శాసన సభ్యుల వాహనాలు రాక, తిరిగి పార్కింగ్ చేయడం, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలను జిల్లా కలెక్టరు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి విద్యాదీవెన కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండి విద్యార్ధిని, విద్యార్థులకు ఏటా ఇచ్చే ప్రభుత్వ సాయాన్ని కంప్యూటరు ద్వారా బటన్ నొక్కి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని అమె తెలిపారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెను వెంటనే వేరుగా మాట్లాడాలని ఆయా సమస్యలను పరిష్కరించి, ఏర్పాట్ల పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన హెలిప్యాడ్ ల్యాండు అయ్యి తిరిగి వెళ్లే వరకు జిల్లా అధికారులు వారికి అప్పగించిన పనులలో నిమగ్నమై అత్యంత బాధ్యతతో అప్రమత్తంగా మెలగాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అధికారులకు సూచించారు. సుమారు 25 వేలకు పైబడి ప్రజలు ముఖ్య మంత్రి కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని, సుమారు 700 బస్సులు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ ప్రదేశాన్ని సిద్ధం చేయాలని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యు . రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె. శ్రీనివాసులు రాజు, ఈపీడీసీఎల్ ఇ ఇ ఫీర్ అహ్మద్ ఖాన్, జిల్లా ఆర్ డబ్ల్యు బి శాఖ అధికారి బి లోకేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి డా. ఆర్. అనంద కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగు శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అగ్నిమాపక దళ అధికారి బి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె శోభారాణి, జిల్లా బిసివెల్ఫేర్ అధి కారి బి సుజాతా రాణి, డిఎస్పీ బి శ్రీనాథ్, పురపాలక సంఘ కమిషనరు యం శ్యామల, తహశీల్దారు వై రవి కుమార్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ చదువుకు నగదు ప్రోత్సాహం



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 26 : అన్ని దానముల కన్నా గొప్పది విద్య దానం కుటుంబంలో ఒక వ్యక్తి ఉన్నతమైన చదువు చదివితే కుటుంబం మొత్తం ఆ గ్రామం ఉన్నత స్థాయిలో ఉంటుంది ,అని పొంగుటూరు గ్రామ సర్పంచ్ వైయస్సార్సీపి నేత పసుపులేటి రాంబాబు అన్నారు .ఈ సందర్భంగా గత కొద్ది రోజుల క్రితం ఆరోగ్య రీత్యా తండ్రిని కోల్పోయిన కొత్తపల్లి దుర్గ ఇంటర్మీడియట్ విద్య ను చదువు కునే స్తోమత లేక ఆపేసింది ,విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆర్ఎంపి వైద్యుడు సతీష్ గ్రామానికి చెందిన ,వైయస్సార్సీపి శ్రేణులను కలుపుకొని దుర్గ తల్లి పోచమ్మకు1 0,00 0/- రూపాయల నగదును చేతులకు అందజేశారు. దుర్గా చదువుకు తామంతా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు సత్తిబాబు .,పి .అరవింద్, శ్రీను, నేలపూలు దుర్గారావు, డి .మధు ,పి .గోపి, వదిన టి. శ్రీను , గే లం. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగు దిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం టైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు.

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్ కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## ఏసుక్రీస్తు జననం సమస్త మానవాళికి శుభకరం : మేయర్ నూర్జహాన్



ప్రభాతవార్త-ఏలూరు : క్రీస్తు జన్మించిన శుభదినం సర్వ మానవాళికి శాంతి సౌభాగ్యాలు కలగాలని మనసారా ప్రార్థిస్తున్నామని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు దంపతులు నగరంలో ప్రసిద్ధి చెందిన మన్న చర్చ్ మరియు కల్వరి ప్రేయర్ హౌస్ లో మేయర్ దంపతులు ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పేద వృద్ధులకు నూర్జహాన్ దంపతులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ శాంతి సమాజం స్థాపన కోసం రక్తాన్ని చిందించిన ఏసుక్రీస్తు జననం సమస్త మానవాళికి శుభకరమని చెప్పారు. ప్రేమ, కరుణ, దయ, జాలి, నీతితో ప్రభువు ప్రపంచానికి కొత్త మార్గదర్శకాన్ని చూపించారన్నారు. యేసు చూపిన మార్గాన్ని జనులందరూ ఆచరించి ప్రభువు యొక్క ఆశీస్సులు దీవెనలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు. కుల మతాలకతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి, శాసనసభ్యులు ఆళ్ళ నానితో పాటు నగర ప్రజలు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అన్నపునేని భారతి రవి, కత్తిరి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్లో ఘనంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా వేడుకలు



మొగల్తూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడ వేడుకలు మొగల్తూరు మండలం మొగల్తూరు హై స్కూల్ ఆవరణలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువత చెడు మార్గం వైపు చూడకుండా ఉండాలని భావాలతో వివిధ రకాల క్రీడలను ప్రవేశపెట్టారు మండలంలో పట్టణంలో ప్రతి గ్రామములో యువత చెడు అలవాటులకు పాడవకుండా ఖాళీ సమయంలో క్రీడలు వంటి ఆడుకుంటే ఆరోగ్యానికి అలాగే ఉన్నత శిఖరానికి ఎదిగే అవకాశం ఉందని ఆయన మంచి ఉద్దేశంతో ప్రవేశ పెట్టడం చాలా అభినందనీయమన్నారు ప్రతి గ్రామంలో యువత కళ్ళల్లో ఆనందం పొంగిపొర్లుతుందని అన్నారు రాబోయే కాలంలో యువత సహాయ సహకారంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయంతో 175 సీట్లు సునాయాసంగా సాధిస్తున్నారు అంతేకాకుండా ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ప్రజలకు ఇచ్చిన మాట నవరత్నాలు కానివ్వండి సంక్షేమ పథకాలు కానివ్వండి స్కూల్లో అభివృద్ధి సుందర వందరంగా అభి వృద్ధి చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ పార్టీ...



ఉండి, డిసెంబర్ 26 ప్రభాతవార్త : పేదల పక్షాన పోరాడే పార్టీ సీపీఐ పార్టీ అని సీపీఐ ఉండి ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు అన్నారు . సీపీఐ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సీపీఐ ఉండి ఏరియా సమితి ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని కలిశెట్టి వెంకట్రావు సన్నపాల శ్రీను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటాలు చేసిన ఘనత సీపీఐ పార్టీదన్నారు. సీపీఐ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావించినప్పటి నుండి పేదల పక్షాన నిలబడి ఎన్నో ప్రజా ఉద్యమాలు, భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాల భూములు పేదలకు ఇప్పించిన ఘనత సీపీఐ కు ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాటం చేయడంలో సిపిఐ ముందుంది అన్నారు. విప్లవ పంథా లో ఎర్రజెండా ఎప్పుడు ముందుంటుందని ఎర్రజెండా జెండా అజెండా ప్రజా సమస్యలు పరిష్కారమే అని తెలిపారు. జిల్లా సమితి సభ్యులు సన్నపాల శ్రీను మాట్లాడుతూ తమ న్యాయమైన పోరాటాలకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. శ్రామిక, కార్మిక, కర్షక, వర్గ పోరాటంలో సిపిఐ ఎప్పుడు కీలకపాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. దేశ స్వతంత్రం ఉద్యమం నాటి నుండి నేటి వరకు సిపిఐ ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు సాగించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కోన గొల్లయ్య, నమ్మినాగరాజు, కొడవర్తి రమేష్ , పున్నాని అప్పారావు, కర్రి సూరిబాబు, గొర్ల వెంకన్న, ఉండి వీరభద్రరావు, వీరన్నపల్లి పెద్దిలు, అద్దూరి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగంతోనే ప్రజలకు ప్రత్యక్ష సేవ చేయగలం : ఎస్పీ ప్రశాంతి



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా యాంటీ నక్సలైట్స్ వార్డ్ లో ఉద్యోగ నిర్వహణ చేస్తున్న నలుగురు పోలీస్ కానిస్టేబుల్స్ ఇటీవల జరిగిన సబ్ ఇన్స్పెక్టర్ ఏపీఎస్పీ ఆర్ఎస్ఐ పోస్టులలో ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో మంగళవారం ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వారందరినీ అభినందించారు. గుడివాడ నానాజీ ఏపీఎస్పీ ఆర్ఎస్ఐగా ఎంపిక అవ్వగా, సివిల్ సబ్ ఇన్స్పెక్టర్లుగా హనుమంతు మల్లికార్జునరావు, దొంగల చక్రధర్ రావు, కొవ్వాడ గణేష్ వర్మలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల కంటే పోలీసు ఉద్యోగంలోనే ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. రోజువారి విధి నిర్వహణలో బాధితులకు సహాయం అందించినప్పుడే సంపూర్ణమైన ఉద్యోగ నిర్వహణ చేసినట్లుగా భావించాలని అప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని సూచించారు. విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి శిక్షణలో సంపాదించిన విజ్ఞానాన్ని ఉపయోగించాలని చెప్పారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్థాలపై ప్రత్యేక శిక్షణ తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎన్నికైన ఎస్ఐ అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అర్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా 99వ ఆవిర్భావ దినోత్సవం



వేలేరుపాడు:డిసెంబర్ 26 ప్రభాత వార్త : 99 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం వేడుకలను సిపిఐ ఘనంగా నిర్వహించింది. ఇప్పలగుంపు, రెడ్డిగూడెం, మల్లారం, పూచిరాల, వేలేరుపాడు తదితర గ్రామాలలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిస రాము తదితర నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 98 ఏళ్లుగా సిపిఐ చేసిన పోరాటాలను సాధించిన ఘనతను వివరించారు. పేదవాడికి అండగా ఎప్పుడు సిపిఐ పోరాటం చేస్తూనే ఉందన్నారు. వేల కుటుంబాలకు మేలు చేసిన చరిత్ర సిపిఐది అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి పేద కుటుంబానికి ఎర్రజెండా అండగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు వారి శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకుండా అంగన్వాడీలను ఇబ్బందులు కురిచేస్తుందని భవిష్యత్తులో తగిన గుణపాఠం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. వారికి న్యాయం జరిగే వరకూ సిపిఐ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్ట వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, కరటం వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు పిట్ట జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి తిరునాళ్ళు



నిడదవోలు డిసెంబర్ 26 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పౌండర్%ఢ% ఫ్యామిలీ మెంబర్, చైర్మన్ దేవులపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో కలిసస్థాపనతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని స్వర్ణాభరణాలతో ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ ఆవరణ విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం చండీ పారాయణం సాయంత్రం చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవాలు నిర్వహించే ఐదు రోజులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణ అధికారి బల్ల నీలకంఠం తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు ఐనీడి వెంకటకృష్ణ మిద్దె శ్రీను రేలంగి మారుతి శివ భాస్కరరావు ఉర్ల వీర వెంకటలక్ష్మి బోనేపల్లి ఉమాదేవి వద్దిరెడ్డి మహాలక్ష్మి నిచ్చెన కోళ్ల భవాని ప్రధాన అర్చకులు ఎస్ వి కే శర్మ పర్యవేక్షించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు...



ఉండి. డిసెంబర్26. ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు ప్రార్థనలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా పలు చర్చిల్లో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి నరసింహారాజు ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉండి సర్పంచ్ సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్క కల్యాణ వర్మ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## సింగా గూడెం హై స్కూల్ ఆవరణలో ఆడదాం ఆంధ్ర



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 26: మండలం శింగగూడెం లో సోమవారం ఉదయం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ని ప్రారంభించి క్రీడాకారులకు క్రికెట్ కిట్స్ అందించి వాలీబాల్, క్రికెట్ లను ఆడిన మండల ఎంపీపీ శ్రీమతి ముసునూరి వెంకటలక్ష్మి, సర్పంచ్ శ్రీమతి తగరం హేమలత, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ , కోటగిరి ధీరాజ్ కృష్ణా , కోటగిరి హరీష్ లింగపాలెం ఎంపీటీసీ ప్రభాకర రెడ్డి ,ముసునూరి వెంకటేశ్వరరావు సేవా రాజేష్ లింగపాలెం ఎమ్ ఈ ఓ, ఈఓ పీ ఆర్ డి, పంచాయతీ ఏ ఈ లు, ఏ ఎన్ ఎమ్ లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## డిపార్ట్మెంట్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి:ఎపిపిఎస్అసిస్టెంట్ సెక్రటరీ సాయి ప్రకాష్



భీమవరం డిసెంబరు 26 ప్రభాతవార్త : ఎపిపిఎస్సి నిర్వహించే డిపార్ట్మెంట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్ సాయి ప్రకాష్ అధికారులకు సూచించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం డిఆర్వో ఛాంబరు నందు ఎపిపిఎస్సి డిపార్ట్మెంట్ పరీక్షల నిర్వహణపై పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్ సాయి ప్రకాష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపిపిఎస్సి నిర్వహించే డిపార్ట్మెంట్ పరీక్షలకు జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలలో, 1026 అభ్యర్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ ఆఫీసర్లు, పోలీసు, విద్యుత్, హెల్త్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్ రంగ సేవలు మరువలేనివి వర్రె హనుమాన్ జనసేన పార్టీ నాయకులు



ముదినేపల్లి డిసెంబర్ 26( ప్రభాతవార్త). ప్రజా నాయకుడు,పేద బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం తెలుగు రాష్ట్రాల గర్వించదగ్గ నాయకుడు వంగవీటి మోహన్ రంగ 35వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా రంగా, రాధా మండలి అధ్యక్షులు, నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి వర్రె హనుమాన్ చేశారు. ముదినేపల్లి మండలంలోని గురజా గ్రామంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి సమర్పించారు. అన్న సమారాధన నిమిత్తం ముదినేపల్లి, మండవల్లి మండలాలో 20000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఎందరో నాయకులు ఉన్నప్పటికీ వంగవీటి మోహన్ రంగ కులమత బేధాలు అతీతంగా ప్రజల మన్ననలు పొంది గొప్ప నాయకుడిగా కీర్తించబడిన వ్యక్తి అని అటువంటి నాయకుడిని మనం కోల్పోవడం చాలా దురదష్టకరం పని అయిన తెలియజేశారు. కార్యక్రమంలో రంగ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నరసాపురంలో రంగాకు ఘన నివాళి

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురంలో వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమాలు పలుచోట్ల జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు సామాజిక వర్గంలో కోటి 50లక్షల మంది ఉన్నారని అయినా రాజకీయంగా వారికి ఎలాంటి న్యాయం జరగడం లేదని రాష్ట్ర పీసీసీ సభ్యులు గాడి వనమయ్య అన్నారు. నాడు చంద్రబాబు నేడు జగన్ కాపులను ఉపయోగించుకున్నారు తప్ప వారికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు. కాపు యువత ఉన్నత చదువులు చదివి గుమస్తాగా కూలీలుగా బ్రతుకుతున్నారని వనమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రంగా జీవించి ఉండి ఉంటే కాపులు పరిస్థితి ఏనాడు మెరుగయ్య ఏదన్నారు. కంచర్ల నాగేశ్వరరావు ఎండి వలి తదితరులు పాల్గొన్నారు.

## ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తలారి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం ఉదయం దేవస్థానం హై స్కూల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్నికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలో ఆడటం పట్ల శరీరకముగా, మానసికంగా, ఉండవచ్చునని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 12 కోట్లతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ కార్యదర్శి చెలికానిబు రాజబాబు, జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూలు,మండల కన్వీనర్ ప్రతాపనేని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ గుర్రాల లక్ష్మణ్, సర్పంచ్ కుంట స్వర్ణలత, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మానుకొండ సుబ్బారావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి కొండయ్య, మండల అధికారులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటీపీ అడిగితె కేసుపెట్టండి : మంత్రి కారుమూరి

అత్తిలి - డిసెంబర్ 26 (ప్రభాత వార్త ):రాష్ట్రంలో ఓటీపీ దొంగలు తిరుగుతున్నారు, ప్రజలు తస్మాత్ జాగ్రత్త ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాలవినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. తణుకు వైఎస్ఆర్సీపీ పార్టీ ఆఫీసులో మంత్రి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అడిగే హక్కు అన్ని పార్టీలకు ఉంటుంది, కానీ మన రాష్ట్రంలో మాత్రం టిడిపి పార్టీ ఓటుకు బదులుగా ఓటీపీ అడుగుతున్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటీపీ చెప్పడం వల్ల విలువైన వివరాలు తెలుసుకుని, ఓట్లు గల్లంతు , మన అకౌంట్లోకి చొరబడి మన డేటాను కూడా చోరీ చేస్తారన్నారు. ఓట్లు ముసుగులో ఓటిపిలు అడగడం దొంగతనానికి నిదర్శనం అని మంత్రి విమర్శించారు. ఇదీ ముమ్మాటికి సైబర్ క్రైమ్ నేరం కింద వస్తుందన్నారు. ఓటిపిల ద్వారా సమాచారాన్ని దొంగిలిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ విన్నపం మీ ఇళ్లకు వచ్చి ఓటిపిలు అడిగితే పోలీసులకు కంప్లైంట్ చేయండి అని మంత్రి తెలిపారు. ప్రజా క్షేత్రంలో గెలువలేక ఇటువంటి నీచమైన పనులకు టిడిపి దిగజారిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల మనస్సును గెలుచుకొని విజయేడు అయ్యాడు అని మంత్రి తెలిపారు.

# జీలుగుమిల్లిలో ఆడుదాం ఆంధ్ర




జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు వసంతరాలతో కలిసి "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని ఎంపీపీ కోర్స పోచమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఇంచార్జ్ పిడి విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్, వైకాపా మండల కన్వీనర్ సంందా ప్రసాద్, నాయకులు వనమా రామకృష్ణ, స్థానిక ఎంపీటీసీ సున్నం సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

అత్తిలి - డిసెంబర్ 26( ప్రభాత వార్త ):అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో వరసిద్ధి వినాయక కమిటి, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అత్తిలి గ్రామంలో ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు అనేకమైన రాజకీయ అవకాశాలు కల్పించి పెద్దపీట వేసిన మహానాయకుడని అన్నారు. ఆయన ఆశలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ వారికి ఎన్నో పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి అనేది లేకుండా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని అన్నారు. మరలా తెలుగుదేశం ,జనసేన పార్టీ అధికారులకు వస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాలా ఆదినారాయణ, అత్తిలి మండలం ప్రధాన కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ,అత్తిలి మండలం మాజీ జడ్పిటిసి మేడపాటి కృష్ణకుమారి, అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు వర్రి శ్రీను, కొరిపల్లి ప్రసాద్, పోలిశెట్టి చంటి ,దాసం బాబ్జి, నల్లూరి సురేష్, కొరిపల్లి విజయకుమార్ ,పూతినీడి శ్రీనివాస్, ముత్యాల నాగేశ్వరరావు, కొత్తపల్లి శేషగిరి, బలుసు వెంకటేశ్వరరావు, కొరిపల్లి సురేష్,కేతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి కారుమూరి

అత్తిలి - డిసెంబర్ 26( ప్రభాత వార్త ):తణుకు పట్టణం కొమ్మాయి చెరువు వద్ద వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆవిష్కరించారు. శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్, కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైసీపీ టౌన్ అధ్యక్షుడు మంగెన సూర్య తదితరులు పాల్గొన్నారు



## దేశాన్ని అన్ని రంగాల్లో ముందుంచడంలో తనదైన ముద్ర వేసిన వాజపేయి : తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు :దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందు ఉంచడంలో ఆయన తనదైన ముద్ర వేశారని నేటి తరం నాయకులకు రాజకీయ విలువలతో కూడిన వాజపేయి జీవితం ఒక ఆదర్శమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి కొనియాడారు. భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏలూరులోని బిజెపి జిల్లా కార్యాలయంలో వాజపేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని వాజపేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజపేయి బహుముఖ రాజకీయ వ్యక్తిత్వం కలిగిన విశిష్టమూర్తి అని జాతీయవాద లక్ష్యం కోసం మనస్ఫూర్తిగా తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. వాజపేయి హయంలో అమలు చేసిన నేషనల్ హైవేల నిర్మాణం, సర్వ శిక్ష అభియాన్, గ్రామీణ సడక్ యోజన, నదుల అనుసంధానం వంటివి ఎన్నో ఆయన దార్శనికత తెలియజేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదూరి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్నేని కృష్ణ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దాన భాస్కరరావు, కన్వీనర్ గాది రాంబాబు, నాగం శివ, గెద్దాడ మల్లికార్జునరావు, బాడిత నారాయణరావు, ఇల%శ్రీ%పకుర్తి కుసుమ, అడపాక సురేష్, మత్తి శాస్త్రి, చేకూరి గణపతి, వీరవల్లి శ్రీనివాస్, ప్రక్కి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**-ఏలూరు ఒకటో డివిజన్లో బీజేపీ జెండా ఆవిష్కరణ**

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ఏలూరు ఒకటవ డివిజన్ బావిశెట్టిపేటలో మండలం ప్రధాన కార్యదర్శి పల్లంట్ల జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జెండా స్థూపాన్ని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి ప్రారంభించారు. అనంతరం బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రక్కి మహి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగమ్మ తల్లిని దర్శించిన ధర్మరాజు



నిడమర్రు, డిసెంబరు 26, ప్రభాతవార్త : భీమడోలు మండలం సాయన్నపాలెం గ్రామంలో వేంచేసియున్న నాగమ్మ తల్లిని మంగళవారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు, టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్నసమారాధనలో పాల్గొని, భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. వారి వెంట జనసేన ఉంగుటూరు మండల అధ్యక్షుడు పంది రాంబాబు, నాయకులు వంగ రఘు, ఇల్లిందల సురేష్, తాడిశెట్టి శివప్రసాద్, టీడీపీ నాయకులు చింతల శ్రీనివాస్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు సాయం అందజేత



నిడమర్రు, డిసెంబరు 26, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉంగుటూరులో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో నిర్యాశయులైన కుటుంబాన్ని మంగళవారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతుగా రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట జనసేన ఉంగుటూరు మండల అధ్యక్షుడు పంది రాంబాబు, గ్రామ అధ్యక్షుడు గొల్ల వినోద్, వంగా రఘు, తాడిశెట్టి శివప్రసాద్, ఇల్లిందల సురేష్, గ్రామ జనసైనికులు ఉన్నారు.

# అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేసిన 'రంగా'



నిడమర్రు, డిసెంబరు 26, ప్రభాతవార్త : అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు వంగవీటి మోహన రంగా అని అడవికొలను నీటి సంఘం అధ్యక్షుడు నిమ్మల కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని అడవికొలను గ్రామంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నిమ్మల రమేష్, పాపోలు సత్యనారాయణ, పాపోలు తిరుమలరావు, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా క్రీడాకారులను ప్రోత్సహించడానికి, యువత చెడు అలవాట్లకు లోను కాకుండా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంబీ సోషల్ క్లబ్ షటిల్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. తొలుత మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానిప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య మాఅధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, మానవత రమణమూర్తి, కమిషనర్ భవానీప్రసాద్ ప్రసంగించారు. వైసీపీ సీనియర్ నాయకుడు మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్లు డి.ధనలక్ష్మి, నేకూరి కిషోర్, దొంతు మాధవ్, ఎల్‌వీఆర్, తడికమళ్ళ మురళీ, సంకు సురేష్, పెసరగంటి గంగ, నాయకులు చింతా అనిల్‌కుమార్, గూడపాటి రాధాకృష్ణ, పాములపర్తి శ్రీను, చిప్పాడ వెంకన్న, గెద్దాడ శ్రీను, మహ్మద్ కబీర్, ఎల్ఆర్.కృష్ణబాబు, ఎంఈవోలు బీ.రాముడు, రాములు , పీడీ లాగు జయరాజు, పీఈటీలు పాల్గొన్నారు.

# శ్రీ స్వర్గీయ వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి వేడుకలు



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 26....చింతలపూడి లో ఈరోజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి 35వ వర్ధంతి వంగవీటి మోహన రంగా విగ్రహ నిర్మాణ మరియు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ రంగా చేసిన ఎన్నో మంచి పనుల గురించి ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు రంగా గారి జీవిత మొత్తం బడుగు బలహీన వర్గాలకు ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడితే కులమతాలకు అతీతంగా సేవ చేసినటువంటి నిస్వార్థమైన టువంటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారని కొనియాడారు చింతలపూడి పాత బస్టాండ్ లో ఉన్నటువంటి రంగాగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పేదలకు చింతలపూడి కాపు నాయకులు మరియు పలు కుల సంఘాల నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని), సెక్రటరీ ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ట్రెజరర్ మంచినపల్లి రాఘవేంద్రరావు, జిల్లా కాపు నాయకులు బొడ్డు వెంకటేశ్వరావు గారు, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుర్తి నాగేశ్వరరావు, చింతలపూడి బీసీ నాయకులు ఆర్నేపల్లి అప్పారావు ,సొసైటీ అధ్యక్షులు ఆత్కూరి సుబ్బారావు, కొండపల్లి కాళీ, మంగ దొడ్డి రంగా మరియు పట్టణ కాపు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మోహన్ రంగా వర్ధంతి



పెనుమంట్ర, డిసెంబర్–26, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్రలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ 35వ వర్ధంతి మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ప్రజా సమస్యల కోసం, పేదల సంక్షేమ కోసం ఉద్యమాలు చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. మోహన్ రంగ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ సందర్భంగా మోహన్ రంగా విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు రామేశ్వర స్వామికి అన్నాభిషేకం

పెనుమంట్ర, డిసెంబర్–26, ప్రభాతవార్త: మండలంలో నత్తారామేశ్వరం శ్రీ రామేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని 27వ తేదీ అనగా బుధవారం ఉదయం నాలుగు గంటలకు స్వామి వారికి అన్నాభిషేకం జరుగును. కావున భక్తులంతా గమనించాలని నిర్వాహకులు కోరారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా 35వ వర్ధంతి వేడుకల్లో కామినేని శ్రీనివాస్



కైకలూరు డిసెంబర్ 26 (ప్రభాతవార్త) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. రంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కైకలూరు,కలిదిండి, మండవల్లి ప్రధాన సెంటర్లలో ఉన్న ఆయన విగ్రహాలకి కామినేని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా ఒక కులానికో, వర్గానికో చెందిన వారు కాదని.. ఆయన ప్రజా నాయకుడు అని తెలిపారు. పేదలకు అండగా ఉండాలనేదే దివంగత నేత రంగా ఆశయమని, రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు ఏ ఆపద వచ్చినా.. నేనున్నానని ముందుకు వచ్చే మానవతావాది వంగవీటి రంగా ఇంకా ప్రజల గుండెల్లో బతికే ఉన్నారని కొనియాడారు. వంగవీటి రంగా చనిపోయి 35 సంవత్సరాలైనా ఆయనను ఇప్పటికీ ప్రజలు కీర్తిస్తున్నారంటే.. అది ఆయన గొప్పతనమని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి), టిడిపి నాయకులు పైడిమర్రి మాల్యాద్రి, ముల్లపూడి సత్తిబాబు,బిజెపి నాయకులు పైడిపాటి శివశంకర్, పులా రాజి, తోట లక్ష్మి,సొంటి రాజేశ్వరి,గంగుల శ్రీదేవి,మహమ్మద్ జానీ, తదితరులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

చిన్నంపేట(చాట్రాయి)డిసెంబర్26 ప్రభాతవార్త : చిన్నంపేట గ్రామంలో యువ భారత శక్తి ఫౌండేషన్ సభ్యులు బుడుపుల రామకృష్ణ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం 25 మంది వృద్ధులు,వితంతువులకు క్రిస్టమస్ నూతన సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేసిన ఫౌండేషన్ సభ్యులు బి రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ భావించాలని చెప్పారు.తమ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతుందని దానిలో భాగంగా ఈరోజు చిన్నంపేట గ్రామంలో నిస్సహాయ స్థితిలో ఉన్నటువంటి వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం జై భీమ్ గ్రూపు సభ్యులు కొమ్ము నాగేశ్వరరావు,కొమ్ము కృష్ణ యువకులు పాల్గొన్నారు

## కుంకులమ్మ ఆలయంలో సహస్ర దీపాలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన గ్రామ దేవతగా కొలువైన శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం సాయంత్రం సహస్ర దీపాలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమి రోజు సహస్ర దీపాలు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి పుసులూరి భైరవ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని పూజలు చేసి దీపాలను వెలిగించి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# మద్దిలో మహాపూర్ణాహుతి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం వద్ద హనుమద్ దీక్షలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవమూర్తికి పంచామృతాభిషన్రకం, మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకస్వాములు అర్చనాధి కార్యక్రమాలు నిర్వమించి, భక్తులను దర్శనానికి అనుమతించారు. వేకువ జాము నుంచి భక్తులు బారులు తీరి దర్శనం చేసుకున్నారు. ఉత్సవమూర్తికి హనుమద్ దీక్షావరులు నడుమ పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి వైభవంగా జరిగింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 1 గంట వరకు స్వామివారికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 20వేల 679రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ భోజనాలు పంపిణీ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : క్రిస్మస్ పండుగ సందర్భంగి రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ద్వారా 500మందికి భోజనాలను స్థానిక సంస్థ పాస్టర్ జోసఫ్ చిక్కాల, సంఘ పెద్దలు శాబోలు రవి, కాపుదాసు జోసఫ్ ఉచితంగా అవసరతలో ఉన్న వారికి పంపిణీ చేశారు. డాక్టర్ మనోహర్ జేమ్స్, ఫౌండర్, ప్రెసిడెంట్ రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ వారి ఆర్థిక సహకారంతో భోజనాలు అందజేశామని పాస్టర్ జోసఫ్ చిక్కాల మంగళవారం విలేఖర్లకు తెలిపారు. ఈ మినిస్ట్రీస్ ద్వారా జరుగుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, గూడపాటి రాధాకృష్ణ, షేక్ రఫీ, టీడీపీ నాయకులు కొండ్రెడ్డి కిషోర్‌లు అభినందించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని తెలిపారు.

# న్యాయవాదుల నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజావ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ అన్నారు. జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ దీక్షల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, ముళ్ళపూడి శ్రీనివాసరావు, గన్నమని శేఖర్, షేక్ హీరా హకీం, మాదేపల్లి క్రాంతి కుమార్ కూర్చున్నారు. దీక్షలకు పలు సంఘాల వారు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మండవల కృష్ణరావు, పారేపల్లి రామారావు, పెనుమర్తి రామ్‌కుమార్, గౌతు సత్యేంద్ర, వలవల తాతాజీ, చింతల నాని, దాకారపు కృష్ణ, ఆకుమర్తి రామారావు, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె మరింత ఉధృతం చేస్తాం



పెనుమంట్ర, డిసెంబర్–26, ప్రభాతవార్త: అంగన్వాడీల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీ వర్కర్ల జిల్లా నాయకురాలు కే. తులసి తెలిపారు. మంగళవారం పెనుగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆశా వర్కర్లు 15వ రోజు మద్దతు తెలిపారు. పెనుగొండ లో సమ్మె శిబిరం వద్దకు వచ్చిన ఆశా వర్కర్లు అంగన్వాడీలతో కలిసి తాసిల్దార్ ఆఫీస్ వద్దకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ సమ్మెను రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా ముందుకు తీసుకువెళతామని అన్నారు. ఆశా వర్కర్లతో కలిసి పోరాట ఐక్యత నిర్వహించామన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5.00 లక్షలు ఇవ్వాలని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా గుర్తించాలని అన్నారు. 10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. మెడికల్ లీవులు, వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల కు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవులు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ కూడిన వినతిపత్రాన్ని ఆశా వర్కర్లు లక్ష్మీ దుర్గ, లక్ష్మీ కుమారి తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ, ఆర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కి మా ఆకలి కేకలు వినబడటం లేదా



ఉండి .డిసెంబర్26. ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆకలి కేకలు వినబడటం లేదా అని ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎం. చైతన్య, డి. సత్యవేణి, గడి కుసుమ, ఝాన్సీ, స్వర్ణ కుమారి ప్రశ్నించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టి నిరసన దీక్షలు మంగళవారానికి 15 రోజులకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలోని అంగన్వాడీలు కంచాలు గరిటలతో శబ్దాలు చేస్తూ తమ ఆకలి కేకలు వినబడటం లేదా అని వినూత్న రీతు లో పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు చైతన్య, సత్యవేణి, గడి కుసుమ, ఝాన్సీ, స్వర్ణకుమారి, మాట్లాడుతూ తమ నాణ్యమైన డిమాండ్లు పరిష్కరించాలని గత 15 రోజులుగా నిరసన దీక్షలు చేపడితే జగన్మోహన్ రెడ్డికి చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లు అనిపిస్తుందని విమర్శించారు. చాలీసాలని జీతంతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్న తమ ఆకలి కేకలు జగన్మోహన్ రెడ్డికి వినపడటం లేదా అని ప్రశ్నించారు. ఏది దాటకముందు ఏరు మల్లయ్య ఏరు దాటాక బోడి మల్లయ్య అనే చందంగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం తగదని హితవు పలికారు. మాట తప్పను మడమ తిప్పను అని పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. తమ నిరసన దీక్ష లా ను పట్టించుకోకుండా దున్నపోతు మీద వర్షం పడ్డట్లు జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో అంగన్వాడీల సత్తా ఏమిటో జగన్మోహన్ రెడ్డికి రుచి చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలీషా, హేమ, దుర్గా, లక్ష్మి, నాగమణి, సిట్టి మరియమ్మ, మేరీ, స్వర్ణకుమారి, విజయలక్ష్మి, అనంతలక్ష్మి, ఝాన్సీ ,బిందు, కుసుమ, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ అందక ఇబ్బంది పడుతున్న రోగిని అన్ని విధాలా ఆదుకుంటా......

## - మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే నిమ్మల.

పాలకొల్లు ప్రభాతవార్త : దీర్ఘకాలికంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న రోగి పట్ల పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మానవత్వం చాటుకున్నారు. పాలకొల్లు పట్టణ ఎనిమిదో వార్డు బంగారు వారి చెరువు గట్టు ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన 27 ఏళ్ల యువకుడు జమ్ము సాయిబాబు దీర్ఘకాలంగా ఊపిరితిత్తులు పాడవడంతో ఆక్సిజన్ అందక ఆయాసం తో బాధపడుతున్నాడు. అతనికి ఊపిరితిత్తుల మార్పిడి శస్త్ర చికిత్స అవసరం.అతను నిత్యం ఆక్సిజన్ మీద ఆధార పడాల్సి వస్తుంది. అతని గురించి తెలియగానే ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు స్పందించారు. సాయిబాబు ఇంటికి స్వయంగా వెళ్లి చూశారు. అతని తల్లిని పలకరించగా విలపిస్తూ కొడుకు ఆరోగ్య పరిస్థితిని చెప్పగా ఆయన చలించిపోయారు . మానవతా సంస్థ ఇచ్చిన రెండు కాన్సెంటర్లు ప్రస్తుతం పని చేయడం లేదని, తమ వద్ద ఉన్న వాటితోనే సర్దుబాటు చేసుకుంటున్నామని తెలిపింది. ఆక్సిజన్ కాన్సెంటర్లను 24 గంటలు వినియోగించడం వలన రోజుకు రూ.1200 చొప్పున నెలకు రూ.36వేలు ఖర్చవుతుందని, విద్యుత్ బిల్లు పదివేలకు పైగా వస్తుందని చెప్పింది. రోజువారి పని చేసుకునే తన భర్త చెయ్యి కోల్పోయినా ఇల్లు ఉందని పెన్షన్ ఇవ్వడం లేదని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆక్సిజన్ తో బాధపడుతున్న సాయిబాబు ను అన్ని విధాల ఆదుకునేలా సహాయం చేస్తానని, ఆర్థికంగానూ సాయం చేస్తానని భరోసా ఇచ్చారు . మరో మూడు నెలల్లో మన ప్రభుత్వం వస్తుందని అప్పుడుఇల్లు ఉందని, విద్యుత్ బిల్లు వేలల్లో వస్తుందనే ఎటువంటి ఆంక్షలు లేకుండా పెన్షన్, మెరుగైన వైద్యంవంటివి అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.ప్రస్తుత వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్ళనవసరం లేదని, వైద్యులు ఇంటికి వచ్చి సేవలు అందించేలా చూస్తానని తెలిపారు.

# ఉపాధి హామీ పనుల వివరాలు అందించండి

చాట్రాయి, డిసెంబర్ 26, ప్రభాతవార్త : చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం లో జరిగిన పనుల గురించి వివరాలు తెలియాల్సిందిగా సమాచార హక్కు చట్టం ద్వారా నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఉపాధి హామీ ద్వారా 2022– 23 మరియు 30.11.2023 వరకు జరిగిన పనుల గురించి వివరాలను అందజేయాల్సిందిగా కోరారు. గ్రామంలో జారీ చేసిన జాబ్ కార్డులు వివరాలు, పనిచేసిన వారి వివరాలు అందజేయాలని జాబ్ కార్డు ద్వారా లబ్ధిదారులకు చెల్లించిన పైకం వివరాలు లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. అంతేకాకుండా గత ఏడాది సోషల్ ఆడిట్ నివేదిక ఉపాధి హామీ పథకం ద్వారా కంపోనెంట్ ద్వారా వచ్చిన పైకం వివరాలను కూడా పొందుపరచాలని దరఖాస్తులో కోరారు.

# ఆడదాం, ఆంధ్ర క్రీడలు ప్రారంభం....



ఉండి. డిసెంబర్26 ప్రభాతవార్త. : క్రీడ లు మానసిక వికాసానికి, ఉల్లాసానికి, ఎంతో దోహదపడతాయని ఉండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పివిఎల్ నరసింహా రాజు అన్నారు. మండల కేంద్రమైన ఉండి లో ఆడుదమా ఆంధ్ర క్రీడలు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. స్థానిక పెద్ద వంతెన సెంటర్ నుండి ఉండి ప్రాథమిక ఉన్నత జిల్లా పరిషత్ పాఠశాల వరకు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు, ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. క్రీడా పోటీలను ఇన్చార్జి నరసింహారాజు ప్రారంభించారు. ఈవిధ రంగాలలో విద్యార్థులు క్రీడల్లో పాల్గొని పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రణస్థల మహంకాళి కనకదుర్గ, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఉండి గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ వర్మ, బడుగు బాలాజీ, శేషాద్రి శ్రీను, అంగర్ రాంబాబు, ఏడిది వెంకటేశ్వరరావు, గొల్లవిల్లి ధనుంజయ, గుండా బత్తుల సుబ్బారావు, మునుకోలు సింహాచలం, కరీమేరక రామచంద్రరావు, కరిమేరక శివ నాగరాజు, చిట్టూరి రత్నరాజు, అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరక దారుఢ్యం



నిడమర్రు, డిసెంబరు 26, ప్రభాతవార్త : క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుందని సర్పంచ్‌లు ముత్యాల పద్మావతి, నంద్యాల ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని బావాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూలులో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు క్రీడలకు సమ ప్రాధాన్యతనివ్వాలన్నారు. క్రీడల్లో రాణించి ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. ఈ కార్యక్రమంలో తొత్తల వెంకటసింహాచలం, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం



నిడమర్రు, డిసెంబరు 26, ప్రభాతవార్త : రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం మండలంలోని క్రొవ్విడి గ్రామంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని కృష్ణచైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత వివక్షకు వ్యతిరేకంగా మత సామరస్యంగా, రాజ్యాంగ పరిరక్షణకు సీపీఐ అవిరళ కృషి చేస్తుందన్నారు. ఆర్థిక అసమానతలు, అణచివేత లేని సమాజ స్థాపన ధ్యేయంగా ఉద్యమిస్తూ ప్రజల కోసం ప్రాణాలర్పించిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు, కలిశెట్టి వెంకట్రావు, మద్దాల సత్యనారాయణ, ఉత్తరవల్లి సింహాచలం, ఎన్.విష్ణు, ఉత్తరపల్లి సత్యనారాయణ, బుర్కా ఎడ్వర్డ్, నాగబాలాజీ, వాకుమూడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ విఎస్ రాజు 75వ అమృత్యోత్సవ వేడుకలు

## - సాహిత్యం, సాంస్కృతి, సాంప్రదాయాలు లేనిదే సమాజ మనుగడలేదు



గణపవరం ప్రభాతవార్త డిసెంబర్ 26 : రుద్రరాజు ఫౌండేషన్ వ్యవస్థావక అధ్యక్షులు రుద్రరాజు వేంకట సూర్యనారాయణరాజు (ఆర్ వి ఎస్ రాజు) 75వ జన్మదిన సందర్భంగా ఆర్ విఎస్ రాజు, అన్నపూర్ణ దంపతుల అమృతోత్సవం వేడుకలు సోమవారం రాత్రి గణపవరం శ్రీ కన్యకా పరమేశ్వరి వర్తక సంఘం కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర నలుమూలల నుండి కవులు, కళాకారులు పాల్గొని ఆర్ విఎస్ దంపతులను ఘనంగా సత్కరించారు. సాహిత్యం, కళలపట్ల ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ సాహిత్యం, సాంస్కృతి, సాంప్రదాయాలు లేనిదే సమాజ మనుగడ లేదని, అందుకు సేవలందిస్తూ గ్రంథాల ప్రచురణకు రచయితలను, కళలను ఉద్ధరించే విధంగా కళాకారులను పోషిస్తున్న ఆర్వీఎస్ రాజు, ఆయన సతీమణి అన్నపూర్ణ ధన్యులని పడాల కొనియాడారు. ఆర్వీఎస్ రాజు వివిధ రంగాల్లో గణపవరం నుండి జాతీయస్థాయికి ఎదిగారని, జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం అసోసియేట్ అధ్యక్షులుగా ఉన్నారని, ఉత్తమ రైతుగా కేంద్ర ప్రభుత్వ పాలకులచే గుర్తింపు పొందారని పడాల కొనియాడారు. ఈ సందర్భంగా 'ఆచార్య దేవ' బిరుదుతో అమృతోత్సవ జీవన సాఫల్య పురస్కారాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేనేటి లక్ష్మీ నరసింహమూర్తి, ఇందుకూరి ప్రసాద్ రాజు, యడవల్లి పాండురంగాచార్యులు, రంగనాయకులు, సత్యనారాయణ, డాక్టర్ సాగిరాజు సత్యనారాయణ రాజు, కాళీపట్నం ఉమా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో తృప్తిగా..

2023 స్త్రీ శక్తి

నేటి యువతకు కాలక్షేపానికి కొదువేం ఉంది! ఇన్‌స్టా రీల్స్‌లోకి వెళ్తే.. గంటలను నిమిషాల్లా గడిపేయొచ్చు. స్నాప్ చాట్‌లోకి తొంగిచూస్తే పొద్దుగూకే వరకూ తలెత్తే పరిస్థితే లేదు. లైక్, షేరింగ్ అంటే ఊపిరి సలపనంత బిజీ. కానీ సామాజిక మాధ్యమాల్లో కృతకంగా బతకడం కన్నా.. సామాజిక సేవలో తృప్తిగా జీవించాలని నిశ్చయించుకున్నారు వీళ్లు. చిన్నప్పుడు అమ్మచెప్పిన నీతి కథలు బుర్రకు కాకుండా మనసుకు ఎక్కించుకున్న వాళ్లు ఒకరైతే, పదిమందికీ పంచడంలోనే ఆనందం ఉందన్న స్కూలు పాఠాన్ని ఇంకా గుర్తుంచుకున్నవాళ్లు మరొకరు. వయసుకు మించిన మనసుతో.. శక్తికి మించిన ప్రయత్నం చేస్తున్న ఈ యంగిస్థాన్ 2023 ఛేంజ్ మేకర్స్ వీళ్లంతా .. !

**అందరికీ విద్య అందాలని...** ఉపాసన రవికన్నన్.. ఊహ తెలిసినప్పటి నుంచీ వీల్‌చైర్‌లోనే! సెలబ్రల్ పాలసీ కారణంగా పుట్టుకతోనే నడిచే అవకాశం కల్పోయింది. అందరూ నవ్వుతూ తుళ్లుతూ ఆడుతోంటే నాకా అవకాశం లేదే అనిపించడం ఖాయం. కానీ తను మాత్రం ఇతరుల గురించే ఆలోచించింది. ఈమెది చెన్నై. స్పెషల్ స్కూల్లో చేర్చడం వల్లేమో పెద్దగా బాధపడిన సందర్భాల్లేవు. కానీ నలుగురిలో మాట్లాడాలంటే మాత్రం భయమే. ఓసారి పోటీల్లో గెలిచినప్పుడు కలిగిన ఆత్మవిశ్వాసం నేనూ చేయగలనన్న ధీమానిచ్చింది. అంతే భయమనిపించిన ప్రతిదీ చేసుకుంటూ వెళ్లా. ఓరోజు వీధిలో ఒంటిమీద సరిగా దుస్తులు లేనివాళ్లని చూశా. నాకు అమ్మానాన్న తోడున్నారు. కాబట్టి చదువుకోగలుగుతున్నా. ఆ అవకాశం లేనివాళ్ల పరిస్థితేంటి అనిపించింది. ఇదే చెప్పి అమ్మానాన్న, బంధువులు, తెలిసినవాళ్ల దగ్గర్నుంచి డబ్బులు సేకరించా. పేదపిల్లల చదువును ప్రోత్సహిస్తోన్న సంస్థలకు అందించాననే ఉపాసన 16 ఏళ్ల వయసులోనే 'గో పడాయి' ప్రారంభించింది. బృందాన్ని ఏర్పాటు చేసుకొని పల్లెల్లో పర్యటనలు చేస్తూ వారికి చదువుపై అవగాహన కలిగించడం.. ఇబ్బందులు తెలుసుకొని సాయం చేయడం మొదలుపెట్టింది. వేలమందిని విద్య దిశగా ప్రోత్సహించింది. తన సేవలకు గుర్తింపుగా అశోకా యంగ్ ఛేంజ్ మేకర్స్ సహా పలు పురస్కారాలూ అందుకొంది.


ఉపాసన

**తుమ్ముడిని చూసి...** దివా ఉత్కర్ష తల్లిదండ్రులు ఇద్దరూ వైద్యులే. అయినా ఆమె తమ్ముడికి టైప్-1 మధుమేహమని తెలిసి కంగారుపడ్డారు. వైద్య పరిజ్ఞానం ఉన్న వారే ఇలా ఉంటే.. ఆ అవగాహన లేనివారి పరిస్థితేంటన్న ఆలోచన ఆమెను కదిలించింది. 'మధు మేహం ఉన్నవారు తిండి, వ్యాయామం, మందుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. గ్లూకోజ్ స్థాయులను ఎప్పటికప్పుడు గమనించుకోవాలి. చిన్న పొరపాటూ ప్రమాదానికి దారి తీయొచ్చు. అందుకే 'ప్రాజెక్టు సూర్య' ప్రారంభించా'నంటోంది 16 ఏళ్ల దివా. వీళ్లది బెంగళూరు. కర్ణాటక వ్యాప్తంగా మధుమేహం బారిన పడిన పిల్లలకు సాయపడానలుకుంది. వారిని గుర్తించి, తల్లిదండ్రులకి అవగాహన కలిగించడంతోపాటు నిపుణులతో అవగాహరన సదస్సులు, ఇంటరాక్టివ్ కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహిస్తోంది. వివిధ ఎన్జీఓలతో కలిసి ఇన్సులిన్ కిట్లు, మందుల పంపిణీ చేస్తోంది. 'అడాప్ట్ ఎ చైల్డ్' పేరుతో పిల్లలకు కొన్నేళ్లుగా ఇన్సులిన్‌లు అందిస్తోంది. ఇలా ఇప్పటి వరకూ 15వేల మందికి పైగా సాయమందించింది. ఈ సేవలకు గుర్తింపుగా ఈ ఏడాది దయానా అవార్డు సహా ఎన్నో పురస్కారాలు అందుకుందీమె.


ఉత్కర్ష

**లైంగిక ఆరోగ్యం కోసం...** శ్రియా బొప్పన.. పుట్టింది ఆంధ్రాలో, పెరిగింది అమెరికాలో. డిగ్రీ చదువుతూ.. మహిళా హక్కుల కోసం పోరాడే 'షి ఈజ్ ద ఫస్ట్' ఎన్జీవోతో కలిసి పనిచేసి, ఆ సంస్థ యూత్ అంబాసిడర్‌గా ఎంపికైంది. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదివిన శ్రియ హాలీవుడ్ నటులతో కలిసి ఇన్‌స్టాలో 'గర్ల్స్ గెట్‌లౌడ్' పేరుతో లైంగిక విజ్ఞానంపై అవగాహన తీసుకొస్తోంది. వాతావరణ మార్పులు, యువత హక్కులు వంటివాటిపై తన గొంతు వినిపించాలని 'బికమింగ్ ఎ వాయిస్'సంస్థని ప్రారంభించింది. 'బాలల హక్కులు, పిల్లలపై లైంగిక వేధింపుల నివారణ, లైంగిక ఆరోగ్యం, యాంటీ-ట్రాఫికింగ్ వంటివాటిపై ఒబామా ఫౌండేషన్‌సహా ఇతర ఎన్జీవోలతో కలిసి పనిచేస్తు న్నా'నని చెబుతన్న శ్రియ కొవిడ్ సమయంలో 'బెడ్ టాక్' పేరుతో లఘుచిత్రాన్ని తీసి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకుంది. 2020లో 'మిస్ ఇండియా అమెరికా'గా నిలిచిన శ్రి ఫాక్స్ 5 ఫ్లస్‌లో పలు సామాజిక అంశాలపై టివి షోలు చేసి లక్షలమంది అభిమానులని సంపాదించుకుంది.


శ్రియా

**ఆర్థిక పాఠాలు చెబుతోంది...** గుడ్‌గావ్‌కి చెందిన కశ్విది వ్యాపార కుటుంబం. దీంతో చిన్నప్పుడే ఆర్థికాంశాలపై మక్కువ ఏర్పడింది. తండ్రితో ఎకానమీ, స్టాక్‌మార్కెట్ అంశాలను చర్చించేది. ఎకనామిక్స్ విద్యనే ఎంచుకుంది. కొవిడ్ సమయంలో తమ పనిమనిషి, తెలిసిన మరో కుటుంబం ఆర్థిక కష్టాలను ఎదుర్కోవడం చూసింది కశ్వి. ఆర్థిక భద్రత గురించి పక్కనపెడితే ప్రభుత్వం నుంచి అందే పథకాల గురించీ వాళ్లకి తెలియకపోవం గమనించి అవగాహన కలిగించాలనుకుంది. 2022లో 'ఇన్వెస్ట్ ద ఛేంజ్' ప్రారంభించి కూలీలు, పనివారికి పొదుపు, మదుపులు, అర్హతల్ని బట్టి ప్రభుత్వం అందించే పథకాల గురించి వివరించడం, దగ్గరుండి దరఖాస్తు చేయించడం, బ్యాంకు ఖాతాలు తెరిపించడం వంటివెన్నో చేస్తోంది. అంతటితో తన పని అయిపోయిందనుకోదు. అవి వాళ్లకి అందేలా కృషి చేస్తోంది కూడా. రేపటి పరిస్థితేంటని చాలామంది ఆలోచించరు. కొన్నిసార్లు ఉచిత ఆరోగ్య సేవలుంటాయని తెలియక అప్పులు చేస్తుంటారు. వీటిపై అగాహనంటూ ఉంటే చాలావరకూ వాళ్ల తలరాత మార్చొచ్చు అనిపించింది. అనే 16 ఏళ్ల కశ్వి ఎన్నో అవార్డులని అందుకుంది. అంతేకాదు పెద్దగా చదువుకోని వాళ్లకోసం సరళ భాషలో ఈ పథకాల వివరాలను అందించే యాప్‌నూ రూపొందిస్తోంది. ❑


కశ్వి

# 11వ పాశురం

## తిరుప్పావై

**కుత్తువిళక్కెరియ క్కోట్టుకాల్ కట్టిన్మేల్**
**మెత్తెన్ర పఞ్చశయనత్తిన్ మేలేఱి.**
**కొత్తలర్ పూంగుళల్ నప్పన్నై కొంగైమేల్**
**వైత్తుక్కిడన్దమలర్‌మార్ పా! వాయ్ తిరవాయ్,**
**మైత్తడం కణ్ణినాయ్ నీ ఉన్ మణాళనై.**
**ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,**
**ఎత్తనై యేలుమ్ పరివాత్త కిల్లాయాల్,**
**తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్**



**భావం:** గోపాలవంశము, లేగదూడలతో, అనేకమైన ఆవులతో, శత్రువులను యుద్ధములో గెలవగల శక్తి గలవారు. పాలు పితుక గలది. ఆ వంశములో జన్మించిన ఆ గోపిక. బంగారు తీగలాగున్నది. పుట్టలోనున్న పామును పోలిన నితంబములు గలది. అడవిలోని నెమలివలె అందమైన కురులు గలది. 'కదలకుండ పలుకకుండ నీవు ఏ ఉద్దేశ్యంతో నిదురించుచున్నావు. దీని అర్థమేమి? ఓ సంపన్నురాలా! బంధువులందరును, చెలికత్తెలందరును నీయింటిముందు నిలిచియున్నారు. వారు మేఘవర్ణుడైన శ్రీకృష్ణుని నామములను పాడుతున్నారు.'
అని వెలుపలి గోపికలు లోపలి మరొక గోపికను ఆహ్వానిస్తున్నారు.

**ఫలం:** ఆత్మసౌదర్యం లభస్తుంది'

# బియ్యం కడుగుతో..

బియ్యం కడుగుతో పాత్రల జిడ్డు మాయం వంటలు రుచిగా ఉండాలని ఉప్పు, కారాలు, నూనెలు కాస్త ఎక్కువగానే దట్టిస్తాం. అందుకే వేపుళ్లు, డీప్‌ఫ్రైలు చేసినప్పుడు గిన్నెలు, కడాయిలు జిడ్డు పట్టేస్తుంటాయి. అలాగే చాలా రోజులు పాత్రలు వాడకపోయినా ఇలా జరుగుతుంది. ఈ చిట్కాలతో జిడ్డుని దూరం చేయొచ్చు.



**వెనిగర్ :** వంటపాత్రల జిడ్డును తొలగించడంలో వెనిగర్ సహజక్లెన్సర్‌గా ఉపయోగపడుతుంది. వెనిగర్‌నీ, నీటినీ సమాన పరిమాణాల్లో తీసుకుని ఒక స్ప్రేబాటిల్‌లో వేసి జిడ్డుపాత్రలపై స్ప్రే చేయాలి. కాసేపాగి స్క్రబ్బర్‌తో రుద్దితే.. జిడ్డు మాయం.

**నిమ్మరసం :** జిడ్డు ఎక్కువ ఉన్న పాత్రలపై నిమ్మరసం లేదా నిమ్మ చెక్కల పేస్టుని రాయాలి. పది నిమిషాలాగి మెత్తని పీచు, బ్రష్‌తో రుద్ది కడిగితే చక్కగా శుభ్రం అవుతాయి. నిమ్మలోని ఆమ్ల గుణాలు జిడ్డుని తొలగించంలో సాయపడతాయి.

**వేడినీళ్లు :** ఒక పెద్ద తొట్టెలో వేడినీటిని తీసుకుని దానిలో కొద్దిగా సోప్ లిక్విడ్ వేయాలి. దానిలో జిడ్డు పేరుకుపోయిన పాత్రలను వేసి ఇరవై నిమిషాలు ఉంచేయండి. వేడినీళ్లు జిడ్డుని వదిలిస్తాయి.

**బేకింగ్ సోడా :** జిడ్డు పాత్రలపై వంటసోడా చల్లి.. కాసేపయ్యాక బ్రష్ లేదా స్పాంజ్‌తో రుద్ది కడిగితే పాత్రలు తళతళా మెరుస్తాయి.

**బియ్యం కడుగు :** ఒక టబ్‌లో బియ్యం కడిగిన నీళ్లు పోసి.. దానిలో రెండు స్పూన్ల బేకింగ్‌సోడా, చెక్క నిమ్మరసం పిండాలి. దానిలో మురికిగా ఉన్న పాత్రలను పదినిమిషాలు ఉంచాలి. తర్వాత వేడినీటితో శుభ్రం చేసుకోవాలి. చన్నీళ్లు వాడతే జిడ్డు ఇంకా బలపడుతుంది. ❑

# ఆమె పాటకి పాదాభివందనం..

**ఆమెకు రంగులు ఎలా ఉంటాయో తెలియదు.. పుట్టు అంధురాలు. కానీ రంగుల ప్రపంచం మాత్రం ఆమె గాత్ర ప్రతిభకు ఫిదా అయ్యింది. సలార్‌తోపాటు బాలీవుడ్ చిత్రాల్లోనూ పాడే అవకాశాన్నిచ్చింది. పాటల ప్రపంచంలో సరికొత్త రాగం మేనుకా పౌడెల్..**

ఇండియన్ ఐడల్-14లో మేనుక పాడుతోంటే న్యాయమూర్తులు శ్రేయాఘోషల్, విశాల్‌దద్లానీలు తమ భావోద్వేగాలని ఆపుకోలేక ఏడ్చేశారు. నటుడు రణబీర్ కపూర్ అయితే ఆమె ప్రతిభకు మెచ్చుకుని.. పాదాలే పట్టుకున్నాడు. పాతికేళ్లు కూడా నిండని ఈ నేపాలీ అమ్మాయి ప్రతిభ ఇంటర్నెట్ పుణ్యమాని దేశం మొత్తాన్ని కదిలిస్తోంది. ఇదంతా ఎలా సాధ్యమైందంటే.. నేను పుట్టుకతో అంధురాలిని. కానీ నాపై ఎవరైనా సానుభూతి చూపిస్తే నాకు నచ్చదు అనే ఈ అమ్మాయి. నేపాల్‌లోని మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది. ఈమెకు ఇద్దరు చెలెళ్లు. అంధురాలైన మేనుకాను చదివిస్తే తన కాళ్లపై తాను నిలబడుతుందని ఆలోచించాందామె తల్లి. కానీ చదివించే స్తోమత లేక హాస్టల్ సదుపాయం ఉన్న అంధుల పాఠశాలలో చేర్పించింది. ఆ తర్వాతే మేనుకాజీవితం మలుపు తిరిగింది.



నేను హాస్టల్ గదిలోకి అడుగు పెడుతున్నప్పుడు వినబడిన హార్మోనియం శబ్దం నన్ను ముందుకు కదలనీయలేదు. అప్రయత్నంగా ఆగిపోయా. సంగీతమే నా ప్రపంచం అవుతుందని అప్పుడే అనిపించింది. ఆ తర్వాత అదే నా లక్ష్యమైంది. ఆ హార్మోనియం వాయించిన ఆమెను వెళ్లి కలుసుకొన్నా. చదువుకుంటూనే.. సంగీతాన్నీ అభ్యసించా. డిగ్రీ పూర్తిచేశా. అంధురాలివి. సంగీతం నేర్చుకొని ఏం సాధిస్తావనే వారంతా. అలా విమర్శించిన వారందరికీ.. లక్ష్యాన్ని చేరుకోవడానికి వైకల్యం అడ్డుకాదని బలంగా చెప్పాలనిపించేది. అలా చెప్పాలంటే నన్ను నేను నిరూపించుకోవాలి కదా! అందుకే ఎన్ని అడ్డంకులొచ్చినా ధైర్యంగా దాటడానికి సిద్ధపడ్డా. సినిమా పాటలను ఒకసారి వింటే చాలు, పాడగలను. అది నా ప్రత్యేకత. దీంతో కచేరీలకు వెళ్లడం మొదలుపెట్టా. పోటీలకు హాజరయ్యేదాన్ని. అలా వచ్చిన ఆదాయాన్ని అమ్మకిచ్చేదాన్ని. కుటుంబాన్ని నడిపించడం కోసం నాన్న మలేషియాలో పనిచేసేవాడు. కుటుంబానికి దూరంగా ఉన్న నాన్నను చూసి బాధ అనిపించింది. నాన్న తిరిగి రావాలంటే నేను కూడా ఇంటి బాధ్యతను తీసుకోవాలనుకున్నా. ఇందుకోసం ఆల్బమ్‌లు చేస్తూనే 2018లో నేపాల్ ఐడల్ షాలో పాల్గొన్నా. ఆ తర్వాత ఇండియాలో జరిగిన 'సరిగమప'లోనూ నా పాట వినిపించా. ఇక్కడ ఎంతోమంది నన్ను ఆదరించారు. ఈ క్రమంలోనే మా పెద్దచెల్లికి పెళ్లి చేశా. చిన్న చెల్లిని చదివిస్తున్నా' అని చెబుతున్న మేనుక పాటకు దర్శకుడు మహేష్‌భట్, గాయని అనురాధా పౌడ్వాల్, శ్రేయాఘోషల్, నటి రష్మికమందన్న, రణబీర్, విక్కీకౌశల్ వంటి నటీనటులెందరో ఫిదా అయ్యారు. తన స్వరమాధుర్యంతో అందరినీ మైమరపిస్తున్న ఈ యువగాయని ప్రభాస్ నటించిన సలార్ చిత్రంలోనూ పాడింది. ❑

# ఇడ్లీ బజ్జీ

ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయంకాలంపూట స్నాక్స్‌లా బజ్జీ ల్లాంటివి ఇష్టపడుతుంటారు. అయితే ఈ రెండింటినీ కలిపి తింటే ఎలా ఉంటుంది? ఇడ్లీ బజ్జీలా చాలా రుచిగా ఉంటుంది. ఇడ్లీతో కూడా బజ్జీలు వేసుకోవచ్చు.




ఒక్కోసారి ఇడ్లీ మిగిలిపోతుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.

**కావాల్సినవి :** ఇడ్లీలు - నాలుగు (నివులుగా ముక్కలుగా కోసం పెట్టుకోవాలి), శనగపిండి-అయిదు చెంచాలు, బియ్యప్పిండి-రెండు చెంచాలు, ఉప్పు - తగినంత, కారం, జీలకర్ర పొడి, వాము- అరచెంచా చొప్పున, వంటసోడా- చిటికెడు, నూనె వేయించడానికి సరిపడా.

**తయారీ :** గిన్నెలో శనగపిండి, బియ్యప్పిండి, ఉప్పు, కారం, వాము, జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిడిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలు బజ్జీపిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగార రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలు రెడీ. వీటిని టొమాటో సాస్‌తోతింటే చాలా బాగుంటాయి. ❑

# నల్లటి వలయాలకు ఇంటి ప్యాకులు !

ఒత్తిడి, నిద్రలేమి, హార్మోన్ల అసమతుల్యత కారణంగా కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడుతుంటాయి. ప్రారంభంలోనే వీటిని గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకుంటే మేలు. అందుకు ఉపకరించే ఇంటి చిట్కాలివి.



**బంగాళాదుంపలు:** వీటిలో చర్మానికి మేలు చేసే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కళ్ల చుట్టూ ఉన్న నలుపును తగ్గిస్తాయి. ఈ దుంపల్ని సన్నని చక్రాల్లా తరిగి కళ్లపై పది నిమిషాలు ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడిగేయండి. ఇలా రోజూ చేస్తే ఫలితం ఉంటుంది.

**పుదీనా:** ఈ ఆకుల్లో మిథనాల్ ఉంటుంది. దీనికి చర్మాన్ని తాజాగా ఉంచే గుణం ఉంది. అలాగే కళ్లకింద నల్లని వలయాలకూ, ముడతలకూ ఇది చక్కని మందు. గుప్పెడు పుదీనా ఆకులను చూర్ణం చేసి కళ్లకింద పలుచగా రాయాలి. ఐదు నిమిషాలుంచి ఆపై చన్నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి.

**పసుపు :** దీనిలో కర్క్యుమిన్ అనే ప్రత్యేక రసాయనం ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతి మంతంగా మెరిసేలా చేస్తుంది. అలానే హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను పరిష్కరించి నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అరచెంచా పసుపులో సరిపడా బాదం నూనె వేసి పేస్ట్‌లా చేసిరాసుకోవాలి. పావుగంట తర్వాత కడిగేయాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తూ ఉంటే నల్లటి వలయాలకు చెక్ పెట్టిచ్చు.

**పాలు మేలు :** పాలల్లోని లాక్టిక్ యాసిడ్ చర్మానికి మేలు చేస్తుంది. కంటికింద వలయాలను, ముడతలను మాయం చేస్తుంది. పాలల్లో ముంచిన దూదితో కంటికింద మృదువుగా రుద్దాలి. 15 నిమిషాల తర్వాత నీటితో కడిగేస్తే సరి.

**ఐప్యాక్ :** నల్లటి వలయానలు తగ్గించటంలో ఈ ప్యాక్ బాగా ఉపయోగపడుతుంది. నాలుగు చుక్కల నిమ్మరసం, అరచెంచా కొబ్బరినూనె, చెంచా దోసగుజ్జును తీసుకోండి. వీటిని కలిపి కంటి కింద రాసి.. పది నిమిషాలు మసాజ్ చేయాలి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే చాలు. వారానికోసారి చేసినా ఫలితం కనిపిస్తుంది. ❑

# భలే చదువుతారు !

బాగా చదువుకొమ్మని పిల్లలకు చెబుతాం కానీ.. ఇంట్లో అందుకు తగ్గ వాతావరణం ఉందా అని ఎప్పుడైనా గమనిం చారా? ప్రత్యేకించి వాళ్లకంటూ ఓ స్థలం లేకపోతే చదువుపై ఏకాగ్రత ఎలా పెంచుకుంటారు



- పిల్లల చదువుకొనే చోటే కదా ఎక్కడో అక్కడ కాస్త జాగా ఉంటే చాలు అనుకోవద్దు. పిల్లలు చదువుకొనే స్థలం. వంటగది పక్కన, బాత్‌రూమ్, బెడ్ రూమ్‌లకు దూరంగా ఉండేట్టు చూడండి. అలాగే మెట్ల పక్కన కూడా వద్దు. ఎందుకంటే ఆ శబ్దాలకి చదువుపై మనసు పెట్టలేరు. అలాగే స్టడీ రూమ్‌ని గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేచోట ఏర్పాటు చేసుకోవాలి.
- స్టడీ టేబుల్ దీర్ఘ చతురస్రాకారంలో సౌకర్యంగా ఉండేట్టు చూసుకోవాలి. అలానే గదిగోడలు ఆకుపచ్చ, నీలం, పసుపు, తెలుపు రంగుల్లో ఉంటే మంచిది. ఈ రంగులు ఏకాగ్రతను పెంచుతాయి. పిల్లలను చురుగ్గా ఉంచుతాయి. ఎరుపు, నలుపు వంటి రంగులైతే.. పిల్లల జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపిస్తాయి.
- పిల్లల గదిలో వాళ్లకు ఇష్టమైన రోల్‌మోడల్స్, మ్యాప్స్, గడియారం వంటివి పెడితే ఇవన్నీ వారికి కొంత జ్ఞానం, సమయపాలన, క్రమశిక్షణ దిశగా నడిపిస్తాయి. టివి, మ్యూజిక్ సిస్టమ్, అద్దాలు ఏర్పాటు చేయొద్దు. ఇవి వాళ్ల దృష్టిని పక్కకు మళ్లిస్తాయి.
- చిన్న కుండీలో మనీప్లాంట్ వంటి మొక్కల్ని పెంచితే పిల్లలు చదివే వాతావరణం ఆహ్లాదంగానూ, ఆరోగ్యవంతంగానూ ఉంటుంది. ❑

# ముత్యాల ముగ్గు



21 చుక్కలు
7 వరుసలు
7 వచ్చే వరకు
సరి చుక్కలు



- ఎ. మహాలక్ష్మి
బెంగళూర్

15 చుక్కలు
8 చుక్కల వరకు మధ్య





- సుమతి ఉన్నవ
విద్యానగర్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com




**BIG SAVINGS**

**ALTO K10 ₹64 000*** **S-PRESSO ₹59 000*** **SWIFT ₹54 000*** **WAGONR ₹64 000***

**CELERIO ₹64 000***

SCAN TO CHAT WITH US

ALTO K10 S-PRESSO SWIFT WAGONR CELERIO

*E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.*

*Black glass on the vehicle is due to lighting effect.*

**ARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31ST December 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.